ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

4-7-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 155 పేజీలు: 12 వెల: 6.50

రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా 2లో

హత్రాస్ తొక్కిసలాట తర్వాత బాబా ఎక్కడ? 9లో

# ప్రజల రాజధాని అమరావతి

- గత ప్రభుత్వం విధ్వంసక చర్యలకు పాల్పడింది..
- 29 వేలమంది రైతుల నోట మట్టికొట్టాలనుకుంది..
- రైతుల త్యాగాలు మరువను.. న్యాయం చేస్తా
- ఉపాధికల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాజధానిని నిర్మిస్తా
- శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది
- అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేసి ప్రసంగించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల రాజధాని అమరావతిని ఉపాధికల్పన,సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.గతంలో ఎందరో పెట్టుబడులకు ముందుకు వచ్చారు.గత ప్రభుత్వ వికృత చేష్టలు,విధ్వంసక చర్యలతో వెనక్కు తగ్గారు.సింగపూర్ అమరావతి రాజధాని నిర్మాణానికి ఒక ప్రణాళికను ఇచ్చింది.ఆ దేశంలో కీలక కంపెనీ ఇక్కడ పెట్టుబడులకు ముందుకు వచ్చింది.గత ప్రభుత్వం ఏం చేసిందో తెలియనది కాదు. అమరావతి రైతుల త్యాగాలు మరవను, వారిపై గత ప్రభుత్వం పెట్టిన కేసుల విషయంలో త్వరలో కీలక నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద భూ సేకరణ ప్రాజెక్టు అమరావతి అన్నారు.ఇంత పెద్ద రాజధాని ఎక్కడా ఉండదన్నారు. బుధవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన రాజధాని అమరావతిపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన కొంత భావోద్వేగానికి గురయ్యారు. ఎంత నీచమైన పరిస్థితులు గత ప్రభుత్వం సృష్టించిందన్నారు. అందమైన భవనాలను తుది దశలో నిలిపివేసింది, రహదారులు, అంతర్గత దారుల స్థితి దారుణంగా మారిందన్నారు.

2019 ముందు అమరావతి పరిస్థితి,నేటి పరిస్థితులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చూపించారు.ఇది ఏ ఒక్కరి రాజధాని కాదు. యావత్ రాష్ట్ర ప్రజలదని తెలిపారు. ప్రతి తెలుగు బిడ్డ అమరావతి నాది అని గర్వంగా గుర్తించాలి చెప్పుకోవాలన్నారు కొత్తగా ప్రణాళికలు ఏమీ లేవని, పాత వాటినే కొనసాగిస్తూ నిర్మాణం చేస్తామని తెలిపారు. అమరావతి అనేది ఆ కాలంలో ప్రముఖ నగరం, రాష్ట్ర విభజన జరుగుతుందని అమరావతి రాజధాని >>2




బుధవారం అమరావతిపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌చేస్తున్న సిఎం చంద్రబాబు

అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి 3లో



## 3 నెలల్లో ఉచిత ఇసుక పాలసీ
### - మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,జులై 3,ప్రభాతవార్త :** రానున్న మూడునెలల్లో ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ఉచితంగా ఇసుకను అందరికీ అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర గనులు,భూగర్భవనరులు మరియు ఎక్సైజ్ శాఖమంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.బుధవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని అమల్లోకి తేవడం ద్వారా నిర్మాణ రంగాన్ని పునరుద్దరించి,ఆ రంగంపై ఆధారపడి కార్మికులు అందరికి >>2

## సముద్రపు కోతకు శాశ్వత పరిష్కారం
### ఉప్పాడ తీర ప్రాంతాన్ని పరిశీలించిన డి.సిఎం పవన్
### మారిటైం బోర్డు, కేంద్ర శాఖల అధికారులతో కలిసి తీరప్రాంతంలో పర్యటన



బుధవారం పిఠాపురం నియోజకవర్గంలో ప్రజల సమస్యలు వింటున్న డిప్యూటీ సిఎం పవన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 3, ప్రభాతవార్త :** పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చే పనిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మొదలు పెట్టారు. ఉప్పాడ తీర ప్రాంత గ్రామాలను సముద్రపు కోత నుంచి కాపాడేందుకు గానూ కార్యా చరణకు దిగారు. బుధవారం ఉప్పాడ తీరంతో సముద్రపు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని సంద ర్శించారు. అక్కడ మారీటైం బోర్డు, కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వ శాఖ (ఎర్త్ సైన్స్ మినిస్ట్రి) అధికా రులు, రెవెన్యూ అధికారులతో చర్చలు జరిపారు. సముద్రపు కోతకు గలకారణాలు, నివారణ మార్గాలను వారిని అడిగి తెల్సుకున్నారు. ఉప్పాడ తీరంలోనే సముద్రం ఎందుకు ముందుకు వస్తోంది..? దీనికి గల కారణాలు, తీరాన్ని కోతకు గురి కాకుండా చేయాల్సిన నివారణ మార్గాలు అన్వేషించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. దీనిపై శాస్త్రీయంగా సర్వే నిర్వహించి పనులు మొదలు పెట్టాలని చెప్పారు. దీనికి శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.ఉప్పాడ గ్రామ తీర ప్రాంతంలో మొత్తం 84ఎకరాల విస్తీర్ణంలో భూమి సముద్రంలో కలిసిపోయిందని జిల్లా సర్వేయర్ శ్రీ లక్ష్మి నారాయణ పవన్ కల్యాణ్‌కు సూచించారు. 60 ఎకరాలుకోతకు గురయ్యాక సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. సర్వే ప్రారంభించిన తర్వాత మరో 20 ఎకరాలు సముద్రంలోకి వెళ్లి పోయిన విషయాన్ని వివరించారు. మొత్తం యు.కొత్తపల్లి మండల పరిధిలోని 8 తీర ప్రాంత గ్రామాల్లో 1360 ఎకరాలు కోతకుగురైన విషయాన్ని తెల్సుకుని పవన్ కల్యాణ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చెన్నై నుంచి ఉప్పాడ తీర ప్రాంత కోతపై పరిశోధన జరిపేందుకు వచ్చిన కేంద్ర ఖగోళ శాస్త్ర మంత్రిత్వ శాఖ అధికారులు, మారీటైం బోర్డు అధికారులను సముద్రపు కోతపై పూర్తి స్థాయిలో అధ్యయనం జరపాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ శ్రీవర్మ, జనసేన సమన్వయకర్త మ ర్రెడ్డి శ్రీనివాస్, బిజెపి ఇంచార్జ్ కృష్ణంరాజు, జనసేన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**పూల వర్షంతో స్వాగతించిన ఉప్పాడ ప్రజలు..**

ఉప్పాడ తీర ప్రాంత కోతకు గురవుతున్న సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు అధికారులతో కలిసి వాటి అధ్యయనానికి రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ విచ్చేశారు. ఆ ప్రాంతంలో ఉప్పాడ గ్రామ ప్రజలు, తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. మత్స్యకార మహిళలు పూల వర్షం కురిపించి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## ఆర్థిక పరిస్థితిపై పూర్తి వివరాలివ్వండి
### అధికారులను ఆదేశించిన ఆర్థిక మంత్రి పయ్యావుల



**విజయవాడ,జులై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అధికారులను ఆదేశించారు. అయిదేళ్లుగా ఆయా శాఖలో నిధుల వినియోగం, వాటితో నిర్వహించిన పనులు ఇతరంశాలపై సవివర నివేదికను ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ నెలలో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వివరాలను కోరుతున్నారు. ఇప్పటి పరిస్థితుల్లో రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పెండింగ్ ఉన్న బిల్లులపై ఆర్థిక శాఖ అధికారులు సమాచారం సేకరిస్తున్నారు. పెండింగ్ బిల్లులపై వెంటనే పూర్తి సమాచారం ఇవ్వాలని అన్ని శాఖలకు ఆర్థిక శాఖ లేఖలు రాసింది. అయితే, పెండింగ్ బిల్లులు అరకొరగా సమాచారాన్ని కొన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారు ఇస్తున్నారు.

మొత్తంగా 10వేల కోట్ల రూపాయలు మాత్రమే పెండింగ్ బిల్లులు ఉన్నట్టు ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. అయితే, శ్వేత పత్రం కోసం చేస్తున్న కసరత్తులో పెండింగ్ బిల్లుల అరకొర సమాచారం పై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతర వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్ బిల్లులపై పూర్తి సమాచారం కోరుతూ మరోసారి అన్ని శాఖలకు లేఖలు రాయాలని ఆర్థిక మంత్రి వెల్లడించారు.

పెండింగులో సమాచారం ఇవ్వని అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని లేఖలో పేర్కొన్నాలని ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాలు జారీ చేశారు.

## ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ రాజీనామా



**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ బుధవారం రాత్రి తన పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామాను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నీజర్ ఆమోదించినట్టు తెలిసింది. కాగా గత అయిదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో గౌతమ్‌సవాంగ్ కొన్నాళ్లపాటు డిజిపిగా విధులు నిర్వహించారు. 2019 మే నుంచి 2022 ఫిబ్రవరి వరకు ఆ పదవిలోఉన్న ఉద్యోగ విరమణకు రెండేళ్ల ముందుగానే రాజీనామా చేసిన ఆయన్ని అనంతరం అప్పటి ప్రభుత్వం ఎపిపిఎస్సీ చైర్మన్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

2022 మార్చిలో ఆయన ఆ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఒక దశలో సవాంగ్ వైఎస్సార్సీతో అంటకాగిన అధికారిగా ముద్రవేసుకున్నారు. అప్పట్లో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు వైఎస్సార్సీ మూకలు రాళ్లదాడికి యత్నిస్తే.. నిరసన తెలిపే హక్కు.. రాజ్యాంగం కల్పించిందని అంటూ సవాంగ్ చేసిన వ్యాఖ్యలు భారీస్థాయిలో వివాదాస్పదమయ్యాయనే విషయం విదితమే.

## 'నిఘా' అధిపతిగా లడ్డా బాధ్యతలు



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర నిఘా విభాగాధిపతిగా మహేష్‌చంద్ర లడ్హాను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. 1998 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన లడ్హా కేంద్ర సర్వీసుల్లో డిప్యుటేషన్ ముగించుకుని ఎపి ప్రభుత్వానికి రిపోర్ట్ చేశారు. దాంతో ఆయన్ను నిఘా విభాగాధిపతిగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. లడ్హా గతంలో ప్రకాశం, నిజామాబాద్, గుంటూరు జిల్లాల్లో ఎస్పీగా పని చేశారు. హైదరాబాద్ ఈస్ట్ డిసిపిగా, జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్‌ఐఎలో దాదాపు ఐదేళ్లపాటు ఎస్పీగా, డిఐజిగా విధులు నిర్వర్తించారు. విజయవాడ నగర జాయింట్ పోలీస్ కమిషనర్‌గా, విశాఖ నగర పోలీస్ కమిషనర్‌గా, నిఘా విభాగంలో ఐజీగానూ పని చేశారు. 2019- >>2

## 'కృష్ణ'కు గోదావరి నీరు
### పట్టిసీమ 2, 4, 6 పంపులద్వారా నీరు విడుదల చేసిన మంత్రి నిమ్మల
### రాయలసీమకోసం కృష్ణా జలాలు
### కృష్ణా డెల్టాలో ముందస్తు ఖరీఫ్ పంట



పట్టిసీమ నీరు ప్రవాహ మార్గాన్ని పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా, జులై 3, ప్రభాతవార్త:** దేశంలోనే నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టిన మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలోని 2,4,6 పంపుల ద్వారా గోదావరి జలాలను బుధవారం ఉదయం మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా యంత్రాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఎమ్మెల్యేలు చిర్రి బాలరాజు,ముప్పిడి వెంకటేశ్వర రావు, పత్సమట్ల ధర్మరాజులతో కలిసి పూజలు చేశారు అనంతరం నీరు విడుదల ప్రదేశంలో గోదారమ్మకు పూజలు చేసి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఏటా వేలాది టీఎంసీల గోదావరి వరద నీరు వృధాగా సముద్రంలోని పోతుందని,పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యేలోగా దానిలో కొంతమేరైనా సాగుకి, త్రాగునీటికి వినియోగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2014లో నదుల అనుసంధానం కార్యక్రమంలో భాగంగా పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ప్రణాళిక చేశారన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 2016, 2017, >>2

## మెగా డిఎస్సీ గడువు పెంపు - మంత్రి లోకేష్



2లో



## రాహుల్‌కు అదనపు భద్రత
### హిందూత్వ వ్యాఖ్యలతో విపక్ష నేతకు దాడి హెచ్చరికలు

**న్యూఢిల్లీ,జులై 3:** ఇండియా కూటమి లోక్‌సభా పక్షనేత ఎంపి రాహుల్ గాంధీకి ఢిల్లీపోలీసులు భద్రతను పెంచారు. కొన్ని హిందూత్వ గ్రూపులనుంచి ఆయనపై దాడులు జరిగే అవకాశం ఉందని ఇంటెలిజెన్స్ సమాచారం అందడంతో పోలీసులు వెంటనే ఆయనకు భద్రతను పెంచారు. స్థానిక పోలీసులతోపాటు ఒక పారామలిటరీ ప్లాటూన్‌ను రాహుల్‌గాంధీ నివాసంముందు ఏర్పాటుచేసారు. కాషాయపార్టీపైనా, హిందూత్వంపై అనుచిత వ్యాఖ్యలుచేసారని రాహుల్‌పై కొన్ని హిందూ అతివాద సంస్థలు, నేతలు హెచ్చరికలుచేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాహుల్ గాంధీకి సిఆర్‌పిఎఫ్ సెక్యూరిటీ ఉన్న సంగతి తెలిసిందే. లోక్‌సభలో ప్రతిపక్ష నేత కావడం, ఇండియా కూటమి పక్షనేతగా వ్యవహ రిస్తుండటంతో ఆయన భద్రతను సమీక్షించిన ఢిల్లీ పోలీసులు అదనపు సిబ్బందినినియమించారు. ఒక పారామిలిటరీ బృందంతోపాటు ఢిల్లీ పోలీసుల బృందం కూడా ఆయన నివాసం వద్ద అదనంగా నియమించారు. కాగా రాహుల్ గాంధీ పార్లమెంటులో చేసినప్రసంగాలపై అధికారపక్షం నుంచి హిందూ సంఘాలు, ఆర్‌ఎస్‌ఎస్ >>2

4-7pg2exHMNWJQE.qxd:4-7pg2exHMNWJQE.qxd 01/01/01 7:34 AM Page 1





బుధవారం అమరావతి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# రాజధాని అమరావతి

>> అవుతుందని ఎవరూ ఊహించలేదు. రాజధానికి అమరావతి పేరు పెట్టాలని రామోజీరావు సూచించారు. అమరావతి పేరును క్యాబినెట్‌లో వందశాతం అంగీకరించారు. ప్రతి గ్రామం నుంచి మట్టి నీరు తెచ్చి అమరావతిలో ఉంచాం. యమునా నది నీరు, పార్లమెంట్ మట్టిని ప్రధాని మోడీ తెచ్చారు. దేశంలోని ప్రముఖ దేవాలయాల పవిత్ర జలం, మట్టి తెచ్చాం. ఆ పవిత్ర జలం, మట్టి మహిమ అమరావతిలో ఉంది. అందుకే అమరావతిని ఎవరూ కదిలించలేకపోయారు. రాష్ట్రంలో ఎటుచూసినా సమదూరంలో ఉన్న ప్రాంతం ఇది. రాష్ట్ర భవిష్యత్తును ఆకాక్షించే ఎవరైనా అమరావతిని ఒప్పుకోవాలి. విజయవాడ, గుంటూరు మధ్యే రాజధాని ఉండాలని శివరామ కృష్ణ కమిటీ కూడా చెప్పింది. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన అనుభవం నాకుఉంది. తొమ్మి దేళ్లలో సైబరాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశాం. కృష్ణానది నుంచి నీళ్లు తెచ్చి సైబరాబాద్‌కు ఇచ్చాం. 29 వేల మంది రైతులు 34,400 ఎకరాలు రాజధాని కోసం ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూమికి ఏటా పరిహారం ఇచ్చాం. పదేళ్ల వరకు పరిహారం ఇస్తామని రైతులకు చెప్పాం. రైతు కూలీలకు కూడా పరిహారం ఇచ్చాం. రైతులు ఇచ్చింది, ప్రభుత్వ భూమి కలిపి 53,745 ఎకరాలు సమకూరింది. రాజధాని రాష్ట్రానికి నడిమధ్యనే ఉండాలని ఆనాడు ప్రతిపక్షనేతగా జగన్ చెప్పారు. కానీ, అధికారం లోకి వచ్చాక జగన్ ఏం చేశారో ప్రజలే చూశారు. దేశంలో ఏ నగరానికి లేని సౌలభ్యత అమరావతికి ఉంది. ఇన్నికిలోమీటర్ల రివర్ ఫ్రంట్ ఎక్కడా లేదు. ఒక వైపు గోదావరి, మరో వైపు కృష్ణా రెండు నదుల అనుసంధానంతో ఎప్పుడూ ఫ్రెష్ వాటర్ అందుబాటులో ఉంటుంది. విభజన సమయంలో మనకు లోటు బడ్జెట్ ఉంది. ప్రాజెక్టు ఏదైనా విన్ విన్ పరిస్థితిలోనే ముందుకు తీసుకెళ్లా అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక మంది ముందుకొచ్చారు. సింగపూర్ మనకు మాస్టర్‌ప్లాన్ ఇచ్చింది. తొమ్మిది విభాగాల్లో అమరావతి హబ్‌గా మారాలని ఆకాంక్షించాం. ఫైనాన్షియల్, నాలెడ్జ్, టూరిజం, ఎలక్ట్రానిక్, హెల్త్ సిటీ ప్రతిపాదించాం. దేశం లోని ఏ నగరానికీ అమరావతిలా సౌలభ్యం లేదు. జగన్ వచ్చాక అమరావతిలో జరుగుతున్న పను లనుఆపేశారు. అధికారంలోకి వచ్చినవెంటనే ప్రజా వేదిక కూల్చేశారు. ఏ కట్టడం కట్టాలన్నా పదిసార్లు ఆలోచిస్తాం. అమరావతి రైతులను అనేక రకాలుగా అవమానించారు. శ్రీకాకుళం యాత్రకు వెళ్తే మధ్యలోనే అడ్డుకున్నారు. అమరావతి రైతుల త్యాగం చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. రాజధానిని మార్చిన వ్యక్తి గతంలో ఎవరూ లేరు. క్యాపిటల్ మార్పు జరిగితే ఏం జరుగుతుందో దేశానికిది కేస్ స్టడీ. ఇంతగా విధ్వంసం చేసిన వ్యక్తి రాజకీయాలకు అర్హుడేనా? కేసులు ఎదుర్కొంటున్న అమరావతికి రైతులకు న్యాయం చేస్తాం. ఏం జరిగినా వెనక్కి చూడను. ముందుకే వెళ్తా న్యాయపరమైన చిక్కులుతొలగించి పనులు శరవేగంగాపూర్తి చేస్తాం. ఒకసారి నమ్మకం కోల్పోతే పెట్టుబడిదారులు మళ్లీరారు. ఇప్పుడు పెట్టుబడి దారులను రప్పించాలంటే చాలా కష్టపడాలి. మళ్లీ ఇబ్బందులు రావని భరోసా ఏమిటని అడుగుతున్నారు? మన రాష్ట్రంలో అవకాశాలు లేవా ప్రజలకు తెలివితేటలు లేవా? మన రాష్ట్రం రైస్‌బౌల్ అని దేశవ్యాప్తంగా పేరుంది. మనకు మంచి భూములు ఉన్నాయి. పండించే రైతులు ఉన్నారు. అమరావతికి బ్రాండ్ ఇమేజ్ ఎలా తేవాలనే ఆలోచిస్తున్నాం. ఈ శిథిలాల నుంచే బంగారు భవిష్యత్తుకు నాంది పలుకుతాం. ఇక్కడ సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన జరగాలి. అమరావతిలో పనులు మళ్లీ ప్రారంభమయ్యాయి. అంచెలంచెలుగా పూర్తి చేస్తాం అని చంద్రబాబు తెలిపారు.

**అన్ని సమస్యలు చర్చిండానికే ఢిల్లీ వెళ్తున్నాను**

రాష్ట్రానికి చెందిన అన్ని సమస్యలు ముఖ్యంగా పోలవరం, అమరావతి, ఆర్థికస్థితిగతలుపై కేంద్రంతో చర్చించేందుకే ఢిల్లీ వెళ్తున్నానని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఆయన ఈ సాయంత్రం ప్రత్యేక విమానంలో విజయవాడ నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన రాత్రికి అక్కడ బసచేస్తారు. రాష్ట్రం నుంచి కేంద్రమంత్రి వర్గంలో ఉన్న టిడిపి, బిజెపికి చెందిన మంత్రులతో ఆయన మాట్లాడతారు. గురువారం ప్రధాని నరేంద్రమోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలశక్తి శాఖా మంత్రులతో సమావేశం అవుతారు. ఈ సమావేశంలో రాష్ట్రానికి చెందిన కీలకంశాలను చర్చిస్తానన్నారు. ఇదే సందర్భంలో ఆయన రాష్ట్రంలో పెన్షన్లతో సహా ఏ ఒక్క లబ్దిదారును తొలిగించమన్నారు. అందరికి గతంలో అందుతున్న సంక్షేమం అందుతుందన్నారు.

# ఉచిత ఇసుక పాలసీ

>> పెద్దఎత్తున ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన ఇసుక విధానం వల్ల రాష్ట్రంలో నిర్మాణ రంగమంతా కుదేలైందని, ఆ రంగంపై ఆధారపడ్డ 40రంగాలకు చెందిన కార్మికులు రోడ్డున పడటం జరిగిందన్నారు. ప్రైవేటు ఏజన్సీలకు గత ప్రభుత్వం ఇసుకను అమ్ముకోవడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకునే అంశంపైనే దృష్టి సారించడం వల్ల కోట్లాది మంది కార్మికులు ఎంతగానో నష్టపోయారన్నారు. ప్రస్తుతం వర్షాకాలం అవ్వడం వల్ల సెప్టెంబర్ లోపు రీచ్‌ల నుండి ఇసుక తవ్వకాలకు వీలుండదన్నారు. రానున్న పది పదిహేను రోజుల్లోపు రాష్ట్రంలో అధికారికంగా, అనధికారికంగా ఉన్న ఇసుక స్టాక్ పాయింట్లను గుర్తించి వాటిల్లో అందుబాటులో ఉన్న ఇసుకను ప్రజలకు ఉచితంగా పంపిణీచేస్తామన్నారు. రానున్న 3నెలలపాటు దాదాపు కోటి టన్నుల ఇసుక అవసరం అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఇసుక రవాణాచేసే వాహనాల చార్జీలను కూడా నియంత్రించి అతి తక్కువ చార్జీలకే ఇసుక రవాణా అయ్యే విధంగా, ఇసుక బ్లాక్ మార్కెటింగ్ కాకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మెగా డిఎస్సీ గడువు పెంపు

**అమరావతి, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మెగా డిఎస్సీకి సన్నద్ధమయ్యే అభ్యర్థులకు ‘కూటమి’ ప్రభుత్వం తియ్యటి ‘వార్త’ చెప్పింది. పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సమయం ఇవ్వాలని వినతులు రావటంతో ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది.

‘టెట్’కు 90 రోజులు, మెగా డిఎస్సీకి 90 రోజులు సమయం ఇచ్చింది. అభ్యర్థుల నుంచి అత్యధికంగా వినతులు రావటంతో మంత్రి నారా లోకేష్ విద్యాశాఖ అధికారులతో సమీక్షించిన అనంతరం ఈ నిర్ణయాన్ని వెల్లడించారు. పూర్తి షెడ్యూల్‌తో ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ వెలువరించనుందని తెలిపారు.

**వయోపరిమితిపై నిర్ణయం:**

మెగా డిఎస్సీలో వయోపరిమితి సడలింపుపై చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ తెలిపారు. మెగా డిఎస్సీలో కొన్ని జిల్లాలకు ఎస్జీటీ పోస్టులు తక్కువగా ఉన్నాయని పలువురు తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ ఎలా ఉండాలో తల్లి దండ్రుల నుంచి అభిప్రాయలు సేకరించాలన్నారు. ప్రైవేటు పాఠశాలల రెన్యూవల్ విషయంలో అనవసర ఆంక్షలు విధించొద్దని మంత్రి సూచించారు. టెట్ సిలబస్‌లో మార్పు చేయలేదని సిలబస్ వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచామని అధికారులు మంత్రి లోకేష్ దృష్టికి తీసుకొచ్చారు.

# రాష్ట్రంలో గ్రూప్-2 మెయిన్స్ వాయిదా

**విజయవాడ, జులై3, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈ నెల 28న జరగవలసిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను వాయిదా వేసారు. ఆ మేరకు ఎపిపిఎస్సీ కార్యాలయం నుంచిపత్రికా ప్రకటన విడుదలయింది. పాలనాపరమైన కారణాలతోనే పరీక్షలను వాయిదా వేసినట్లు ఎపిపిఎస్సీ విడుదలచేసిన ప్రకటనలోస్పష్టం చేసింది. పరీక్ష తేదిని త్వరలోనే వెల్లడిస్తామని తెలిపింది. తేది వెల్లడి సందర్భంలోనే విధి, విధానాలు, తదితర వివరాలు వెల్లడిస్తామని వివరించింది.



బుధవారం బెంగళూరులో కర్ణాటక డిప్యూటీ సిఎం డి.కె. శివకుమార్‌తో భేటీ అయిన పిసిసి చీఫ్ షర్మిల

# ‘కృష్ణ’కు గోదావరి నీరు

>> 2018 సంవత్సరాలలో ఏటా పదిలక్షల ఎకరాలకు సాగునీరు అందించామని, 40వేల కోట్ల రూపాయల విలువైన పంటను రైతులు పండించి, సంపద సృష్టించారని ఇది ముఖ్యమంత్రి దూర దృష్టికి నిదర్శనమన్నారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణడెల్టాకి సాగు నీరు అందించడం ద్వారా ముందస్తు ఖరీఫ్ పంట వేసుకునేందుకు రైతులకు అవకాశం ఉంటుందన్నారు.

కృష్ణా జలాలను అటు రాయలసీమకి వినియోగించడం జరుగుతుందన్నారు. 2014లో తమ ప్రభుత్వం గెలిచిన తర్వాత పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రైతుల కలలను నెరవేర్చెందుకు ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన తెలంగాణతోనే ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపాలని కేంద్ర ప్రభుత్వంపై చంద్రబాబు నాయుడు చొరవ కారణంగానే పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మార్గం సుగమమైందని మంత్రి చెప్పారు. పట్టిసీమ ద్వారా 20 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టాలోని సాగు త్రాగునీటికి వినియోగిస్తామన్నారు. పట్టిసీమ రాష్ట్రానికి బంగారుసీమ అని మంత్రి కొనియాడారు. తమ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ప్రాధాన్యతాక్రమంలో రాష్ట్రంలోని అన్నీ సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. ఒకే రోజు పట్టిసీమ, తడిపూడి, పురుషోత్తపట్నం, పుష్కర ఎత్తిపోతల పథకాలద్వారా నీటిని విడుదల చేయడం ఒక రికార్డు అని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా 8 వేల క్యూసెక్కులు, తాడిపూడి ద్వారా 875 క్యూసెక్కులతో కృష్ణా డెల్టాలోని రైతులకు పురుషోత్తపట్నం ద్వారా 3500 క్యూసెక్కులు, పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా 1200 క్యూసెక్కులు నీటిని విడుదల చేసి ఏలేరు రిజర్వాయర్‌లో నీటినిల్వలను పెంచి ఉత్తరాంధ్రకు సాగునీరు ప్రజలకు త్రాగునీరు అందిస్తామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కూడా నీరు అందిస్తామన్నారు. 2014 డయాఫ్రమ్‌వాల్ పూర్తి కాకుండా నిర్మాణ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులను మార్చవద్దని పోలవరం ప్రాజెక్టు అథారిటీ హైదరాబాద్‌కు చెందిన ఐఐటి నిపుణులు చెప్పినప్పటికీ గత ప్రభుత్వం నిర్మాణ ఏజెన్సీని మార్చి, ఇంజనీరింగ్ అధికారులను బదిలీ చేసి చారిత్రాత్మిక తప్పిదం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సమస్యలను తొందర్లోనే అధిగమించి ప్రాజెక్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిశ్చయంతో ఉన్నారని మంత్రి చెప్పారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకంలో నీటి విడుదల చేసిన అనంతరం మంత్రి నిమ్మల రామానాయుడు తాడిపూడి ఎత్తిపోతల పథకం వద్దకు వెళ్లి అక్కడ కూడా నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, ఐటిడిఏ పిఓఎం. సూర్యతేజ, శాసన సభ్యులు చిర్రి. బాలరాజు, ముప్పిడి వెంకటేశ్వరరావు, మద్దిపాటి వెంకటరాజే, ఆర్డీఓ కె. అద్దయ్య, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ. నరసింహమూర్తి, ఈఈబి. ఏసుబాబు, డిఈ పెద్దిరాజు, రాష్ట్ర సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, తహశీల్దార్ జివి. ప్రసాద్, ఎంపిడిఓ జి. శ్రీనివాస్, సర్పంచ్ సబ్బవరపు శ్రీరామమూర్తి, ఎంపిటిసి సోమరోతు అనితా కుమారి, బొరగం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోలవరం ప్రాజెక్ట్ సైట్ ఆఫీస్ సమావేశపు హాలులో అంతర్జాతీయ నిపుణుల బృందం సభ్యులతో మంత్రి నిమ్మల రామానాయుడు సమావేశమై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:03/07/24

| NAGARAJA SERIES Dr No:1 | SINGAM SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- ND 816776 | 1st Prize Rs.5000/- SK 181408 |
| 2nd Prize Rs.1000000/- 332567 | 2nd Prize Rs.1000000/- 661484 |
| 3rd Prize Rs.7000/- 65444 | 3rd Prize Rs.7000/- 98261 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 12799 37378 47877 60619 85900 | 13539 17233 29005 29367 37147 |
| 88030 88956 90788 94361 98654 | 56465 58743 60972 73114 84459 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0098 1872 1904 2372 2962 | 0117 0425 1017 2389 2834 |
| 3207 3614 3984 4142 9295 | 4545 4746 5229 6368 8382 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 0455 0971 3802 6234 7088 | 2099 2922 2970 3042 3823 |
| 7244 8287 8310 9550 9684 | 4385 5375 6224 6786 9525 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 016 133 257 328 497 | 052 193 212 399 443 |
| 555 649 731 896 981 | 538 663 759 846 962 |
| 8st Prize Rs.100000/- 816776 | 8st Prize Rs.100000/- 181408 |
| 9st Prize Rs. 50000/- 16776 | 9st Prize Rs. 50000/- 81408 |
| 10st Prize Rs. 30000/- 6776 | 10st Prize Rs. 30000/- 1408 |
| 11st Prize Rs. 1000/- 776 | 11st Prize Rs. 1000/- 408 |
| 12st Prize Rs. 100/- 76 | 12st Prize Rs. 100/- 08 |
| 13st Prize Rs. 10/- 6 | 13st Prize Rs. 10/- 8 |

DrawDate on:03/07/24

| KUIL SERIES Dr No:1 | ROSA SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- LC 852474 | 1st Prize Rs.5000/- RK 232986 |
| 2nd Prize Rs.1000000/- 856536 | 2nd Prize Rs.1000000/- 789859 |
| 3rd Prize Rs.7000/- 42777 | 3rd Prize Rs.7000/- 15722 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 02403 14032 16200 40020 70461 | 04069 04287 22279 32915 42796 |
| 73115 78072 92307 94991 98033 | 55763 64492 68100 87396 90405 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0357 0786 2005 4138 5942 | 0240 1135 3434 4455 4613 |
| 6314 6624 8671 8901 9265 | 6054 6783 7131 7445 8411 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 1908 2297 3011 3250 5025 | 0210 2059 2683 2689 2888 |
| 7672 7790 8176 8698 8985 | 4533 4911 5797 8895 9033 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 038 167 287 320 458 | 082 190 255 363 447 |
| 530 697 719 895 916 | 502 606 704 838 930 |
| 8st Prize Rs.100000/- 852474 | 8st Prize Rs.100000/- 232986 |
| 9st Prize Rs. 50000/- 52474 | 9st Prize Rs. 50000/- 32986 |
| 10st Prize Rs. 30000/- 2474 | 10st Prize Rs. 30000/- 2986 |
| 11st Prize Rs. 1000/- 474 | 11st Prize Rs. 1000/- 986 |
| 12st Prize Rs. 100/- 74 | 12st Prize Rs. 100/- 86 |
| 13st Prize Rs. 10/- 4 | 13st Prize Rs. 10/- 6 |

DrawDate on:03/07/24

| DEAR SERIES Dr No:1 | ABBLE SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.5000/- EB 049122 | 1st Prize Rs.5000/- DB 691286 |
| 2nd Prize Rs.1000000/- 157303 | 2nd Prize Rs.1000000/- 642860 |
| 3rd Prize Rs.7000/- 13540 | 3rd Prize Rs.7000/- 47861 |
| 4th Prize Rs.3500/- | 4th Prize Rs.3500/- |
| 04624 07783 13509 19790 48712 | 01238 06448 09268 25447 29997 |
| 49286 62040 70768 95964 98849 | 54767 63852 80459 81054 99607 |
| 5th Prize Rs.200/- | 5th Prize Rs.200/- |
| 0205 0680 0898 0991 1002 | 1831 1981 4115 5559 5606 |
| 2006 3060 7530 9529 9568 | 6295 8641 8746 9096 9733 |
| 6th Prize Rs.100/- | 6th Prize Rs.100/- |
| 0210 1013 1062 4371 4380 | 0348 0996 1031 1586 2185 |
| 4681 5138 7667 7922 8391 | 3005 3195 5290 6709 7602 |
| 7th Prize Rs.50/- | 7th Prize Rs.50/- |
| 028 115 212 363 456 | 057 166 285 391 407 |
| 571 640 721 828 976 | 583 615 716 801 963 |
| 8st Prize Rs.100000/- 049122 | 8st Prize Rs.100000/- 691286 |
| 9st Prize Rs. 50000/- 49122 | 9st Prize Rs. 50000/- 91286 |
| 10st Prize Rs. 30000/- 9122 | 10st Prize Rs. 30000/- 1286 |
| 11st Prize Rs. 1000/- 122 | 11st Prize Rs. 1000/- 286 |
| 12st Prize Rs. 100/- 22 | 12st Prize Rs. 100/- 86 |
| 13st Prize Rs. 10/- 2 | 13st Prize Rs. 10/- 6 |

THE GOVERNMENT OF BODOLAND
Results of 03/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:03/07/24

| THANGAM SERIES Dr No:1 | NALLANERAM SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 884478 | 1st Prize Rs.100000/- 112880 |
| 2nd Prize Rs.7000/- 13355 | 2nd Prize Rs.7000/- 53330 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03089 10667 16209 36942 69613 | 02327 03811 15877 18672 36028 |
| 76694 83999 84269 86602 99414 | 46717 52834 77775 96906 97224 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1535 5011 5079 5713 7073 | 1530 2683 3201 3212 5522 |
| 7474 7841 9129 9523 9894 | 6378 7713 7794 8659 9799 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2970 3115 5204 5734 6291 | 0682 0769 0829 2754 3583 |
| 6377 6551 7129 7283 9561 | 5707 5829 7485 8125 8202 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 022 198 279 369 409 | 087 134 279 397 473 |
| 534 625 778 837 969 | 524 613 773 863 990 |

DrawDate on:03/07/24

| KUMARAN SERIES Dr No:1 | VISHNU SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 957937 | 1st Prize Rs.100000/- 364443 |
| 2nd Prize Rs.7000/- 48919 | 2nd Prize Rs.7000/- 52462 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12684 16052 21248 26811 34838 | 00445 03105 11127 12576 47320 |
| 44836 72173 74244 86636 99105 | 52733 62084 63225 86649 99350 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1765 2209 3055 4038 4081 | 0791 1558 3464 6217 6505 |
| 4779 4966 5491 8309 8937 | 6517 8237 8368 8802 9774 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 1374 1467 3087 3476 | 1532 1723 1741 2857 3018 |
| 4060 4937 5434 7102 7894 | 5927 6642 7770 7833 9864 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 034 116 285 323 419 | 044 158 231 395 434 |
| 552 618 716 822 967 | 534 674 740 814 970 |

DrawDate on:03/07/24

| SWARNALAXMI SERIES Dr No:1 | LION SERIES Dr No:1 |
|---|---|
| 1st Prize Rs.100000/- 546934 | 1st Prize Rs.100000/- 256221 |
| 2nd Prize Rs.7000/- 81944 | 2nd Prize Rs.7000/- 89965 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13680 24548 35133 35696 46223 | 12514 12879 23314 34781 45389 |
| 57494 68758 79157 92560 92776 | 45710 56554 67287 78607 91981 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0467 0539 1702 1896 2899 | 0445 0624 1506 1596 4849 |
| 4248 6261 6385 7588 8787 | 5312 5973 6829 8630 9500 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1119 1188 2486 2572 3057 | 2259 2284 2512 4192 4615 |
| 4561 5194 7635 8512 9907 | 4709 5812 7308 7392 9357 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 018 143 289 361 469 | 098 109 206 393 498 |
| 569 678 792 878 914 | 545 629 727 813 980 |

# రాహుల్‌కు అదనపు భద్రత

>> వాదులనుంచి తీవ్ర అభ్యంతరాలువ్యక్తం అయ్యాయి. ఆయనకు వ్యతిరేకంగా బ్యానర్లు, పోస్టర్లు వెలిసే అవకాశం ఉందని తేలింది. ఒక్కో ప్లాటూన్‌లో 16 నుంచి 18 మంది పోలీసులు, పారామిలిటరీ సిబ్బంది ఉంటారు. తుగ్లక్‌రోడ్ పోలీస్ స్టేషన్‌పరిధిలో ఎనిమిదినుంచి 20 మంది అదనపు పోలీసులను ఏర్పాటుచేసారు. న్యూఢిల్లీ సరిహద్దులను మూసివేసి క్షుణ్ణంగా తనిఖీలుచేసిన తర్వాతనే అనుమతిస్తూ పెట్రోలింగ్‌ను కూడాపెంచారు. న్యూఢిల్లీ జిల్లా పోలీస్ డిప్యూటి కమిషనర్ దేవేష్ మహాలా జిల్లాలోని అందరు ఎసిపిలు, పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలకు భద్రతను పెంచాలని ఆదేశాలిచ్చారు. అన్ని పోలీస్ స్టేషన్లపరిదిలో నిఘా వ్యవస్థను పటిష్టంచేయాలని, హిందూసంస్థలపై నిఘా పెట్టడమే కాకుండా భవిష్యత్ కార్యక్రమాలను ఆరాతీయాలని ఆదేశించారు. రాహుల్‌నివాసం వద్ద ఇతర ప్రాంతాల్లో ఎక్కడా పోస్టులు, బ్యానర్లు రానీయకుండా చూడాలని డిసిపి ఆదేశించినట్లు కాంగ్రెస్‌నేతలు చెపుతున్నారు.

# జార్ఖండ్ సిఎం పీఠంపై మళ్లీ హేమంత్ సోరెన్!

## చంపై సోరెన్ రాజీనామాతో వడివడిగా పరిణామాలు

**రాంచి, జులై 3:** జార్ఖండ్‌లో శరవేగంగా జరుగ ుతున్న రాజకీయపరిణామాల నేపథ్యంలో మాజీ సీఎం హేమంత్‌సోరెన్ మళ్లీ జార్ఖండ్ సీఎంగా పగ్గాలు చేపట్టబోతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ప్రస్తుత సీఎం చంపై సోరెన్ ముఖ్యమంత్రిగా రాజీనామా లేఖను రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు అందచేసారు. కేవలం ఐదునెలలు మాత్రమే ముఖ్యమంత్రిగా ఉన్న చంపైసోరెన్‌కు పార్టీపరంగా కీలక బాధ్యతలు ఇస్తారని అంచనా. హేమంత్ సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టుచేసిన రెండురోజుల తర్వాత అంటే ఫిబ్రవరి 2వ తేదీ ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. ఇపుడు సోరెన్‌కు బెయిల్ లభించడం, పైగా గండీ ఉప ఎన్నికలో సోరెన్ భార్య కల్పానాసోరెన్ విజయం సాధించడం వంటిపరిణామాలతో ముఖ్యమంత్రి మార్పు అనివార్యం అని ఖరాఖండిగా తేలిపోయింది. అందుకు అనుగుణంగానే చంపైసోరెన్ రాజీనామా ఇందుకు బలంచేకూర్చింది. తర్వాత శాసనసభా పక్ష నేతగా సోరెన్‌ను ఎన్నుకోవడం, తమను ప్రభుత్వం ఏర్పాటుచేసేందుకు ఆహ్వానించాలని హేమంత్‌సోరెన్ గవర్నర్‌ను కలిసి లేఖ ఇవ్వనున్నట్లుకూడా పార్టీనేతలు చెపుతున్నారు. ఇదిలా ఉంటే ఇండియా కూటమి సమావేశం రాంచిలోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగింది. కూటమి భాగస్వాములు కూడా ఇప్పటికే ఏకాభిప్రాయానికి వచ్చారు. రాష్ట్రంలో నాయ కత్వ మార్పు అవసరం ఏర్పడిందని నాయకులు అభిప్రాయపడ్డారు. జార్ఖండ్ సీఎంగా మూడోసారి హేమంత్‌సోరెన్ పదవీబాధ్యతలు చేపడుతున్నారు. ఇప్పటి వరకూ సీఎంగా ఉన్న చంపైసోరెన్‌కు యుపిఎ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌గాను, జెఎంఎం వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగిస్తారని తెలుస్తోంది. ఇండియా కూటమి ఎమ్మెల్యేలు గవర్నర్ సిపి రాధా కృష్ణన్‌ను కలిసి చర్చలుజరుపుతారని తెలు స్తోంది. చంపైసోరెన్ తన రాజీనామా అందచేస్తారని, వెనువెంటనే హేమంత్‌సోరెన్ ప్రభుత్వ ఏర్పాటుకుతమను ఆహ్వానించాలని కోరతారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండి కూటమి, జెఎంఎం శాసనసభా పక్ష సమా వేశంలో హేమంత్‌సోరెన్‌ను మళ్లీ నాయకుడిగా ఎన్నుకుంటారు. జైలునుంచి బెయిల్‌పై వచ్చిన తర్వాత జార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ అన్ని పార్టీల ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు సోరెన్ కూడా ఇదే తరహా సమావేశం ఆయన అరెస్టుకు ముందు నిర్వహించారు. ఆనాటి సమావేశంలో ఆయన సతీమణి కల్పనాసోరెన్‌ను జార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఎంపికచేసేందుకు అవసరమైన సంతకాలన్నింటినీ కూడా తీసుకున్నారు. జైలునుంచి వచ్చినతర్వాతకూడా కల్పానాసోరెన్ సీఎం అవుతారని కొట్టిపారవేయలేని పరిస్థితులు కూడా ఇపుడున్నాయి.

ఈనెల 2,3 తేదీల్లోసీఎం చంపైసోరెన్ కార్యక్రమాలు దుంకా, రాంచీల్లో ఉన్నాయి. వాటిని రద్దుచేసుకున్నారు. వాతావరణం మారడంతో దుంకా కార్యక్రమంరద్దు చేసారని, హేమంత్‌సోరెన్ సోదరుడు మంత్రి బసంత్‌సోరెన్ సమక్షంలోనే కార్యక్రమాన్ని క్లుప్తంగా ముగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజ కీయ వాతావరణంలో జెఎంఎం మిత్రపక్షాలతో కలిసి సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు. ఐదునెలల తర్వాత హేమంత్‌సోరెన్ విడుదలయినందున ఈసమావేశం నిర్వహించాల్సి వచ్చిందని చెపుతున్నారు.

# 8 నుంచి ఉచిత ఇసుక పంపిణీ

## -సిఎం చంద్రబాబు కీలక నిర్ణయం

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఉచిత ఇసుక పంపిణీ విధానం మళ్లీ పునరావృతం కాబోతోంది. ఈమేరకు సిఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్ల క్రితం టిడిపి ప్రభుత్వ హయాంలో అమలైన ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఇపుడు కొనసాగించాలని నిర్ణయించారు. ఉచిత ఇసుక పంపిణీ విధానాన్ని ఈనెల 8వ తేదీ నుంచే అమల్లోకి తీసుకురావాలని సంకల్పించారు. ఈమేరకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు సిఎం ఆదేశాలు జారీచేశారు. ఇదిలా ఉండగా ఈ పథకానికి సంబంధించి జిల్లా కలెక్టర్ల అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసి, ఆ కమిటీ ఆధ్వర్యలో ఇసుక లోడింగ్, రవాణా చార్జిలను నిర్ణయించనున్నారు.

# లడ్డా బాధ్యతలు

>> 20 మధ్య ఎపి పోలీస్ పర్సనల్ విభాగం ఐజీగా పని చేసి కేంద్ర సర్వీసులకు డిప్యుటేషన్ పై వెళ్లారు. అక్కడ సీఆర్‌పీఎఫ్‌లో ఐజీగా నాలుగేళ్ల పాటు పని చేసి, ఇప్పుడు ఎపికి తిరిగొచ్చారు. మహేశ్ చంద్ర లడ్డా ప్రకాశం జిల్లా ఎస్పీగా పని చేసిన సమయంలో ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని మావోయిస్టులు క్లైమోర్‌మైన్స్‌తో పేల్చేశారు. అది బుల్లెట్‌ప్రూఫ్ వాహనం కావడంతో లడ్డా, ఆయన ఇద్దరు గన్‌మన్లు, డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డారు. ఆయనను ఇంటిజెన్స్‌గా నియమించే అంశంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర సర్వీసుల్లోకి తీసుకున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 04-06-2024, గురువారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
త్రయోదశి తె.5.54, చతుర్దశి తె.4.58
మృగశిర రా.3.54
వర్జ్యం 9.40-11.15
దు.ము.ఉ.10.08-11.01
2) మ.3.24-4.17
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నత్తనడకన సాగుతాయి, ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

**వృషభం :** పనులు సాఫీగా సాగుతాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పొందుతారు.

**మిథునం:** కొత్త విషయాలు తెలుసుకుంటారు. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** శ్రమకు తగిన ఫలితం కష్టమే. పనుల్లో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు.

**సింహం :** పనుల్లో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. ఇంటాబయట ప్రోత్సాహం లభిస్తుంది.

**కన్య :** కొత్త వ్యక్తులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల:** కుటుంబంలో ఏర్పడిన చికాకులు తొలుగుతాయి. క్రయ విక్రయాల్లో స్వల్ప లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** ఇంటాబయటా ఏర్పడిన చికాకులు తొలగుతాయి. పనులు నిదానంగా సాగుతాయి.

**మకరం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వస్తు, వస్త్రాలు కొనుగోలు.

**కుంభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహనాలు, గృహాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** అనుకోని ప్రయాణాలు చేస్తారు. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారించుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## యండపల్లి ఎస్సీ కాలనీని సందర్శించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త : ఉప్పాడలో సముద్ర తీర ప్రాంతం కోతకు గురవుతోంది. దీనిని పరిశీలించేందుకు బుధవారం ఉదయం చేబ్రోలు క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ బయలుదేరి వెళ్లారు. యూ.కొత్తపల్లి మండలం యండపల్లి జంక్షన్ వద్ద ఉన్న ఎస్సీ కాలనీని పవన్ కళ్యాణ్ సందర్శించారు. కాలనీ వాసులతో పవన్ కళ్యాణ్ మాట్లాడారు. వారి అవసరాలను అడిగి తెల్సుకున్నారు. దూర ప్రాంతం నుంచి మంచినీరు తెచ్చుకునేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నామని, తమ కాలనీకి మంచినీటి సదుపాయం కల్పించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కాలనీ వాసులు కోరారు.

## నేడు టీచర్స్ ఫెలిసిటేషన్ వేడుక యుఎస్ఎ స్కూల్-2024

అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: టీచర్ ఫెసిలిటేషన్ వేడుక-యుఎస్ఎ స్కూల్-2024 వేడుకలను ఈనెల 4న టిడిపి కేంద్ర కార్యాలయంలో జరుగుందని నిర్వాహకులు తెలిపారు. గురువారం ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎంఎస్ఎంఇ, ఎన్నారై ఎంపవర్ మెంట్, రిలేషన్స్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎన్నారై టిడిపి అధ్యక్షుడు డాక్టర్ రవి కుమార్ వేమూరి, అక్లైమ్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సిఇఒ రవి శాఖమూర్తి అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. విద్యావేత్తలు అందరూ పాల్గొనాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## స్క్రూడ్రైవర్‌తో మెడపై పొడిచి.. భర్తను చంపేసిన భార్య

విజయవాడ,జూలై3,ప్రభాతవార్త ప్రతినిధి: కృష్ణాజిల్లాలో ఓ దారుణం చోటు చేసుకుంది. భర్తను భార్య హత్యచేసింది. క్షణికావేశంలోనే ఆమె భర్తను చంపేసినట్లు పోలీసులు బుధవారం తెలిపారు. ఈ ఘటన కృష్ణా జిల్లాలో చోటుచేసుకుంది. బంటుమిల్లి మండలం చిన్న తుమ్మడికి చెందిన జి.అప్పారావు(30) మద్యం మత్తులో భార్య కీర్తనతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన కీర్తన స్క్రూడ్రైవర్‌తో అప్పారావు మెడపై పొడిచింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందాడు. మంగళవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. వీరికి తొమ్మిదేళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే పోలీసులకు సమాచారం అందడంలో కొంత జాప్యం జరిగింది. ఈ ఘటనను గోప్యంగా ఉంచాలని హంతకురాలి బంధువులు ప్రయత్నించినప్పటికీ, సమాచారం పోలీసులకు తెలిసి రంగంలో దిగారు. బంటుమిల్లి ఎస్సై జి.వాసు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితురాలు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉంది.

## కళలు సంస్కృతికి దర్పణాలు

### - సీమ రైల్వే డివిజన్ సాంస్కృతిక పోటీలు ప్రారంభం



ఇంట్రా రైల్వే డివిజనల్ సాంస్కృతిక పో టీల సందర్భంగా మాట్లాడుతున్న ఎడిఆర్ఎం సుధాకర్

గుంతకల్లు రైల్వే, జులై 3 ప్రభాతవార్త రసజ్ఞత రాహిత్యంతో అంతరించిపోతున్న క ళలను రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు ఎడిఆర్ఎం సుధాకర్ అన్నారు. స్థానిక రైల్వే ఇన్స్ట్యూట్‌లో బుధవారం ను ంచి శుక్రవారం వరకు మూడు రోజులపాటు నిర్వహించే రైల్వే డివిజన్ పరిధిలోని సాంస్కృతిక పో టీలను ఆయన జ్యోతి ప్రజ్వలనను చేసి ప్రారంచారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. రైల్వే కార్మికులలోని కళానైపుణ్యాన్ని వెలికితీసి కళాకారులను ప్రోత్సహించాలనే అభిప్రాయంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులపాటు జరిగే పోటీలలో ఏకపాత్రాభినయం, శాస్త్రీయ సంగీతం, నృత్య ప్రదర్శనల వంటి పో టీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో పని ఒత్తిడి కారణంగా అలిసిపోయిన కార్మికులకు లలిత కళల పోటీలు మానవ హృదయానందానికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల రైల్వే ఉన్నతాధికారులు జయశంకర్‌చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, మధుసూధనరావు, రైల్వే ఇన్స్ట్యూట్ కార్యదర్శి మల్లికార్జున, రైల్వేలోని ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# దర్శన దళారులకు గడ్డుకాలమే!

- బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై ప్రక్షాళన
- పిఆర్ఒల పేరుతో పెత్తనరాయుళ్లపై ఏవీ చర్యలు?

తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల కొండపై పెత్తనం చేస్తున్న పలువురు దర్శన దళారులపై టిటిడి నూతన ఇఒ శ్యామలరావు దృష్టి సారించారా!...టిటిడి బోర్డు ఏర్పాటుకు ముందే కొండపై దళారీ వ్యవస్థను నిర్మూలించి అక్రమాలకు తావులేకుండా ప్రక్షాళన చేస్తారా? అసలు దళారులు అనే వ్యక్తులు చలామణి అవుతున్నారా??అనే ప్రశ్నలు ఇప్పుడు టిటిడి వర్గాల్లో హాట్‌టాఫిక్‌గా మారింది. వీరందరినీ పెంచి పోషిస్తున్న ప్రజాప్రతినిధులకు తగిన విధంగా సూచనలు, సలహాలు చేసే దిశగా అడుగులు వేయనున్నారా!?అనేది కూడా రసవత్తరంగా ఉంది. అసలు టిటిడి బోర్డు ఏర్పాటైతే ప్రైవేట్ పిఆర్ఒల పేరుతో చలామణి కానున్న వారి ఆగడాలకు బ్రేక్ పడుతుందా!అనేది అందరి నోటా బహిరంగంగానే వ్యక్తమవుతోంది. ఇప్పటికే తిరుమలకొండపై పలువురు ప్రజా ప్రతినిధులు ఎంపిలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంఎల్‌సిల పేరుతో తాము పిఆర్ ఒలమంటూ టిటిడినే శాసించే రీతిలో దర్శనాలు, వసతి సదుపాయాలు, లడ్డూప్రసాదాలకోసం అధికారులపై పెత్తనం చేస్తున్న వారిని నేరుగా కట్టడిచేయలేక పోతున్నా... తాజాగా దళారీవ్యవస్థపై టిటిడి ఇఒ శ్యామలరావు దృష్టి సారించడం ఒకింత సంచలనం రేకెత్తిస్తోంది. అయితే ఇవన్నీ సక్రమంగా చక్కదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్దేశం చేశారనే వ్యాఖ్యలు మరీ పిఆర్ఒల సంగతి ఏంచేస్తారనేది ఇప్పుడు అందరిలోనూ హల్‌చల్‌గా మారింది. సామాన్యభక్తులకు వసతి, దర్శనం మరింత సంతోషకరంగా ఏర్పాటు చేసేదిశగా అడుగులేస్తున్న టిటిడి ఉన్నతాధి కారులు ఇప్పుడు దళారులపై కొరడా ఝుళిపించేందుకు సిద్దమవ్వడం అభినందనీయ పరిణామంగా మారింది. తిరుమలలో పలు రకాల పిఆర్ఒల పేరుతో దాదాపు వంద మందికిపైగానే రోజువారీగా తమ పెత్తనం పద్మా వతి విచారణ కార్యాలయం, ఎంబిసి, జెఇఒ కార్యాలయంలో పనిచేసే అధికారులపై చలా యిస్తున్నారు. వీరికి అడ్డుచెబితే తమ పరిస్థితి ఏంటనే అంతర్మథనం కొందరు డిప్యూటీ ఇఒ స్థాయి అధికారులు వ్యక్తం చేస్తున్నారంటే పిఆర్ఒల పేరుతో ఉన్న బయటి వ్యక్తుల అజమాయిషీ ఏంటో అర్థమవుతుంది. ఇప్పుడు దళారుల ఏరివేతపై చర్యలు తీసుకోవడం మరింతగా సంచలనంగా మారింది. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి క్షణకాలం దర్శనం కోసం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి ...కూడబెట్టుకున్న ముడుపులతో తిరుమలకు వస్తున్న వేలాదిమంది సామాన్యభక్తులు తమకు వసతి సౌకర్యంతో బాటు వీలైనంత వరకు త్వరగా దేవుని దర్శనం జరిగితే చాలని అభిప్రాయపడుతుంటారు. అలాంటి వాళ్ళు నేరుగా తిరుమలకు వస్తే 50,100 రూపాయలు గదులు కూడా దొరకని పరిస్థితి ఉంది. సాధారణ రోజుల్లోనే ప్రత్యేక పర్వదినాలు, రద్దీరోజుల్లో మరెంత గగనమో వేరే చెప్పవలసిన అవసరం లేదు. తిరుమలలో 7వేలవరకు కాటేజీల నుండి అతిదిగృహాల వరకు ఉన్నాయి. వీటిల్లో సామాన్యభక్తులకు కేటా యించే సిఆర్ఒ జనరల్ పరిధిలో50 రూపాయలు అద్దె గదినుండి 2వేల రూపాయల వరకు కాటేజీలు ఉన్నాయి. సరాసరి 2వేల గదులు ఆఫ్‌లైన్‌లో, కరెంట్‌బుకింగ్‌లో, సిఫార్సు లేఖలపై మంజూరుచేస్తున్నారు. ఎంబిసి విచారణ కార్యాలయం పరిధిలో 100 నుండి 3,100 రూపాయలు అద్దె గదుల వరకు 600 గదులు ప్రముఖులు, సిఫార్సు లేఖలపై గదులు మంజూరవుతున్నాయి. పద్మావతి విచారణ కార్యాలయం 100 రూపాయల నుండి 8,100 రూపాయల వరకు అద్దె గదులు కేటాయిస్తుంటారు.

## ఉప్పుటేరు మొగ తవ్వడానికి కలెక్టర్ చర్యలు

ప్రభాతవార్త: నరసాపురం : ఉప్పుటేరు మొగ పూడికతీత పనులకు సంబంధించి తక్షణమే ప్రతిపాదనలు తయారుచేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద ఉప్పుటేరు ఏటి మొగ సముద్రంలో కలిసే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి పరిశీలించారు ఆకివీడు మండలం దుంపగడప నుండి 64 కిలోమీటర్లు ప్రవహించి మొగల్తూరు మండలం మోళ్ళపర్రు వద్ద సముద్రంలో కలిసే ఈ ఉప్పుటేరు పరివాహక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. సుమారు ఎనిమిది లక్షల ఎకరాల పరివాహక ప్రాంతం నుండి వచ్చిన మురుగు,వర్షపు నీటిని ఉప్పుటేరు ద్వారా ప్రవహించి కొల్లేరు సరస్సు అవుట్‌లెట్ బయలకు ప్రవహించే ఏకైక ద్వారం ఉప్పుటేరని అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు.ఉప్పుటేరు మొగ పూర్తిగా ఇసుక మేటలతో పూడుకపోవటం వలన వర్షాకాలంలో దీని పరివాహక ప్రాంత ఆయకట్టు ముంపుకు గురి అవుతుందని డ్రెయినేజీ శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఏటి మొగ దగ్గర పూడికతీత పను లకు సంబంధించి తక్షణం ప్రతిపాద నలను తయారుచేసి సమర్పించాలని సంబంధిత శాఖల అధికాలను జిల్లా కలెక్టర్ శ్రీమతి సి.నాగరాణి ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీఓ అచ్యుత అంబారీష్, డ్రెయినేజీ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎంవివి. కిషోర్, డిఈఇ. సుబ్రహ్మణేశ్వరరావు, ఏఈలు ఎం దుర్గారావు, రమ్య రాధిక,నరసాపురం తహశీల్దార్ ఎన్ఎస్ఎస్ ప్రసాద్, మొగల్తూరు తహశీల్దార్ బిఆర్ఎస్. భాస్కర్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## శనివారం 'ప్రజావేదిక' వాయిదా

అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం టిడిపి కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించతలపెట్టిన ప్రజావేదిక కార్యక్రమాన్ని వాయిదా వేయటం జరిగిందని పార్టీ తెలిపింది. పార్టీ శ్రేణులు, అభిమానులు గమనించగలరని టిడిపి కార్యాలయం కార్యదర్శి పర్చూరి అశోక్‌బాబు తెలిపారు.

## వివేకా వాచ్‌మెన్ రంగయ్యకు అస్వస్థత

### - కడప రిమ్స్‌కు తరలింపు



పులివెందుల, జూలై 3, ప్రభాతవార్త : మాజీమంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి వాచ్‌మెన్ రంగయ్య అస్వస్థతకు గురయ్యాడు. వివేకా హత్యకేసులో సాక్షిగా రంగయ్య ఉన్నారు. రంగయ్య కు శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తడంతో పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. అయితే రంగయ్య ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏరియా ఆసుపత్రి వైద్యులు చేతులెత్తేశారు. దీంతో వైద్యుల సలహా మేరకు రంగయ్యను కడప రిమ్స్‌కు తరలించారు. కడప రిమ్స్ హాస్పిటల్‌లో రంగయ్య చికిత్స పొందుతున్నాడు. రంగయ్య ఆరోగ్య పరిస్థితి కొద్దిమేరకు మెరుగైనట్లు రిమ్స్ వైద్యులు తెలిపినట్లు సమాచారం. గత కొన్ని రోజులుగా రంగయ్య అనారోగ్యంతో బాధపడు తున్నాడు. రెండు క్రితం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు చేరాడు. రెండు రోజుల నుండి చికిత్స పొందుతున్న రంగయ్యకు బుధవారం మధ్యాహ్నం శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడుతుండడంతో చేసేది లేక వైద్యులు రిమ్స్‌కు తరలించారు. వివేకా హత్యకేసులో ప్రధాన సాక్షిగా రంగయ్య ఉండడంతో రంగయ్య ఆరోగ్య పరిస్థితిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది.

## విఆర్ఒల సమస్యలు పరిష్కరించండి

### మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు వినతి



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

విజయవాడ, జూలై 3, ప్రభాత'వార్త' : రోజుకు వంద టార్గెట్ పెట్టి క్యాస్ట్ సర్టిఫికెట్లను జారీ చేయాలని గత ప్రభుత్వం విధించిన నిబంధనలను తొలగించి విఆర్ఓలు ఎదుర్కొంటున్న పనివత్తిడి తగ్గించాలని ఐక్యవేదిక చైర్మన్ కెఆర్ సూర్యనారాయణ, రెవెన్యూ సంఘ నేత, తహసీల్దార్ చొప్ప రవీంద్రబాబు, తహసీల్దార్ సుగుణమ్మ, రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మిరియాల లక్ష్మీనారాయణ లు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత యప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మంత్రి చాంబర్‌లో వారు కలిసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌వోలు పడుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే విఆర్ఓలకు వన్‌టైం సెటిల్‌మెంటు, రేషియో విషయం, గ్రేడ్1, గ్రేడ్2 విఆర్‌వోలకు కామన్ డిడివోగా తహసీల్దార్ వుండే ఫైల్ పరిష్కరించాలని, గ్రేడ్2 నుండి గ్రేడ్1 గా ప్రమోషన్ జిఒ 166 ఇచ్చి సంవత్సరమవుతున్నా అమలు చేయలేదని వెంటనే అమలు చేయాలని, గ్రేడ్2 విఆర్ఓలకు ప్రొబేషన్ డిక్లేర్ చేసేలా వెంటనే చర్యలు తీసుకోవాలని, 111 జివో ప్రకారం 417 జివో ప్రకారం కారుణ్య నియామకం ద్వారా నియామకమైన వారికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాని కోరారు. తదుపరి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని నకలిసి బిఎల్‌వోలకు ఇవ్వాల్సిన గౌరవవేతనం బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

## పిఠాపురం నియోజకవర్గంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన డిప్యూటీ సిఎం పవన్

### ప్రజా సమస్యలపై ఆరా - పలు గ్రామాల్లో వినతులు స్వీకరణ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జూలై 3, ప్రభాతవార్త : పిఠాపురం నియోజకవర్గంలో నాగులాపల్లి వద్ద సూరప్ప చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. నాబార్డు నిధులతో 22 ఎకరాల్లో నిర్మించిన ఈ ట్యాంకు ద్వారా యు.కొత్తపల్లి మండల పరిధిలోని 54 గ్రామాలకు నీటిని అందిస్తున్నారు. బుధవారం ఉప్పాడ తీర ప్రాంత సందర్శనకు వెళ్తూ మార్గమధ్యలో సూరప్ప చెరువును డిప్యూటీ సీఎం పవన్ పరిశీలించారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకు, తాగునీటిని శుభ్రపరిచే విధానం, ల్యాబ్‌లు పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెల్సుకున్నారు. కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, ఎంపి ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం జనసేన ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అలాగే ఉప్పాడ తీర ప్రాంతంలో సముద్రపు కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించేందుకు వెళ్తూ గ్రామ గ్రామాన ప్రజలను పవన్ కళ్యాణ్ కలిశారు. వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. పిఠాపురం, నవకండ్రవాడ, వాకతిప్ప, యు.కొత్తపల్లి తదితర గ్రామాల్లో ప్రజల నుంచి పలు వినతులను స్వీకరించారు. దారి పొడవునా ప్రజలు పవన్ కళ్యాణ్‌కి స్వాగతం పలికారు. అందరిని అభివాదం చేసుకుంటూ పవన్ ముందుకు కదిలారు. ఈ పర్యటనలో ఉప ముఖ్యమంత్రి వెంట జడ్పి సీఈఓ శ్రీరామచంద్రమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎంవి సత్యనారాయణ, డిపిఓ కె.భారతి సౌజన్య, ఆర్డీఓ ఇట్ల కిషోర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమ్మర్ స్టోరేజీ ట్యాంక్ ను పరిశీలించిన పవన్

# తిరుమల సమాచారం

## భక్తులను మోసగించే దళారులను ఉపేక్షించొద్దు

### - విజిలెన్స్, పోలీసు అధికారులకు టిటిడి ఇఒ ఆదేశం



తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి: శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు విచ్చేస్తున్న లక్షలాదిమంది భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జిత సేవల టిక్కెట్లకు సంబంధించి భక్తులను మోసగిస్తున్న దళారులను ఉపేక్షించొద్దని టిటిడి ఇఒ జె.శ్యామలరావు ఆదేశించారు. కొండపై దళారులు భక్తులను మోసగిస్తున్న వ్యవహారంపై అందిన ఫిర్యాదులతో బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో టిటిడి జెఇఒలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, తిరుమల సిఐలు విజయకుమార్, సత్యనారాయణ, విఎస్ఒ గిరిధర్, నందకిశోర్‌తో సమావేశం నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి భక్తులను మోసగిస్తున్న దళారులను కనిపెట్టి ఎప్పటికప్పుడువారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఇఒ శ్యామలరావు ఆదేశించారు. దళారులపై వెంటవెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సివిఎస్ఒ వివరించిన అవసరం మేరకు ఐటి అనుబంధంగా ఉన్న కేసులను సత్వరం పరిష్కరించేందుకు సైబర్‌క్రైమ్ టీమ్ ఏర్పాటు పరిశీలించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. తిరుమలో దర్శన దళారులకు సంబంధించి ఆన్‌లైన్‌ద్వారా, డిప్ సిస్టంద్వారా, రిజిస్ట్రేషన్ చేసుకున్న కేసులు, దొంగతనం కేసులు, మద్యపానం, నకిలీ వెబ్‌సైట్లు తదితర అంశాలకు సంబంధించి కేసులు ఏఏ దశల్లో ఉన్నాయని తెలుసుకున్నారు. వారంరోజుల్లో ఈ కేసుల్లో దళారులకు చట్టపరంగా తగిన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసుఅధికారులకు సూచించారు.

## శ్రీవారి సేవలో భారత్ మహిళా క్రికెటర్లు



తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని భారత మహిళ క్రికెటర్లు దర్శించుకున్నారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మహిళ క్రికెటర్లు హర్మన్‌ప్రీత్‌కౌర్, షఫలి వర్మ, రేణుకసింగ్, పూజవస్త్రకర్, దీపిశర్మ తదితరులు ఆలయంలోనికి చేరుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధి కారులు స్వాగతం పలికారు. స్వామి వారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని ప్రసాదాల తయారీ దిట్టంపై అపోహలు నమ్మొద్దు :టిటిడి విజ్ఞప్తి



తిరుమల,జులై 3ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్‌తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నివేదించే అన్నప్రసాదాల తయారీలో బియ్యం వాడకం, ప్రసాదాల తయారీలో దిట్టం పెంచినట్లు వస్తున్న పుకార్లను నమ్మొద్దని టిటిడి విజ్ఞప్తి చేసింది. అన్నప్రసాదాల తయారీలో సేంద్రీయ బియ్యం వాడకాన్ని నిలిపివేసి గతంలో వినియోగించే బియ్యాన్ని వాడాలని టిటిడి నిర్ణయించిందని, అన్నప్రసాదాల దిట్టం కూడా పెంచాలని టిటిడి నిర్ణయం తీసుకుందని వస్తున్న సోషల్ మీడియా వార్తలను నమ్మవద్దని తెలిపింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు అర్చకులతో, ఆలయ అధికారులతో స్వామివారికి నివేదించే అన్న ప్రసాదాల గురించి, వాటి దిట్టం గురించి సుదీర్ఘంగా చర్చించారని పేర్కొంది. వీటిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలిపింది.

# అమరావతి అనుసంధాన రహదారుల అభివృద్ధి

విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ రాజధాని అమరావతికి అనుసంధాన రహదారి అభివృద్ధి, కరకట్ట రోడ్డు విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ రోడ్డు ఒక నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందించింది.ఇందుకు అనువుగా నిధులు కేటాయింపు,కొత్తగా టెండర్లు ఆహ్వానం చేయాలనే దిశలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం .2016 నాటికే రాజధాని అభివృద్ధిలో రహదారులు అత్యంత కీలకమని గుర్తించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాలమైన సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఆయన హయాంలో పనులు శరవేగంగా సాగినా, 2019లో వైకాపా అధికారంలోకొచ్చాక ఆగిపోయాయి. ఐదేళ్ల తర్వాత ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడగానే సీఎం చంద్రబాబు రాజధాని పునర్నిర్మాణంపై దృష్టి పెట్టారు. అమరావతిలో సువిశాలమైన రహదారులు నిర్మించి, చెన్నై-కోల్‌కతా హైవేతో అనుసంధానించాలన్న ఆలోచనతో గతంలో సీఎం చంద్రబాబు సీడ్ యాక్సెస్ రోడ్డు (ఈ3) నిర్మాణాన్ని రూ.242.30 కోట్లతో చేపట్టారు. దీని పొడవు 21.37 కొలోమీటర్లు. ఈ ప్రాజెక్టును ఎన్‌సీసీ సంస్థ దక్కించుకుంది. మొదటి దశలో 14.47 కి.మీ. పొడవున నిర్మించాల్సి ఉంది. దొండపాడు నుంచి మంతెన సత్యనారాయణ ఆశ్రమం వరకు పనులు చేశారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 86శాతానికి పైగా పనులు పూర్తయ్యాయి. మూడు చోట్ల భూమి సేకరించాల్సి ఉంది. రాయపూడి పెట్రోల్ బంకు పక్కన చర్చి అడ్డుగా ఉంది. దొండపాడు ప్రాంతంలో హెచ్‌టీ లైన్లను మార్చాల్సి ఉంది. ఈ రోడ్డు నిర్మాణానికి రైతులు భూమిలివ్వకుండా అప్పటి మంగళగిరి వైకాపా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెర వెనుక మంత్రాంగం నడిపారు. కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారు. అమరావతిపై వైకాపా ప్రభుత్వ అక్కసు కారణంగా భూసేకరణలో అడ్డంకులు తొలగకపోగా, ఏ ఒక్క పనీ అంగుళమైనా ముందుకు కదల్లేదు.భూసేకరణకు సిద్ధం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణాన్ని ప్రాధాన్యక్రమంలో చేపట్టాలని నిర్ణయించింది. ఆశ్రమం నుంచి ఉండవల్లి వరకు 3.80కి.మీ. రోడ్డును ఆరు వరుసలుగా, మధ్యలో ప్రజా రవాణా కోసం బీఆర్టీఎస్ (బస్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టం) ఉండేలా ప్రణాళిక రూపొందించింది. ఈ రోడ్డు కోసం 36 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. మూడో దశలో ఉండవల్లి నుంచి మణిపాల్ ఆసుపత్రి వరకు 3.10 కి.మీ. పొడవున 6 వరుసల ఫైవంతెన నిర్మించనున్నారు.


దీని నమూనాలు రూపొందించినా, అంచనాలు సిద్ధం కాలేదు.4 వరుసులుగా కరకట్ట విస్తరణ.కృష్ణానది కుడి కట్ట విస్తరణ పనులకు 2021 జూన్‌లో నాటి ముఖ్యమంత్రి జగన్ శంకుస్థాపన చేశారు. రూ.150 కోట్లతో 15.525 కి.మీ. పొడవున రెండు వరుసలుగా విస్తరించాలన్నది ప్రణాళిక.

ఈ పనులు సాగాలంటే 31 మంది రైతుల నుంచి 1.18 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. అయితే ఆ పనులు సరిగ్గా జరిగిన దాఖలాలు లేవు. ప్రస్తుత ప్రభుత్వం భవిష్యత్ అవసరాల దృష్టా కరకట్ట రోడ్డును 2 వరుసలకు బదులు 4 లేన్లుగా వెడల్పు చేసే యోచనలో ఉంది. దీని వెంబడి వాణిజ్య ప్రాంతం అభివృద్ధి చెందొచ్చని అంచనా వేస్తోంది.

# సకలలోకాలను రక్షించేది జగజ్జనని దుర్గమ్మ

## అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్

ఇంద్రకీలాద్రి, జూలై 3, ప్రభాత'వార్త' : అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ జగజ్జనని అయి సకల లోకాలను సంరక్షిస్తుందని అవధాన సామ్రాట్ డా మేడసాని మోహన్ ప్రవచించారు. బుధవారం సాయంత్రం దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై ఆయన దుర్గమ్మ వైభవాన్ని ప్రస్తుతిస్తూ ప్రవచనామృతాన్ని భక్తులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన దుర్గమ్మ లోకరక్షణ ఎలా చేస్తుందో వివరించారు. దేవస్థానం కళావేదికపై ధార్మిక ప్రవచన కార్యక్రమం అనంతరం డా మేడసాని మోహన్‌కు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ జ్ఞాపిక, శ్రీ అమ్మవారి ప్రసాదాలను అందించారు. ముందుగా డా మేడసాని మోహన్ దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందజేసి తదుపరి వేదాశీర్వచనాలందించారు. దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథాకినికి ఇచ్చే విరాళాన్ని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు బుధవారం దాత ఇంటికెళ్ళి స్వీకరించారు. విజయవాడకు చెందిన వృద్దురాలు వి అనసూయమ్మ తాను చాలా రోజుల నుండి దాచుకున్న రు.1,50,00లను నిత్యాన్నదాన పథకానికి, అలాగే దుర్గమ్మ ఆలయ స్వర్ణతాపడం పనులకు రు.1,50,000లు సమర్పించదలచి తాను స్వయంగా రాలేని పరిస్థితిని ఫోను ద్వారా వివరించగా ఇఓ కెఎస్ రామారావు దాత ఇంటికెళ్ళి ఆవిరాళాన్ని స్వీకరించి దాతకు దుర్గమ్మ ప్రసాదం, చీర, మెమొంటో అందించారు. దుర్గమ్మ ఆలయానికి జరిగే స్వర్ణతాపడం పనులకు గాను విజయవాడకు చెందిన వై శ్రీనివాసరావు, ఆయన కుటుంబసభ్యులు యంత్రాతి దర్శన్ పేరిట రు.5లక్షలకు విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు అందిం చారు. ఈ మొత్తంలో అన్నదానంకు రు.1, 01,116లు, మరియు రోజుకు 500 మందికి అన్నదానం జరపడానికి రు.21, 000, స్వర్ణ తాపడం రు.5లక్షల విరాళాన్ని అందించారు.





డా మేడసాని మోహన్‌కు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

వార్త

వాడని ఇనుము తుప్పు పడుతుంది. కదలని నీరు స్వచ్ఛతను కోల్పోతుంది. బద్ధకం మెదడును నిస్తేజం చేస్తుంది.

-దావిన్సి

# ప్రాణాంతక వైఫల్యం!

ఉత్తరప్రదేశ్ హత్రాస్ జిల్లా పుల్‌రయిగ్రామంలో మంగళవారం చోటుచేసుకున్న మహావిషాదం గుండెలను పిండి చేస్తోంది. ఆప్రాంతంలో ప్రసిద్ధుడైన బోలే బాబా ప్రవచనాలు, వినేందుకు వచ్చిన అమాయక భక్తులు ఆయన పాదధూళి కొరకు ఒక్కసారిగా ఎగబడడంతో జరిగిన తొక్కిసలాటలో 120మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికిపైగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలోకొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ దురదృష్టకర సంఘటనపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశాలు ఇచ్చింది. బోలేబాబా కొన్నేళ్లుగా అక్కడ సత్సంగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సారికూడా అలాంటి కార్యక్రమాలు మొదలుపెట్టి మంగళవారం ముగింపు చేయనుండడంతో ఆయనను దర్శించుకుని పాదాలచెంత ఉన్న మట్టిని తీసుకువెళ్లేందుకుభారీగా భక్తులు తరలివచ్చారు. అప్పటివరకు బోలేబాబా ప్రవచనాలు, భక్తుల కీర్తనలు ఆధ్యాత్మిక శోభతో కళకళలాడిన ఆ ప్రాంతం కొన్ని నిమిషాల వ్యవధిలో ఈవిషాద సంఘటన చోటు చేసుకున్నది. ఈ కార్యక్రమం నిర్వహించేందుకు స్థానిక సబ్‌డివిజన్ మేజిస్ట్రేట్ నుంచి అనుమతులు పొందారు. మంగళవారం మధ్యాహ్నం భక్తులకు గంటన్నరకు పైగా ఆధ్యాత్మిక బోధచేశారు. కార్యక్రమాలు జరిగే ప్రాంగణం బయట పోలీసులు భద్రత కల్పించగా లోపల నిర్వాహకులు ఏర్పాట్లు చూసుకున్నారు. కార్యక్రమాలు పూర్తయిన తర్వాత తన వాహనం వద్దకు తిరిగి వెళ్తున్న బాబా ఆశీస్సులు తీసుకునేందుకు ఆయన అడుగులు వేసిన చోట పవిత్రమైన మట్టి ఉంటుందని దాన్ని సేకరించేందుకు భక్తులు ఎగబడడంతో తొక్కిసలాట జరిగిందని అధికారవర్గాలు వివరిస్తున్నాయి. ప్రధానంగా ఆ ప్రాంతమంతా బురద ఉండడంతో తోపులాటలో కాళ్లుజారి కింద పడటంతో జరిగిన తొక్కిసలాటలో ఊపిరాడక కొందరు, బురదలోకూరుకుపోయి ఇంకొందరు మృత్యువాతపడినట్లు చెప్తున్నారు. దీనికితోడు పక్కనేఉన్నా కాలువ ఒడ్డున నిలబడి ఉన్నవారు తోపులాటలో కాలువలో పడి మరణించినట్లు మరికొందరు చెప్తున్నారు. అయితే ఊహించిన దానికంటే ఎక్కువ సంఖ్యలో భక్తులురావడంతో కిక్కిరిసిపోయి ఈ తొక్కులాటకు కారణమైందని కూడా మరొక వాదన వినిపిస్తున్నది. భద్రతా ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం విఫలమైందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆ ప్రాంతంలో అనుమతి ఇచ్చినప్పుడు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లు ఏమిటి? ఎంతమంది వస్తున్నారు? తదితర వివరాలు పోలీసు అధికారులు ముఖ్యంగా నిఘావిభాగంఅధికారులు అంచనా వేయాల్సి ఉంటుంది. అంతేకాదు వచ్చే జనాన్ని గురించి కూడా వారికిముందే సమాచారం ఉంటుంది. ఆ ప్రాంతానికి ఎన్ని వాహనాలు వస్తున్నాయి? కాలినడకన ఎంతమంది వస్తున్నారు. కార్లు, ఇతర వాహనాల్లో ఎంత మంది చేరుకుంటున్నారు? తదితర అంశాలపై నిఘా విభాగానికి స్పష్టమైన అంచనా ఉంటుంది. అంచనాలకు మించి జనం చేరుకుంటుంటే ఆ ప్రాంతానికి దూరంగానే ఆపివేస్తారు. కానీ ఇక్కడ ఆ చర్యలు తీసుకున్నట్లు కన్పించడం లేదు. ఇలాంటి సంఘటనలు జరగడం దేశంలో ఇది మొదటిదికాదు, చివరిది కూడా కాకపోవచ్చు. దేశంలో ఎందరో అమాయకభక్తులు ఇలాంటి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు. సంఘటన జరిగి అసువులు బాసిన తర్వాత ఎన్నిలక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినా, మరెన్ని ఓదార్పు మాటలు చెప్పినా పోయిన ప్రాణాలు తిరిగిరావు. ఆప్తులను పోగొట్టుకున్నవారి దుఃఖాన్ని తీర్చలేవు. 1954 ఫిబ్రవరి మూడునఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్‌లో నిర్వహించిన కుంభమేళలో జరిగిన తొక్కిసలాటలో దాదాపు ఎనిమిదివందల మంది మృత్యువాతపడ్డారు. అలాగే 2003లో నాసిక్ దగ్గర గోదావరి తీరంలో జరిగిన తొక్కిసలాటలో నలభైమంది, 2005 జనవరి 25న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో మందారదేవి ఆలయఉత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో మూడువందల నలభైమందికిపైగా భక్తులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే2008 సెప్టెంబరు 30న రాజస్థాన్ జోత్‌పూర్‌నగరంలో చాముండేశ్వరిదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో250మందికిపైగా అసువులు బాసారు. అదే సంవత్సరం ఆగస్టు మూడున హిమాచల్‌ప్రదేశ్‌లో బిలాస్‌పూర్ జిల్లాలో మైనాదేవి ఆలయంలోజరిగిన తొక్కిసలాటలో 162 మంది ప్రాణాలు పోయాయి. 2013 అక్టోబరు 13న మధ్యప్రదేశ్‌లో రతన్ గడ్ ఆలయంలో నవరాత్రి వేడుకల సందర్భంగా జరిగిన తొక్కులాటలో 115మంది మృతిచెందారు. ఆంధ్రప్రదేశ్‌లో 2015లో జరిగిన గోదావరి పుష్కరాల్లో రాజమండ్రిఘాట్ వద్ద స్నానం ఆచరించి పునీతులు కావాలని గంపెడు ఆశతో వచ్చిన భక్తుల్లో ముప్పై మందికిపైగా కోరిక తీరకుండానే తొక్కిసలాటలో మృత్యు వాతపడ్డారు. దేశంలో తరుచుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. పాలకపెద్దలు విచారణకు ఆదేశించడం, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, ఓదార్పు మాటలతో చేతులు దులుపుకుంటున్నారు. భక్తులు ఎవరూ ఒక్కసారిగా ఆకాశం నుంచి ఊడిపడరు. బోలేబాబాకు ఉత్తరప్రదేశ్‌లోనేకాక పరిసర రాష్ట్రాల్లో కూడా లక్షల సంఖ్యలో భక్తులున్న విషయం తెలియందికాదు. ఏయే ప్రాంతాల నుండి, జిల్లాల నుండి, ఎన్నెన్ని వాహనాల్లో, రైళ్లల్లో, బస్సుల్లో వస్తున్నారని తెలుసుకోవడం పోలీసుల విధుల్లో ఒకభాగం. కెపాసిటీకి మించి జనం వస్తున్న ప్పుడు ఎక్కడికక్కడ నిలిపివేసి క్రమబద్ధీకరణ చేయకపో వడం లాంటి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా ప్రణాళికబద్ధమైన, పటిష్టమైన చర్యలు తీసుకోవాలి.



యేడాదికి ఒ చెడు అలవాటు మానితే, కొంతకాలానికి దుష్టుడు కూడా మంచివాడుగా మారగలడు.

ఫ్రాంక్లిన్



క్రమ శిక్షణ నుంచే జీవితం తన విలువను పొందుతుంది. కాబట్టి జీవితపు క్రమశిక్షణ అన్నది జీవితం కంటే చాలా అమూల్యమైనది.

తిరువళ్లువర్

# ప్రజావాక్కు



## సైకిళ్లను పంపిణీ చేయాలి

విద్యాహక్కు చట్టం ప్రకారం పక్క గ్రామాల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం రవాణాసదుపాయం కల్పించాలి. లేదంటే రవాణా రుసుము చెల్లించాలి. కానీ ఈ నిబంధన పెద్దగా ఎక్కడాఅమలు అయినట్లు దాఖలాలులేవు. ఇందుకు ప్రత్యామ్నాయంగా 2017–2018 మధ్య ప్రాంతంలో అప్పటి ప్రభుత్వం బడికొస్తా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసింది. ఫలితంగా అమ్మాయిలు బడికి సక్రమంగా వెళ్లారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో తిరిగి సైకిళ్లనీ వీలైనంత త్వరగా పునఃపంపిణీ చేయాలి. మారుమూల గ్రామాల్లో రవాణా సదుపాయాలు లేవు. ఆటోల్లో ప్రయాణించే ఆర్థిక స్తోమత విద్యార్థులకు లేదు. ఇందువల్ల అమ్మాయిలు మధ్యలోనే బడి మానేసే అవకాశంఎక్కువగా ఉంటుంది. సైకిళ్లను పంపిణీచేస్తే, పిల్లల సంఖ్య పెరిగి ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అయ్యే అవకాశం ఉంటుంది.

-యం.రాం ప్రదీప్, తిరువూరు

## ఫీజుల మోతను నియంత్రించాలి

రాష్ట్రంలోని పలు ప్రైవేట్‌పాఠశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారం చేస్తూ, విద్యార్థులను వారి తల్లిదండ్రులను నిలువుదోపిడీ చేస్తున్నాయి. విద్యనభ్యసించే విద్యార్థులకు, తల్లిదండ్రులకు అధిక ఫీజుల మోతతో పాటు అదే పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఏకరూప దుస్తులు, టై, బెల్ట్‌లను అధిక ధరలకు విక్రయిస్తూ, పేరుకే పాఠశాలలుగా దుకాణాల వలెదర్శనమిస్తూ, తమ పాఠశాలల్లోనే అన్ని వస్తువులను నిర్ణయించిన ధరలకే విక్రయించాలనే నిబంధనతో తల్లిదండ్రులకు అధిక భారం తలెత్తుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్

## ఆ వృద్ధుల మరణాలకు బాధ్యులెవరు?

ఎన్నికల కోడ్ అమలులోఉండగా, వృద్ధులకుపింఛన్ ప్రభుత్వ సిబ్బందే చెల్లించాలని ఎన్నికల సంఘం ఆదేశాలు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి వృద్ధులకు ఇళ్లవద్ద ఇవ్వడం సాధ్యపడదని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారు. వైకాపా నేతలయితే 31 మంది వృద్ధులు ప్రాణాలు కోల్పోయారని, అందుకు చంద్రబాబే బాధ్యులని తప్పుడు ప్రచారం చేశారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## కొత్త చట్టాలు న్యాయం చేయాలి

నిన్నటి నుండి దేశంలో మూడు నూతన న్యాయ చట్టాల స్మృతిఅమల్లోకివచ్చింది. బ్రిటిష్‌కాలం నుండివస్తున్న ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ చట్టం, నేర విచారణా ప్రక్రియల స్థానంలో తీసుకువచ్చిన భారతీయ చట్టాలు ఇక ముందు సమాజాన్ని నడిపిస్తాయి. నేరానికి శిక్ష అన్న దృష్టి పాత చట్టాలదైతే, ఈ భారతీయ చట్టాలునేరమూ, న్యాయమూ కేంద్రకంగా ఉంటాయని ప్రభుత్వం చెప్తోంది. అంటే బాధితుడికి న్యాయం అందించడమే ప్రధాన భావనగా ఉంటుందని, కొన్ని చిన్నచిన్న నేరాలకు సామాజిక సేవని శిక్షగా నిర్ణయించడం కొత్త ఆలోచనా ధోరణికి సంకేతం. అయితే ఈ చట్టాలపై సమాజంలో అవగాహన బాగా పెరగాలి. చట్టాలు రూపొందించే ముందు ఎన్నిచర్చలు జరిగినా అవి ప్రజా బాహుళ్యంలోకి పోలేదు. పార్లమెంటులో తగినంత సమయం దొరకలేదు. కాబట్టి వీటిపై చైతన్యం కలిగించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## కేంద్రం జోక్యం తప్పనిసరి

పాక్ జలసంధి, తమిళనాడు సముద్ర తీరాల్లో చేపల వేట సాగిస్తున్న మత్స్యకారులను గత కొద్దిరోజులుగా శ్రీలంక నేవీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ వేడి పుట్టిస్తోంది. ఇప్పటికీ భారత్, శ్రీలంక, మధ్య సముద్ర జలాల్లో వేటవిషయమైన ఏకాభిప్రాయం లేదు. గతంలో రెండు దేశాల విదేశీ వ్యవహారాల మంత్రులుఒప్పందంకుదుర్చుకున్నా ఉల్లంఘనలుఆగడం లేదు. తాజాగా శ్రీలంక నేవీ నాయకుడు మరణానికి, నేవీ ఆస్తుల విధ్వంసానికి భారతీయ మత్స్యకారులే కారణమనిశ్రీలంక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి లేఖ పంపింది. గత ఆరు నెలల్లో 190 మంది మత్స్యకారులను అరెస్టు చేసి, వారి పడవలను శ్రీలంక నావికాదళం స్వాధీనం చేసుకోవడంతో సముద్రంలో వేటకు వెళ్లాలంటేనే మత్స్యకారులు భయపడుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

ఖరీఫ్‌సీజన్ ప్రారంభం కానున్న సందర్భంలో రైతులకు విత్తనాలు ఎరువులు ప్రతి రైతుకు అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచిస్తూ రైతులు బయట వ్యాపారుల దగ్గర అధిక ధరలు కొనుగోలు చేస్తున్నారు. పైగా వారు కల్తీవిత్తనాలు ఎరువులు అమ్ముతున్నారు. రైతులు ఫర్టిలైజర్‌లతో మోసపోకుండా ప్రభుత్వమే రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి.

-మిద్దె సురేష్, నాగర్‌కర్నూల్ జిల్లా

# పేదరికంపై చట్టసభల్లో చర్చలేవి?

**వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్త శుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసర మైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంతఉందో బయటపడ్తుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది.**

కైలాసాని శివప్రసాద్

భారతదేశానికి నాలుగు పర్యాయాలు సుదీర్ఘకాలం ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించిన ఇందిరా గాంధీని 1971 సాధారణ ఎన్నికల్లో ఓడించేందుకు ఆమె ప్రత్యర్థులందరూ ఒక్కటై సర్వశక్తులూ ఒడ్డారు. అనూహ్యంగా ఆ ఎన్నికల్లో ఇందిరాగాంధీ గరీబీ హటావో నినాదం ఎత్తుకోవడంతో ఆమె ప్రత్యర్థుల ఆశలు అడియాశలు అయ్యాయి. పేదరికం నిర్మూలించాలి, దేశాన్ని రక్షించాలి అనే నినాదాన్ని 1917 ఎన్నికల్లో ఇందిరాగాంధీ స్వయంగా దేశమంతా ప్రచారం చేసి తిరిగి ఆ ఎన్నికల్లో విజయం సాధించి అధికారాన్ని చేపట్టారు. అందుకు అనుగుణంగానే ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలనకు అయిదవ పంచవర్ష ప్రణాళికలో పెద్ద పీట వేశారు. 1978లో మురార్జీ దేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అప్పటి వరకు పేదరిక నిర్మూలన కొరకు ఇందిరాగాంధీ అమలు చేసిన ప్రణాళికలన్నీ రద్దు చేశారు. అప్పటి నుంచి దేశంలో పేదరిక నిర్మూలన అనే పదం చాలా అరుదుగా వినిపించేది. అదీ ఎన్నికల సమయంలో మాత్రమే. 2014లో నరేంద్రమోడీ ప్రధాని పగ్గాలు చేపట్టిన తర్వాత దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన అనే పదం ప్రతి నిత్యం వినిపిస్తూ ఉంది. భారతదేశంలో 2014 నుంచి నీతి ఆయోగ్ అధికారిక గణాంకాల ప్రకారం పేపర్లలో పేదరికం గణనీయంగా తగ్గడం గమనార్హం. ప్రస్తుతం ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశంలో పేదరికం కేవలం అయిదు శాతంలోపు ఉన్నట్లు నీతి ఆయోగ్ అధికారిక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అదే సమయంలో భారతదేశంలోని 67శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖా మంత్రి 2023 సంవత్సరం జులై 25వ తేదీ దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంటుకు తెలియచేశారు. దేశంలో ప్రభుత్వ రేషన్ ద్వారా ఆహార ధాన్యాలు ఇచ్చేది పేద ప్రజలకే. కనుక కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖామంత్రి ప్రకటన ప్రకారం 67 శాతం ప్రజలకు ప్రభుత్వం రేషన్ బియ్యం, ఇతర ఆహార ధాన్యాలు ఇస్తున్నారంటే దేశంలో 67శాతం పేదలున్నట్లే కదా! దీని ప్రకారం దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమైందని నీతి ఆయోగ్ ఛైర్మన్ చేసిన ప్రకటనను ఎలా చూడాలి? ఒకే సమయంలో ఒకే ప్రభుత్వానికి చెందిన ఇద్దరు బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తులు దేశంలో పేదరిక కొలమానానికి సంబంధించిన విషయంపై చేసిన భిన్నమైన ప్రకటనలపై అప్పట్లో పార్లమెంటులో చర్చ జరిగి ఉండాలి. కానీ జరగలేదు. పేద ప్రజలకు సంబంధించిన పేదరికం అనే ఈ విషయందేశాన్ని పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్యగా గౌరవ పార్లమెంటు సభ్యులకు కనిపించకపోవడం బాధాకరం. గత పది సంవత్సరాల్లో 25 కోట్లమంది దేశంలో పేదరికం నుంచి బయట పడినట్లు స్వయంగా ప్రధాని నరేంద్రమోడీ పార్లమెంటులో



వెల్లడించారు. అదేవిధంగా కేవలం నలభై రోజుల వ్యవధిలో సుమారు 28కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందినట్లు కొద్ది రోజుల క్రితం నీతి ఆయోగ్ తెలియచేసింది. ప్రభుత్వ పెద్దలు చేస్తున్న విభిన్న ప్రకటనలను క్షుణ్ణంగా పరిశీలిస్తే పేదరికంపై వెలువడుతున్న అధికారిక గణాంకాలన్నీ తప్పులతడకగా తేటతెల్లం అవుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలన కొరకు ప్రత్యేకంగా ఏమి చేశాయని పేదరికం తగ్గుతుంది? దశాబ్దాకాలం క్రితంతో పోలిస్తే ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరలు రెట్టింపు అయ్యాయి. ఫలితంగా రవాణా సౌకర్యాల ఛార్జీలు అమాంతం పెరిగాయి. గ్యాస్ ధరలు, నిత్యావసర సరుకుల ధరలు మూడింతలు పెరగడం గమనార్హం. పేద ప్రజలకు అత్యంత అవశ్యకాలైన ప్రభుత్వ విద్య, వైద్యవ్యవస్థలు రెండూ కార్పొరేట్ శక్తుల కబంధహస్తాలలో చిక్కుకొని పేదలకు అందని ద్రాక్షపండుగా మారాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత దిగజారాయి. దీంతో నిరుద్యోగ సమస్య రూపుమాపలేని స్థాయికి పెరిగిపోయింది. ఈ విధమైన అనేక కారణాల దృష్ట్యా పేదప్రజల జీవన ప్రమాణాలు దేశవ్యాప్తంగా మరింత దిగజారాయనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే దేశంలో పేదరికం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యిందని చెప్తున్న ప్రభుత్వ పెద్దల మాటలలో ఎంతవరకు విశ్వసనీయత ఉందో సులభంగా అర్థం చేసుకోవచ్చు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి 77వసంతాలు పూర్తికావస్తున్నా ఇంకా దేశంలో పేదరిక నిర్మూలన గురించి చర్చ జరుగుతూ ఉండడం పాలకులు తలదించుకోవాల్సిన అంశం. దీనిని విస్మరించి ప్రస్తుత పాలకులు పేదరికం గురించి అవాస్తవ గణాంకాలు తెలియచేస్తూ ఉండడం శోచనీయం. దేశవ్యాప్తంగా పేదరిక నిర్మూలన గణనీయంగా తగ్గిందని గొప్పగా చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనకు అనుసరిస్తున్న వ్యూహం ఏమిటి? ప్రభుత్వాల వద్ద ఉన్న ప్రణాళిక ఏమిటి? అనేది ఎవరికీ తెలియదు. కేవలం వివిధ రకాల సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు నగదు ఇచ్చినంత మాత్రాన పేదల జీవితాలలో ఎటువంటి మార్పు రాదు. అదే విధంగా పేదల జీవన ప్రమాణాలు పెరిగే అవకాశం ఏమాత్రం ఉండదు. వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వాలు ఇచ్చే నగదు వలన పేద ప్రజలకు తాత్కాలిక ఉపశమనం మాత్రమే లభిస్తుందని కచ్చితంగా చెప్పవచ్చు. పేదలకు పాలకులు చిత్తశుద్ధితో శాశ్వత ప్రయోజనాలు కల్పించినప్పుడు మాత్రమే వారి జీవన ప్రమాణాలు పెరిగి దేశంలో ఉన్న పేదరికం క్షేత్రస్థాయిలో వాస్తవికంగా తగ్గుతుందనడంలో ఎటువంటి సందేహంలేదు. ఇది జరగాలంటే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల వద్ద పేదరిక నిర్మూలనకు అవసరమైన నిర్దిష్ట ప్రణాళికలు ఉండాలి. దీనికి ఉభయ పార్లమెంటు సభల్లో దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలోని శాసనసభల్లో విస్తృతంగా చర్చ జరగాలి. అది జరిగినప్పుడే దేశవ్యాప్తంగా రాష్ట్రాల వారీగా నిజంగా పేదరికం ఎంత ఉందో బయటపడ్తుంది. అదే విధంగా ఏమి చేస్తే దేశంలో ఉన్న నిజమైన పేదరికాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చో పాలకులకు స్పష్టంగా అర్థమవుతుంది. దానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకునే అవకాశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పాలకులకు ఏర్పడుతుంది.

# గణతంత్ర రాజ్యంలో కులగణనకు ఇంకెన్నాళ్లు!



సాదం వెంకట్
సీనియర్ జర్నలిస్టు

రెండుదెల్ల నాలుగు అనేదిఎంత నిజమో ఈ దేశంలో బిసిలు 60 శాతం దాకా ఉన్నారనేది అంతే నిజం. నోరులేని మూగజీవులు బిసిలు. సకల రంగాలలో వారికి జరుగుతున్న అన్యాయం ఏమిటో సరిగా చెప్పుకోలేని సాంఘిక వెనుకబాటుతనంలో ఉన్న రాజకీయ అనాధలు బిసిలు. వారి సామాజిక, ఆర్థిక వెనుకబాటు తనాన్ని ఆసరాగా చేసుకొని ఏడున్నర దశాబ్దాలుగా వంచనకు సామాజిక, ఆర్థిక, రాజకీయ దోపిడీకి గురిచేస్తున్నారు. ఈ అవమానాలకు అసమానతలకు గురవుతున్న బిసిలు ఎందుకు ఐక్యం కాలేపోతున్నారు. సంఖ్య ఎక్కువగా ఉండి సంపద తక్కువగా ఉండడం ప్రధాన కారణం. పాలక కులాల సంఖ్య అతి తక్కువగా ఉండి, సంపద ఎక్కువ కలిగి ఐక్యంగా ఉండటం. పాలక కులాలకు సంపద ఎక్కడినుంచి వచ్చింది అంటే? నిజాం నవాబు వంటి అతి సంపన్నులుగా ఉన్న వారిదగ్గర, తాపెదార్లుగా, జాగీర్దారులుగా, పెత్తందార్లుగా ఉన్నారు. నిజాం నవాబు లాంటి రాజుల శకం అంతం కావడంతో భూమి అస్సలుదారుల కాలంలో జాగీర్దారులు జమిందారులు తమ పేర్లు రాసుకుని కోట్లకు అధిపతులయ్యారు. అప్పటికే స్వాతంత్ర్యం వచ్చింది. రూమి టోపీ తీసి ఖద్దరు ధరించి కాంగ్రెస్‌లో చేరి గెలుపు గుర్రాలుగా మారి దశాబ్దాలుగా రాజకీయంగా శాసిస్తున్నారు. పాలక కులాలకు, బిసిలకు రాజకీయపోటీ వికలాంగులకు సకలాంగులకు పోటీగా మారింది. వీటికి అతీతంగా మార్పు రావాలంటే కుల ఆధారిత లెక్కపత్రం తేల్చాల్సిందే. ఎన్నికల్లో వందలాది కోట్లు పాలకకులాలు విచ్చలవిడిగా ఖర్చుపెట్టడం, బిసిలలో ఉన్నసామాజిక, రాజకీయ వెనుకబాటుతనం, నీటి మీద రాత లాంటి బిసిఉద్యమాలు, చిత్తశుద్ధిలేని పాలకులు కూడా కారణాలు. ఇటీవల కాలంలో చదువుకోవటం వల్ల గుణాత్మక మార్పు, కాలానుగుణంగా పరిణాత్మక మార్పులు వస్తున్నాయి. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో బిసి జనాభా లెక్కలు చేయమన్న బిజెపికి బిసిలు చుక్కలు చూపించారు. అందుకని ఈ పరిణాత్మక గుణాత్మక మార్పులు గుర్తించి తెలంగాణ, ఎపి, సహా భారతదేశవ్యాప్తంగా పక్కాగా కుల ఆధారిత లెక్కలు తీయాలి. సమాజంలో సగానికిపైగా ఉండి అవమానాల్లో అవకాశాలలో మగ్గిపోతున్న బిసిలకు లెక్కలు కావాలి. సకల రంగాలలో అసమాన పంపిణీని సమానం చేసేందుకు బిసిలు ముక్తకంఠంతో లెక్కలు అడుగుతున్నారు. ఈదేశంలో చెట్లకు పుట్టలకు లెక్కలున్నాయి. సమాజంలో ప్రాణం ఉన్న మనుషులకు ఎందుకు లెక్కలు తీయరు. ఆకాశం నివాసయోగ్యంగా మారుతున్న నేడుభూమి మీద మనుషుల లెక్కల కోసం మల్లగుల్లాలెందుకు? ఈ లెక్కలతోనే అభివృద్ధిని, శాస్త్రీయంగా సామాజిక గ్రూప్స్ వారీగా పాలకులు బడ్జెట్ కేటాయింపులకు వీలుంటుంది. తద్వారా దేశప్రజలు అభివృద్ధి చెందుతారు. గత ప్రభుత్వం రకరకాల కారణాలతో కేవలం పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 17–18 శాతానికే పరిమితం చేసిబిసిలకు అన్యాయం చేసింది. రాహుల్ గాంధీ కామారెడ్డి బిసి డిక్లరేషన్‌లో బిసిలకు 42శాతం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించడంతో దేశవ్యాప్తంగా చర్చ అయింది. ఇండియా కూటమిలో కూడా ఎలక్షన్ ఎజెండగా మారింది. రేవంత్‌రెడ్డి కూడా జనగణ చేస్తామని హామీఇచ్చి సందిగ్ధంలో ఉన్నట్లు తెలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గమనించాల్సింది ఏమిటంటే సోషల్ మీడియా తదితర సాంకేతిక మార్పులతో కాలనుగుణంగా బిసిలు ఇటీవల చైతన్యమయ్యారు. చదువుతో గుణాత్మక మార్పులువచ్చాయి. ఈ రెండు రకాల చైతన్యంతో బిసిలున్నారు. దీన్ని గమనించి అయినా ముఖ్యమంత్రి బిసి లెక్కలకు శ్రీకారంచుట్టి ఈ మార్పులకు అనుగుణంగానైనా పాలించాల్సిన అవసరం ఉంది. బిసి కమిషన్ మధ్యంతర ఉత్తర్వులతో మమ అనిపించొద్దు. ఇంటింటి సర్వేతో అన్నికులాల లెక్కలు తీయాలి. కులసంఘాలన్నీ బిసి కుల మేధావులతో సమగ్రంగా చర్చించాలి. కొన్నిరకాల మీటింగులకు విద్యార్థులను వాడుతున్నారు. వారిని అలా కాకుండా కులగణనకు ఉపయోగించుకోవచ్చు. టిక్‌లు కొట్టే కాలమ్స్ ఉంటాయి తేలికగా చేయవచ్చు. అన్నిరకాల ఉద్యోగులతో తప్పులకు తావులేకుండా కుల ఆధారిత లెక్కలు తీయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిసి లెక్కలను ఎన్నికలు సమిపించగానే తప్పుల తడక అని ప్రచారం చేసి కేంద్రం తప్పించుకుంది. ఇప్పుడు రాష్ట్రప్రభుత్వం చేయాలనుకుంటున్నా విమర్శలకు, తప్పులకు తావులేకుండాచేయాలి.

# ఎమర్జెన్సీ లాంటిదే మావోల నియంతృత్వం!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి యాభై యేళ్లయింది. ప్రజాస్వామ్యాన్ని కాలరాసి అత్యయిక పరిస్థితిని విధించడంతో అదొక చీకటి అధ్యాయంగా భారత చరిత్రలో నిలిచిపోయింది. పౌరుల ప్రాథమిక హక్కులు కాలరాయడంతో నాటి ప్రధాని ఇందిరాగాంధీని ఓ నియంతగా అభివర్ణించారు. దాదాపు 21 నెలలపాటు (25 జూన్, 1975 నుంచి 21 మార్చి 1977) వరకు కొనసాగిన ఈ చీకటి అధ్యాయం అనేకానేక కొత్త రాజకీయ దుష్టశక్తులు పోరాడేందుకు ఇంధనమయింది. అత్యవసర పరిస్థితి ప్రభావాన్ని తులనాత్మకంగా పరిశీలిస్తే దక్షిణాదికన్నా ఉత్తరాదిలో ఎక్కువ కనిపించింది. దానికి కారణం లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ ఆరోజుల్లో ప్రారంభించిన సంపూర్ణ విప్లవం (టోటల్ రెవల్యూషన్) నిజంగా దేశాన్ని కుదిపేసింది. గుజరాత్ విద్యార్థులు, బీహార్ యువకులు అగ్నికణికల్లా మండుతూ సరికొత్త దిశగా దేశాన్ని తీసుకెళ్లేందుకు చేసిన ప్రయత్నాన్ని అధికారంలో ఉన్న ఇందిరాగాంధీ ఉక్కుపాదంతో అణచివేసేందుకు నిశ్చయించి ఎమర్జెన్సీని ప్రకటించడంతో అరెస్టులు, వేధింపులు, కర్కశత్వం, జైళ్లు పెద్దఎత్తున నోళ్లు తెరుచుకోవడం, పోలీసుల దాష్టీకం కనివినీ ఎరుగని రీతిలోకొనసాగింది. దేశ రాజధాని ఢిల్లీలో ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్ గాంధీ అరాచకత్వం, నియంతృత్వ వైఖరి శృతిమించింది. హేమాహేమీలైన ప్రతిపక్ష నాయకులు జయప్రకాశ్ నారాయణ్, జార్జి ఫెర్నాండెజ్, మురార్జీ దేశాయ్, వాజ్‌పేయి, చరణ్‌సింగ్, రాజ్‌నారాయణ్ లాంటి ఎందరో నిర్బంధానికి గురయ్యారు. ప్రధాన రాజకీయ స్రవంతిలోని పార్టీలన్నింటిపై ఎమర్జెన్సీ ప్రభావం తీవ్రంగా పడింది. ఢిల్లీ కేంద్రంగా అణచివేత కొనసాగడంతో ఉత్తరాదిలోనే దాని దుష్ప్రభావాలు ఎక్కువగా కనిపించాయి. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి దుష్ప్రభావాలు చాలా తక్కువనే చెప్పాలి. కానీ కాంగ్రెస్ వ్యతిరేక శక్తులు ముఖ్యంగా వామపక్ష తీవ్రవాద భావాలు గల సంఘాలు, పార్టీలు బాహాటంగా నిరసనలు, ప్రదర్శనలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించి ఖండించేందుకు, తూర్పారపట్టేందుకు అవకాశం లేదు. గనుక అజ్ఞాతంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పనిచేశాయి. అందులో భాగంగా తమ ఉనికిని స్థిరపరచుకోవడానికి ప్రణాళికలు రచించాయి. అప్పటికే దేశవ్యాప్తంగా సంపూర్ణ విప్లవ ఉద్యమ ప్రభావం బలంగా ఉండటం, విద్యార్థులు, యువత, మేధావులు తెలుగునేలపై కెరటంలా లేచిన సందర్భం ఉండటంతోపాటు దశాబ్దాలుగా వారు పక్షభావజాల వ్యాప్తి కూడా సజీవంగా ఉండటంతో కొత్తతరం పిడికిలి బిగించి గళం విప్పి తిరుగుబాటు తత్వానికి జై కొట్టడానికి సంసిద్ధంగా ఉంది. దీన్ని నక్సల్స్ గ్రూపులు పసిగట్టి అలాంటి శక్తులను ఆర్గనైజ్ చేయడానికి సర్వశక్తులను కేంద్రీకరించాయి. అప్పటికి నక్సల్ బరిలో సాయుధ తిరుగుబాటు అణచివేతకు గురైంది. ఆ వెనువెంటనే శ్రీకాకుళంలో బయల్దేరిన గిరిజన తిరుగుబాటును కాంగ్రెస్ ప్రభుత్వం ఉక్కుపాదంతో తొక్కివేసింది. ఆ రెండు చోట్ల పోరాటం ఉద్యమం పూర్తిగా మసకబారడంతో కొత్త ప్రాంతాలకు ఆ దివిటీని తీసుకెళ్లాలన్న ఆలోచనతో, లక్ష్యంతో ఉన్న వామ



పక్ష తీవ్రవాద భావాలు గల గ్రూపులు ఎమర్జెన్సీ సమయంలో అజ్ఞాతంగా ఉంటూ విశేషంగా కృషి చేశాయి. ముఖ్యంగా మార్క్సిస్టు పార్టీ నుంచి వెలుపలికొచ్చిన తరిమెల నాగిరెడ్డిగ్రూపు, నక్సల్‌బరి ఉద్యమానికి నాయకత్వం వహించిన చారు మజుందార్ మార్గాన్ని విశ్వసించిన మరికొంత మంది, అలాగే శ్రీకాకుళం ఉద్యమ వైఫల్యం నుంచి పాఠాలు నేర్చుకుని కొత్త పద్ధతిలో పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని భావించిన వారిలో చంద్రపుల్లారెడ్డి, కొండపల్లి సీతారామయ్య గ్రూపులు ముఖ్యమైనవి. అలా నాగిరెడ్డి, పుల్లారెడ్డి, కెఎస్ గ్రూపులు క్రియాశీలకంగా విద్యార్థి, యువజన, కార్మిక మేధావి వర్గాల్లో చైతన్యాన్ని రాజేశాయి. అప్పటికే విశాఖలో విరసం ఏర్పడింది. అనంతరం హైదరాబాద్‌లో జననాట్య మండలి సాంస్కృతిక సంస్థ ఆవిర్భవించింది. ఈ రెండింటితోపాటు పౌరహక్కుల సంఘం అత్యంత క్రియాశీలక పాత్రను పోషించింది. పౌరహక్కులను కాపాడేందుకుగాను న్యాయవాదులు ముందుకొచ్చారు. వారికి నైతిక మద్దతుగా కొందరు జర్నలిస్టులు, ప్రొఫెసర్లు, సామాజిక న్యాయం జరగాలని అభిలషించే మేధావులు నిలిచారు. వివిధ విశ్వవిద్యాలయాల్లోని అధ్యాపకులు, విద్యార్థులు చాలా మంది పై సంస్థల్లో ఏదో ఒక దానితో మమేకం కావడం వల్ల ఆయా గ్రూపు విప్లవ భావజాలం క్రమంగా విస్తృతమవసాగింది. అయితే కాలక్రమంలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా చైనాలో మావోమరణం పలచబడింది. తరువాత కమ్యూనిజం కాన్సెప్ట్ మారింది. 1980లో అప్పటి చైనా నాయకుడు డెంగ్ జియావోపింగ్ ప్రవేశపెట్టిన సంస్కరణలను, ఆర్థిక ఎదుగుదలకు ఇచ్చిన ప్రాధాన్యతను ఉమ్మడి ఎపిలోని విప్లవ గ్రూపులు పసిగట్టలేకపోయాయి. మావోబోధనలు ఇంకా ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్నాయన్న భ్రమలో ఉండటం వల్ల వాస్తవ స్థితిని, ప్రపంచగతిని పసిగట్టడంలో విఫలమయ్యాయి. వాస్తవానికి అత్యయిక పరిస్థితిలోని నియంతృత్వ ధోరణికి వ్యతిరేకంగా గళమెత్తి, పిడికిలి బిగించినవారు చివరకు కమ్యూనిస్టు నియంతృత్వానికి జై కొట్టడం, అది మినహా మానవాళికి సంక్షేమం లేదు. సమసమాజం కేవలం కమ్యూనిజం నియంతృత్వ మూల సూత్రాల ద్వారానే సాధ్యమని దండకారణ్యంలోకి మకాం మార్చి తరువాత మావోయిస్టులుగా మారి దశాబ్దాలుగా నియంతృత్వ విధానాల అమలుకై అమాయకులను బలితీసుకుంటున్న వైనం నిత్యం కనిపిస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్ టేకల్ గూడెం సమీప అడవుల్లో సిఆర్‌పిఎఫ్ క్యాంప్ సమీపాన ఆధునిక మందుపాతర పేల్చి ఇద్దరు కోబ్రాజవాన్లను పొట్టనపెట్టుకున్నారు. ఈ క్రమంలో ఎందరో ఆదివాసీలను ఇన్‌ఫార్మర్లపేర హతమార్చారు. ఒకదశలో ఆదివాసీ గూడాలలోని పాఠశాల భవనాలను, వంతెనలను పేల్చేశారు. దండకారణ్యంలో తమ జనతన సర్కారే కొనసాగుతోందంటూ భద్రతా బలగాలను రానీయకుండా మెరుపుదాడులు చేసి, మందుపాతరలు పేల్చి పెద్ద సంఖ్యలో భద్రతా బలగాలను హతమార్చిన సంగతి విదితమే. భూస్వామ్య, సామ్రాజ్యవాద నియంతృత్వాన్ని తుదముట్టించాలని బయల్దేరిన నక్సల్స్ ఎమర్జెన్సీని తూర్పారపట్టి, అందుకు వ్యతిరేకంగా అజ్ఞాతంగానైనా ఉద్యమించి చివరకు కమ్యూనిస్టు నియంతృత్వం నెలకొల్పుతామని, అందుకు ఎత్తిన తుపాకి దించబోమని, తుపాకి బరువైతే భుజం మార్చుకుంటాం తప్ప కిందపెట్టమని ప్రతిజ్ఞ చేస్తే ప్రజాస్వామ్య యుగంలో అదెంత అప్రాసంగికమో, తెలియకపోతే ఎలా మిత్రమా? ఇటీవల దొంగనోట్ల ముద్రణ, చలామణిలో మావోయిస్టులు ఆరితేరారని వార్తలు వెలువడిన నేపథ్యంలో మావోయిస్టుల నియంతృత్వపోకడలు ఎంత దిగజారుడు తనానికి నిదర్శనమో తేటతెల్లమవుతోంది. వారిదెంత డొల్లవాదనో బట్టబయలయింది. ఎమర్జెన్సీని వ్యతిరేకించినట్టుగానే మావోల నియంతృత్వాన్ని అందరూ ఎండగట్టాల్సిన సమయమిది.

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

july 4MN 5 PG -BZZZZ.qxd:july 4MN 5 PG -BZZZZ.qxd 01/01/01 8:41 AM Page 1



## పోలంపల్లి ప్రాజెక్టుపై సిఎంకు నేతల వినతి

వత్సవాయి, జులై 3, ప్రభాతవార్త: పోలంపల్లి గ్రామ పరిధిలో సాగునీరు సరఫరా నిమిత్తం మునేరు పై సుమారు 100 సంవత్సరాలు క్రితం నిర్వహించబడిన పోలంపల్లి డ్యాం మరమ్మత్తుల నిమిత్తం నిధులు మంజూరు కొరకు ఈరోజు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీశ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాజీ ఎమ్మెల్సీ టీ.డీ జనార్ధన్ తో కలిసి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కు వినతి పత్రం అందజేసి మునేరు డ్యాం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టుటకు నిధులు మంజూరు చేసి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు చేయడం జరిగింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టు విషయమై జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య తెలంగాణ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కుని కలిసి ఈ సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఖమ్మం జిల్లా పెదమండవ గ్రామంలోని రైతులతో మాట్లాడారు. కాగా శ్రీరామ్ తాతయ్య ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజనను కలిసి ఈ విషయమై ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడించడం జరిగింది. ఈనెల ఆరవ తేదీన ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలుసుకుంటున్న నేపథ్యంలో పోలంపల్లి ప్రాజెక్టు సమస్యను పరిష్కరించవలసిందిగా కోరారు. ఏది ఏమైనా పోలంపల్లి ప్రాజెక్టు పూర్తి చేసే విషయమై జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ తాతయ్య చూపుతున్న చొరవపట్ల ఆయకట్టు రైతాంగం తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలి. ఎమ్మెల్యే తంగిరాలసౌమ్య

నందిగామ , జులై 3, ప్రభాతవార్త: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పేద విద్యార్థులు ఉన్నతమైన స్థానాలు అధిరోహిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ, తిరువూరు డివిజన్ స్థాయి అన్ ఎయిడెడ్ ప్రైవేట్ యాజమాన్యముల ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశం నందిగామ ఓసీ క్లబ్ నందు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన నందిగామ ఎమ్మెల్యే. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కొత్త ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా మంచి ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. త్వరలో మరోసారి విద్యాశాఖ అధికారులు, పాఠశాలల కరస్పాండెంట్లతో కలిసి సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసుకుందాం అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సౌమ్యను ఎంఈఓ లతో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శాలువాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నందిగామ తిరువూరు డివిజన్ల ఎంఈఓ లు పాఠశాలల కరస్పాండెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఎత్తిపోతల పథకం 2 నూతన కమిటీ ఎన్నిక

నందిగామ , జులై 3, ప్రభాతవార్త: నందిగామ మండలంలో కొణమాత్మకూరు జొన్నలగడ్డ ఇల్లూరు రామిరెడ్డి పల్లి ఎత్తిపోతల పథకం 2 మన్నేపల్లి వినయ్ తాళ్లూరు భాస్కరరావు ఆధ్వర్యంలో నూతన కమిటీ సమావేశం బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ నూతన కమిటీ అధ్యక్షుడిగా వేజెండ్ల అప్పారావు ఉపాధ్యక్షుడిగా అక్కిశెట్టి మల్లేశ్వరరావు కార్యదర్శిగా లగడపాటి కృష్ణమూర్తి నీ నియమించడం జరిగింది సంఘ సభ్యులుగా ఆరుగురు నియమించడం జరిగినది. దుగ్గిరాల అనంత చంద్రశేఖరరావు అంగడాల రామకృష్ణ లగడపాటి నాగేశ్వరరావు లను సంఘ సభ్యులుగా నియమించడం జరిగినది. ఈ కర్యాక్రమంలో మన్నేపల్లి వినయ్ తాళ్లూరు భాస్కరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఈ స్కీమును నడపడానికి కృషిచేసిన గ్రామ పెద్దలకు గ్రామ నాయకులకు ధన్యవాదములు తెలియజేశారు. అదేవిదంగా చంద్రబాబు గవర్నమెంట్ ద్వారా స్కీంకు మరమ్మత్తులు చేయించడానికి కమిటీ సభ్యులతో గ్రామ నాయకులతో కలిసి ముందుకు వెళ్తామని తెలియజేశారు.



## కౌలు రైతు చట్టాలను అమలు చేయాలి

నందిగామ, జులై 3, ప్రభాతవార్త: 2019 సిసిఆర్సి చట్టవసవరణ చేసి 2011 కౌలు రైతుల చట్టాన్ని అమలు చేసి కౌలు రైతులు అందరికీ కార్డులు మంజూరు చేయాలి కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ విన్నపము. ఈరోజు సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ విన్నపము. ఈరోజు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కౌలు రైతుల సమస్యలపై నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యకి వినతిపత్రం అందజేశారు. కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు కోరారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2011 భూ అధీకృత కౌలు రైతు చట్టంలో మార్పు చేసి భూమి యజమాని అనుమతి తప్పనిసరి చేయడంతో అనేకమంది కౌలు రైతులు కౌలు కార్డులు రాక ఇబ్బందులు ఎదుర్కొని వ్యవసాయ సాగు చేయటం జరిగింది అని అన్నారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కౌలు రైతుల సంరక్షణ కోసం 2011లో ఏర్పాటు చేయబడిన భూ ఆధీకృత చట్టంద్వారా భూమి యజమాని తో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, అదేవిధంగా బ్యాంకులు ద్వారా ఋణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ తప్పనిసరిగా కౌలు రైతుల సమస్యలను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎర్రా శ్రీనివాసరావు కౌలు రైతు సంఘం నాయకులు కర్రి వెంకటేశ్వరరావు కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ ప్లాస్టిక్‌బ్యాగ్ ఫ్రీ డే



నందిగామ, జులై 3, ప్రభాతవార్త: అంతర్జాతీయ ప్లాస్టిక్ బాగ్ ఫ్రీడే సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి నందిగామ వారి ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్‌లో ఎటువంటి హాని కలిగించని జ్యూట్ బ్యాగ్‌తో పాటు క్లాత్ సంచులు కూడా ఉచితంగా బుధవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా క్లాత్ బ్యాగ్‌లు వాడాలని పర్యావరణ పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతని ప్రతి ఒక్కరూ గుర్తించి నిత్యం ఉపయోగించే క్యారీ బ్యాగ్ వల్ల పర్యావరణానికి పెను విఘాతం కలిగించే క్యారీ బ్యాగులను వెంటనే విడనాలని ప్రజలకు తెలియజేశారు. పర్యావరణానికి హానిక కలిగించని సంచులను ఈ కార్యక్రమంలో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతుబజార్ ఈవో ఎస్.రవి కుమార్ మరియు స్టాఫ్ రిటైర్డ కె.వి.ఆర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తుర్లపాటి కోటేశ్వరరావు ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం ఇమ్యూనిటీ సెక్రటరీ యోగింద్ర సింధియా శానిటేషన్ సెక్రటరీలు జ్యోతి మానస పాల్గొన్నారు.

## హజరత్ బడే మియా దర్గాలో మొక్కులు తీర్చుకున్న టీడీపీ శ్రేణులు

చందర్లపాడు, జులై 3, ప్రభాతవార్త: ఎన్ డి ఏ కూటమి అభ్యర్థుల విజయాన్ని పురస్కరించుకుని చందర్లపాడు మండల పరిధిలోనున్న తొర్లపాడు టిడిపి నేతలు బుధవారం మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నందిగామ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తంగిరాల సౌమ్య విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని శివనాథ్ అత్యధిక మెజారిటీతో గెలిచి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పరచిన సందర్భంగా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండల పరిధిలో తుర్లపాడు గ్రామ టిడిపి నేత పొల్లా శ్రీనివాసరావు మొక్కులు చెల్లించుకున్నారు. తుర్లపాడు హాజరత్ బడే మియా దర్గాలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ నేతలు పాల్గొన్నారు.



## కౌలు రైతులు అందరికీ కార్డులు మంజూరు చేయాలి



వీరులపాడు , జులై 3, ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్ కౌలు రైతులసంఘం వీరులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కౌలు రైతులతో సంతకాల సేకరణ కార్యక్రమం రైతు సంఘం మండల కార్యదర్శి కోడూరు పిచ్చేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు మాట్లాడుతూ కౌలు రైతులకు భూ యజమాని అంగీకారంతో సంబంధం లేకుండా నేరుగా భూమి సాగు చేస్తున్న కౌలకు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతులు కోరారు. బ్యాంకులు ద్వారా ఋణాలు మంజూరు చేసి కౌలు రైతులను ఆదుకోవాలని అని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు కు వినతి పత్రం అందజేసేందుకు రైతులతో సంతకాలు చేయించారు ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం వీరులపాడు మండల కార్యదర్శి చాట్ల రవి ప్రభాకర్, పుల్లయ్య, వెంకటేశ్వరరావు తదితర కౌలు రైతులు పాల్గొన్నారు.

# అమరావతి వార్త



# 'ప్రజాదర్బార్'కు వినతుల వెల్లువ

# బాధితులకు అండగా ఉంటానంటూ భరోసా

### -సమస్యల పరిష్కారానికి మంత్రి లోకేష్ హామీ

గుంటూరు, జులై 3, ప్రభాతవార్త ప్రతినిధి: కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలుస్తానని మంత్రి నారా లోకేష్ హామీనిచ్చారు. మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ప్రజలు 'ప్రజాదర్బార్'కు తరలివచ్చి తమ సమస్యలను విన్నవిస్తున్నారు. ఉదయం నుంచే ఉండవల్లి నివాసం వద్ద వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిదులు బారులు తీరుతున్నారు. నేరుగా మంత్రి లోకేష్‌ను కలిసి తమ కష్టాలను ఏకరవు పెడుతున్నారు. ప్రతి ఒక్కరి



వద్ద విజ్ఞాపన పత్రాలుస్వీకరించి ఆయా సమస్యల పరిషానకరం కోసం కృషిచేస్తానని మంత్రి హామీనిచ్చారు. ఆయా సమస్యలను విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు.

**టిడ్కో ఇళ్ల రుణాన్ని మాఫీ చేయాలి:** దివ్యాంగులకు గత టిడిపి ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన టిడ్కో ఇళ్ల రుణాన్ని మాఫీ చేసి ఆదుకోవాలని గుంటూరుకు చెందిన ఆశయ సాధన దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు.

**రైతు కూలీ పెన్షన్ పునరుద్ధరించాలి:** తన కుమార్తెకు పూర్తిస్థాయి అంగవైక్యం ఉందని, ఆవిధంగా దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరికి చెందిన షేక్ బానుబి, దివ్యాంగ పెన్షన్ కోసం సులకపేటకు చెందిన ఆంజనేయులు లోకేష్‌ను కోరారు. ఎలాంటి ఆధారం లేని తనకు వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని తాడేపల్లికి చెందిన డి.పెద్దిరాజు కోరారు. విద్యుత్‌బిల్లు నెపంతో తొలగించిన తన దివ్యాంగ పెన్షన్‌ను పునరుద్ధరించాలని ఆత్మకూరుకు చెందిన ఆర్ .హేమలత కోరారు.

## నేటి బంద్‌కు సహకరించండి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 3,ప్రభాతవార్త : వర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో గురువారం జరిగే బంద్‌కు సహకరించాలని ఎస్ఎఫ్ఐ అధికార ప్రతినిధి నవిత పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ అధ్యక్షులు పాలం నాసరయ్య మాట్లాడుతూ దేశంలో పేపర్ లీకేజీలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని విద్యార్థులు రాత్రింబవళ్ళు కష్టపడి యూజిసి నెట్ మరియు నీట్ పరీక్షలకు హాజరై ఇంటికి వచ్చే సరికి పేపర్ లీకేజీ ప్రకటన చూసిన విద్యార్థులు నిరాశకు గురయ్యారు. వాటిపై పార్లమెంట్‌లో ప్రశ్నించగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటన విడుదల చేయకపోవడంపై విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. పేపర్ లీకేజీలపై రేపు జరగబోయే బంద్‌ను జయప్రదం చేయాలని విద్యార్థులను కోరారు. జనసంఘ్ విద్యార్థి విభాగం వెంకయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు డి.బాల, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యుడు డాక్టర్ పిపివావా తో భేటీ



గుంటూరు నగరపాలక సంస్థ, జూలై 3, ప్రభాతవార్త : గురువారం మధ్యాహ్నం 12గంటలకు జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్లు, కౌన్సిళ్ళు, మున్సిపాలిటీల కమీషనర్లు, సీఈఓలు మరియు ఇతర సంబంధిత అధికారులతో స్థానిక శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సఫాయి కార్మికుల సంక్షేమ సమీక్షా సమావేశం కోసం గుంటూరు నగరానికి వచ్చిన జాతీయ సఫాయి కర్మచారి కమీషన్ మెంబర్ డాక్టర్ పి.పి.వావా ని బుధవారం ఐటిసి వెల్‌కం హోటల్లో గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి మర్యాదపూర్వకంగా కలిశారు...


## నాగేంద్రబాబుతో ఏఎన్‌యు ఉద్యోగుల భేటీ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై 3,ప్రభాతవార్త : వర్సిటీ అధ్యాపకులు,ఉద్యోగులు విద్యార్థి సంఘం నాయకులు బుధవారం జనసేన పార్టీ గౌరవాధ్యక్షులు కొణిదెల నాగేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు అఖండ మెజార్టీతో ఆంధ్రప్రదేశ్‌లో విజయాన్ని పొందిన జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు ఇతర నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగులకు ట్రేడ్ యూనియన్లను, అలాగే విద్యార్థి సంఘాలను ఏర్పాటుచేయాలని కోరారు. నాగేంద్రబాబు స్పందిస్తూ పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌తో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఉద్యోగులకు సమాధానమిచ్చారు. నాగేంద్రబాబును కలసిన వారిలో నాయకులు తోట వెంకటేష్, రావిశెట్టి ఆనంద్, టంకశాల సుధాకర్, విద్యార్థి సంఘ నాయకులు బి.జగదీష్ తదితరులు ఉన్నారు.



## సామాజిక మార్పునకు క్రైస్తవ విద్య

విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త : సామాజిక మార్పుకు క్రైస్తవ విద్య దోహదం చేస్తుందని సిటిజి యూనివర్సల్ బైబిల్ కాలేజ్ గౌరవ డైరెక్టర్ సాల్మన్ రాజు అన్నారు. బుధవారం విజయవాడలో జరిగిన క్రైస్ట్ టు గాస్పల్ మినిస్ట్రీస్ 24వ గ్రాడ్యుయేషన్ అండ్ ఆర్డినేషన్ కార్యక్రమంలో మినిస్ట్రీస్ ఆధ్వర్యంలోని కళాశాలల్లో క్రైస్తవ విద్యలో పాస్టర్లు 6, సిటిహెచ్, డిప్లమా 1, బిటిహెచ్ 8, ఎంటిహెచ్ 2, పిహెచ్‌డి 2 పూర్తిచేసిన వారికి పట్టాలందించిన అనంతరం మాట్లాడుతూ ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ మతపరమైన జీవితాల్లో మార్పు తీసుకురావడమే క్రైస్తవ విద్య లక్ష్యమని, ఆసక్తికలిగిన వారికి శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ సరోజ సాల్మన్, డా లంక విజయ కుమారి, ప్రిన్సిపల్స్ టి నాగభూషణం, నందూరి ఆదాము, సెక్రటరి సిహెచ్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ముందస్తు రిజర్వేషన్ ప్రారంభం

విజయవాడ, జూలై 3, ప్రభాతవార్త : శాంసంగ్ గెలాక్సీ జడ్ సిరీస్ ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లకు ముందస్తు రిజర్వేషన్ ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. శాంసంగ్ డాట్‌కామ్, శాంసంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్స్, అమేజాన్ డాట్‌ఇన్, ఫ్లిప్‌కార్ట్ లతో పాటు భారతదేశవ్యాప్తంగా ప్రముఖ రిటైల్ అవుట్‌లెట్లలో రెండువేలు చెల్లించి కస్టమర్లు రిజర్వ్ చేసుకున్న వారికి ఏడువేల విలువైన ప్రయోజనాలుంటాయన్నారు. జూలై 10న గ్లోబల్ ఈవెంట్లో గెలాక్సీ జడ్‌సిరీస్ స్మార్ట్‌ఫోన్లను విడుదల చేస్తామన్నారు.

## యార్డుకు 42వేలకు పైగా మిర్చిబస్తాల రాక



గుంటూరు, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి: గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 42,587 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి. వీటిలో 41,920 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి. ఇంకా 18,775 బస్తాల మిర్చి నిల్వఉంది. కామన్ వెరైటీ 334 రకం రూ.8,500 నుంచి 16,800వరకు, ఐదవ నంబర్ రకం రూ.10,000నుంచి 14,000 వరకు, 273 నంబర్ రకం రూ.15,000 నుంచి రూ.15,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 16,500 వరకు, తేజ రకం రూ.7,500నుంచి రూ.19,500వరకు, బాడిగ రూ.9,000 నుంచి 16,000వరకు, తాలురకం రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

## ఘనంగా బాబా తాజుద్దీన్ మహాత్ముల చాంద్‌కీ ఛబ్బీస్



ఎ కొండూరు, జూలై 3, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగపూర్ షరీఫ్ లో వేంచేసియున్న హుజూర్, హజరత్, సయ్యద్ తాజుల్ జౌలియా నాగపూర్ సర్కార్ మహాత్ముల చాంద్‌కె ఛబ్బీస్ షరీఫ్ ధార్మిక కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా ఎ. కొండూరు మండలం చీమలపాడు ఎ.ఎ.ఎం.టి.కె దర్బార్ బాబె-ఎ-బాగ్దాద్‌లో అలుపెరుగని అన్నదాత, నఖీబుల్ జౌలియా హజరత్, బాబా అతావుల్లా షరీఫ్ ఫాతాక్ ఖాదరీ బాగ్దాదీ బాబా (ర.అ) వారి దివ్య ఆశీస్సులతో, బాబా వారి ఆధ్యాత్మిక వారసుడు, పీఠాధిపతి, పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన బాబా వారి భక్తులతో పాటు భారతదేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు కులమతాలకతీతంగా పాల్గొని బాబా వారి మహ దివ్య సమాధిని సందర్శించి బాబా వారి ఆశీసులు పొందారు. ఈ సందర్భంగా కుల మతాలకతీతంగా దర్బార్ అండ్ దర్గాకు విచ్చేసిన భక్తులకు పీఠాధిపతి లంగర్ షరీఫ్ (మహాదివ్య అన్నసమారాధన) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాస్తు శాస్త్ర నిపుణులు, దైవజ్ఞ జాఫర్ సాదిక్, బాగ్దాది తాజ్ ఖాదర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్‌స్టేషన్‌లో లోఓల్టేజి సమస్య

ఎ కొండూరు, జూలై 3, ప్రభాతవార్త : ఎ. కొండూరు మండలం కంభంపాడు విద్యుత్‌సబ్‌స్టేషన్ పరిధిలోని చీమలపాడు సబ్‌స్టేషన్‌లో అధికారులు సరఫరా చేస్తున్న విద్యుత్‌తో దోబూచులాట, లోఓల్టేజి వల్ల తీవ్ర అసౌకర్యానికి ఇబ్బందులు పడుతున్నామని పలువురు వినియోగదారులు విమర్శించారు. ఈ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ అప్రకటిత కోత, లోఓల్టేజి సమస్యలపై ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ చేయరని, సమాధానం చెప్పరని, ఈ సబ్‌స్టేషన్‌లో పగలు, రాత్రి షిఫ్టులు వారీగా విధులు నిర్వహించే ఉద్యోగులు నిర్లక్ష్యంగ వ్యవహరిస్తూ వారి చిత్తానుసారంగా డ్యూటీలు చేస్తున్నారనిన వినియోగదారులు ఆరోపించారు. ఈసబ్‌స్టేషన్‌లో నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేవిధంగా, అలాగేసబ్‌స్టేషన్‌లో నిర్వహణ గుత్తేదార్‌పైచర్యలు తీసుకోవాలని తమ ఇబ్బందులు తొలగించాలని, సబ్‌స్టేషన్ నిర్వహణ , రాత్రి షిఫ్టల డ్యూటీ వ్యవహారంపై తగు చర్యలు తీసుకొని లోఓల్టేజి, సరఫరా దోబూచులాట లేకుండా నిరాటంకంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని వినియోగదారులు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

## కూటమి విజయంతో మొక్కులు తీర్చుకున్న పార్టీ శ్రేణులు

ఎ కొండూరు, జూలై 3, ప్రభాతవార్త : 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని, అలాగే విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), తిరువూరు ఎంఎల్ఎ గా కొలికపూడి శ్రీనివాసరావు లు విజయం సాధించాలని, తెలుగుదేశం జెండా ఎగరాలని కోరుతూ ఆ కలియుగ దైవం తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని, తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు), గోగులమూడి రామ్‌ప్రసాద్‌రెడ్డి (అడ్వకేట్), షేక్ మొహిద్దీన్, షేక్ జాన్ సైదా, మండల ఐ.టి.డి.పి అధ్యక్షుడు షేక్ యాసీన్ మొక్కుకున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు సిఎంగా, ఎంపిగా చిన్ని, ఎంఎల్ఎ శ్రీనివాసరావులు విజయం సాధించడంతో వీరు తమ మొక్కుబడులు తీర్చుకోటానికి వీరు కలియుగదైవం సన్నిధికి వెళ్ళారు.



## ఎంఆర్‌పిఎస్ కమిటీల నియామకం

పెదకాకాని, జులై. 3ప్రభాతవార్త: మండల పరిధిలోని నంబూరుగ్రామంలో గల ఎం.ఆర్.పి.ఎస్ కార్యలయంలో పలు మండల,గ్రామ కమిటిల నియమాకం కార్యక్రమంము బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా అధ్యక్షులు వేమూరి సుధీర్ మాదిగ, ఎం.ఎస్.పి జిల్లా అధ్యక్షులు కూచిపూడి సత్యం మాదిగ అధ్యక్షతన ఎంఆర్‌పిఎస్ మండల,గ్రామ కమిటీల నియ మాకం జరిగింది. పెదకా కాని మండల ఇంచార్జ్‌గా నంబూరు శాంతరాజు మాదిగ, నంబూరు గ్రామఅధ్యక్షులుగా రేపూడి రత్నకిషోర్ మాదిగ, గ్రామప్రతినిధిగా నంబూరు సుదాకర్ మాదిగ, నియమించడం జరిగింది. ఎం.ఎస్.పి గ్రామ అధ్యక్షుడిగా నంబూరు వెంకయ్యమాదిగ, గ్రామ ప్రతినిధిగా రావినూతలదయాకర్ మాదిగ లను నియమించడం జరిగిందని తెలిపారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిఐటి కళాశాలలో పర్డ్యూ యూనివర్శిటీ ఎపిక్స్ కార్యక్రమం

పెదకాకాని, జులై. 3ప్రభాతవార్త: అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక పర్డ్యూ యూనివర్శిటీ నందు ప్రారంభించిన ఎపిక్స్ కార్యక్రమాన్ని వివిఐట ికళాశాలలో నిర్వహించారు. ఎపిక్స్ కార్యక్రమంలో భాగంగా పర్డ్యూయూనివర్శిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ డా. విలియమ్‌వోక్స్ వివిఐటి కళాశాలను సందర్శించి విద్యార్థులు ,అధ్యాపకులతో ఇంటరాక్షన్ నిర్వహించారు. ఈసందర్భంగా విలియమ్ వోక్స్ విద్యార్థులకు



ఎపిక్స్ కార్యక్రమం గురించి వివరించారు. సాంకేతిక వినియోగం ద్వారా ప్రపంచ సవాళ్ల అధిగమించేలా విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడం ఈకార్యక్రమం యొక్క ముఖ్యఉద్దేశం అని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపల్ డా.వై .మల్లికార్జునరెడ్డి, అకడమిక్ డీన్.డా.కె.గిరిబాబు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించండి: కేశన శంకరరావు

మంగళగిరి,జూలై 3,ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా బిసిసంక్షేమ శాఖ నిర్వహిస్తున్న హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు విజ్ఞప్తిచేశారు. స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్కూల్ స్థాయి నుండి కాలేజీ వరకు విద్యార్థులు మెస్ చార్జీలు సరిపోక,ప్రభుత్వం ఇస్తున్న మెస్ చార్జీల మెనుకు సరిపోక చాలా ఇబ్బంది పడుతున్నారని,నిర్వాహకులు కూడా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు లేకపోవడంతో నిర్వహించలేకపోతున్నారని ఆయన విన్నవించారు.గత టిడిపి హాయాంలో పెంచిన చార్జీలు సంతృప్తికరంగానే ఉన్నాయని,వైసీపీ ప్రభుత్వ హాయాంలో పెరిగిన నిత్యావసరాలకు అనుగుణంగా లేకపోగా,చాలా నామమాత్రమే పెంచారని ఆయన తెలిపారు.

## మాజీ మంత్రి కన్నాకు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పరామర్శ



మాచర్ల, జూలై 3 ప్రభాతవార్త: మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను బుధవారం మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. లక్ష్మీనారాయణ ఇటీవల భుజంకు శస్త్ర చికిత్స చేయించుకున్నారు. గుంటూరులోని లక్ష్మీనారాయణ గృహంలో ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కలిసి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## అదృశ్యమైన యువకుడు మృతి

మాచర్ల, జూలై 3 ప్రభాతవార్త: ఇంటి నుంచి కనిపించకుండా పోయిన యువకుడు కుడికాలువలో శవమై తేలాడు. పట్టణంలోని నెహ్రూనగర్ 2వ లైన్‌కు చెందిన గుండెబోయిన రామ్ శ్రవణ్ (21) సోమవారం రాత్రి నుంచి ఇంటి నుంచి కనిపించకుండాపోయాడు. అయితే బుధవారం మండలంలోని ముత్యాలంపాడు బుగ్గవాగు రిజర్వాయర్ వద్ద అతని మృతదేహం లభ్యమైంది. విషయం తెలుసుకున్న మాచర్ల పట్టణ పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విత్తన ఎంపికే కీలకం



రెంటచింతల, జూలై 3 ప్రభాతవార్త: పంటల సాగులో విత్తన ఎంపికే అత్యంత కీలకమని, ఇది పంటల దశ, దిశను మారుస్తుందని జిల్లా వ్యవసాయాధికారి మురళి అన్నారు. మేజర్ పంచాయతీ రెంటచింతలలోని వివిధ విత్తన ప్రాసెసింగ్ యూనిట్లను ఆయన బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి విత్తన ఎంపిక జరిగితేనే చీడపీడలతో పాటు అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. విత్తన ఎంపికలో జాగ్రత్తలు తీసుకొని మెళకువలు పాటించాలన్నారు. రెంటచింతల పరిసర ప్రాంతాల్లో మిర్చి అధికంగా సాగవుతుందని, రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. అలాగే వివిధ విత్తన దుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఏడీఏ రవికుమార్, ఏవో బ్రహ్మారెడ్డి, గాదె ఫ్రాన్సిస్‌రెడ్డి, నెమలి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఖాతాదారుల ముంగిటకే సేవలు: సీజీజీబీ మేనేజర్ అఖిలేష్



రెంటచింతల, జూలై 3 ప్రభాతవార్త: ఖాతాదారుల ముంగిటకే గ్రామీణ బ్యాంకులు సేవలను అందిస్తున్నాయని సీజీజీబీ మేనేజర్ అఖిలేష్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రుణాలను రైతులకు సత్వరమే అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 1500 మందికి వ్యవసాయ రుణాలు అందించినట్లు చెప్పారు. సీనియర్ సిటిజన్‌లకు డిపాజిట్‌లపై అధిక శాతం వడ్డీ అందిస్తామన్నారు. ఈ సమావేశంలో శ్రీనివాసరావు, హారిక, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిసారపై అవగాహన సదస్సు



కారంపూడి, జులై 3 ప్రభాతవార్త: అతిసారను వ్యాధిని అరికట్టేందుకు మండలంలోని చింతపల్లి గ్రామ సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ స్వచ్ఛభారత్ కె.సుబ్బారావులు పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలని, ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా కడిగి, ఉడకబెట్టి తినాలన్నారు. అదేవిధంగా క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాయక్, స్థానిక ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం



కారంపూడి, జులై 3 ప్రభాతవార్త: మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామ సమీపంలోని పెట్రోల్ బంకు వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. ఈ వ్యక్తి ఒప్పిచర్ల గ్రామంలో గత మూడు రోజులుగా సంచరించినట్లు స్థానికులు పేర్కొన్నారు. బుధవారం తెల్లవారుజామున వ్యక్తి మృతి చెంది ఉండటంతో గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శికి సమాచారం అందించారు. మృతదేహంపై నలుపురంగు ప్యాంటు, గోధుమరంగు చొక్కా ఉన్నట్లు పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు ఒప్పిచరన్ల పంచాయతీ కార్యదర్శి భూతేశ్వరరెడ్డిని సంప్రదించాలని ఆయన కోరారు.

## సర్పంచ్ పదవులకు రాజీనామా

కారంపూడి, జులై 3 ప్రభాతవార్త: ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచులు అయిదు సంవత్సరాలు పదవిలో కొనసాగుతారు. అధికారం ఉందని తమదే హవా అని శాసించే నేతలకు పదవి ఎక్కువకాలం ఉండదనేది నిజం. 2021లో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గ్రామాలలో రిజర్వేషన్ల ప్రకారం తమ పార్టీ నేతలను సర్పంచులుగా ఏకగ్రీవం చేశారు. సమస్యాత్మక గ్రామాల్లో ఇద్దరు, ముగ్గురు సర్పంచులగా కొనసాగే విధంగా చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు నామినేషన్లు వేసేందుకు వచ్చిన పోలీసులను అడ్డుపెట్టుకొని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకున్నారు. దీంతో మండలంలోని 15 గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్లలో ఆనందం వెల్లువెత్తింది. అయిదు సంవత్సరాలు అజ్ఞాతంగా ఉన్న పార్టీ నేతలకు ఒక్కసారిగా జనారణ్యంలోకి వచ్చినట్లు అయింది. సర్పంచ్‌ల పదవీకాలం మరో రెండు సంవత్సరాల కాలం ఉండటంతో తెలుగుదేశం ప్రభుత్వంలో వైఎస్సార్‌సీపీ పాలన ఏంటని పార్టీ నేతలు రాజీనామాలు చేయాలని, గ్రామాల్లోని సర్పంచులను ఆదేశించినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో సర్పంచులు అధికారం మాకొద్దు బాబోయ్ అంటూ తమ పదవులకు రాజీనామాలకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది. అయితే జిల్లా పంచాయతీ అధికారి వద్ద స్వయంగా సంతకాలతో రాజీనామా చేయాలని ఆదేశించడంతో గ్రామాల్లోని సర్పంచులు లేఖలు మాత్రమే ఇస్తున్నారు తప్ప కార్యాలయాలకు మాత్రం రావడం లేదు. ఒప్పిచర్ల, నరమాలపాడు, ఇనుపరాజుపల్లె, కారంపూడి, చింతపల్లి, ఉపసర్పంచులు తమ పదవులకు రాజీనామాలు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. నేడు అధికారంలోకి వచ్చారు, నాడు రాజీనామాలకు సిద్ధపడుతున్నారు. గ్రామాలలో రాజకీయం వేడెక్కుతుంది. కొందరు సర్పంచులు అధికారులకు కూడా అందుబాటులో లేనట్లు తెలుస్తుంది. ఏదిఏమైనా కొద్దిరోజుల్లో అధికార పార్టీ నేతలే సర్పంచులుగా గద్దెనెక్కే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## మండలాన్ని వెంటాడుతున్న టీచర్ల కరవు

### గురువులు లేని పాఠశాలలు, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక డీఎస్సీ ఇవ్వాలి

వెల్దుర్తి, జులై 3 ప్రభాతవార్త: యువతీ యువకులు ఉన్నత స్థాయికి చేరాలంటే ప్రధాన మార్గం విద్య.. బాల్యం నుండే విద్యాభ్యాసం పటిష్టంగా ఉంటే వారి జీవితం పూలబాటగా ఉంటుంది. కానీ వారికి విద్యాభ్యాసం చెప్పే నాథుడే లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండి. మండల పరిధిలోని 52 పాఠశాలల్లో విద్యార్థులు సమృద్ధిగా ఉన్నా గురువుల లోటు తీవ్రంగా ఉంది. 205 మంది ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా కేవలం 121 మంది మాత్రమే ఉన్నారు. 84 మంది ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. ఈ పరిస్థితి కొన్ని దశాబ్దాలుగా ఉండి విద్యార్థుల పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఎన్ని ప్రభుత్వాలు మారినా వెనుకబడిన ప్రాంతాలపై దృష్టి సారించకపోవడంతో ఈ ప్రాంతాల ప్రజలు చదువుల లేమితో తల్లడిల్లుతున్నారు. అరకొరా ఉపాధ్యాయులతో నేర్చుకున్న విద్య ఎందుకూ కొరగాక పోటీ పరీక్షల్లో వెనుకబడి నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. స్తోమత లేకపోయినా అప్పులు చేసి చాలామంది లక్షలు వెచ్చించి దూర ప్రాంతాల్లో చదువులకు తమ పిల్లలను పంపిస్తున్నారు. దీంతో అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులకు కూడా గురవుతున్నారు. సంబంధిత విషయంపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం శూన్యంగా ఉంది. వెనుకబడిన ప్రాంతాలలో ఉద్యోగాలు చేయడానికి టీచర్లు సుముఖంగా లేకపోవడం ప్రధాన కారణంగా కనిపిస్తోంది. ప్రతిఒక్కరూ పట్టణ ప్రంతాలకు దగ్గరగా ఉండాలని కోరుకుంటుండటం ఈ పరిస్థితికి కారణభూతమవుతుంది. ఈ దుస్థితి పోవాలంటే ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక నియామకాలు చేపట్టాలి. ఈ ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. డీఎస్సీ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారిని వెనుకబడిన ప్రాంతాలలో పనిచేయాలని నిర్బంధ ఉద్యోగ నియామకాలు చేస్తే తప్ప ఈ పరిస్థితికి మార్గం కనబడటం లేదు. లేని పక్షంలో ఏ ప్రాంతంలోనిన పట్టభద్రులకు వారి వారి మండలాల్లో ఉద్యోగాలు కల్పించేలా చట్టం తీసుకొస్తే బాగుంటఉంది. ఇదిలా ఉంటే ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ రాజకీయ పలుకుబడిని ఉపయోగించి తమకు కావలసిన చోటికి డిప్యుటేషన్‌పై వెళ్లడం ఒక సమస్య. స్థానిక శాసనసభ్యులు ఈ పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు. సక్రమమైన చదువు దొరకకపోతే పిల్లలు పెడదారిన పట్టే ప్రమాదం పొంచి ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే నిరుద్యోగులు దుర్వ్యసనాలకు లోనై సమాజానికి పనికిరాకుండా పోయే ప్రమాదం ఎంతైనా ఉంది. ఇటువంటి పరిస్థితి రాకుండా రాజకీయ పెద్దలు చొరవ తీసుకొని ఈ ప్రాంత దుస్థితిని పై స్థాయిలోకి తీసుకెళ్లి పరిష్కరించుకోవాల్సిన అవసరం వారిపై ఉంది.




# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రులకు ఎమ్మెల్యే వినతి

నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త : నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. బుధవారం సచివాలయంలో పలువురు రాష్ట్ర మంత్రులను ఎమ్మెల్యే కలిసారు. వారికి ఆయన





శాలువపూలమాలలతో ఘనంగా సత్కారించారు. మర్యాద పూర్వకంగా వారిని కలిసిన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని అమాత్యులను కోరటం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వశాఖల నుండి నిధులు, అభివృద్ధికి ప్రభుత్వం తరుపున అవసరమైన సహకారం అందించాలని తమ విజ్ఞప్తి మేరకు వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాముకలిసిన మంత్రులలో విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రిఎన్ఎండి ఫరూఖ్, గిరిజన సంక్షేమశాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిశారు. రాష్ట్రంలో మెరుగైన పాలన అందించే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు వెళ్తున్నారన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు వెంట పార్టీ నాయకులు వేల్పుల సింహాద్రియాదవ్, షేక్.మీరావలి, దేశిరెడ్డి చిన్నపరెడ్డి, మస్తాన్‌షరీఫ్, బడేబాబు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీల్లో ముందంజలో చిత్తూరు జట్టు

నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త : స్థానిక ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న చిత్తూరు - కర్నూలు జిల్లా జట్ల మధ్య జరుగుతున్న పోటీలలో చిత్తూరు జట్టు ముందంజలో ఉంది. ఓవర్‌నైట్ స్కోర్ 361 పరుగులతో బుధవారం చిత్తూరు జట్టు మరో 13 పరుగులు జోడించి 374 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. బ్యాటింగ్‌కు దిగిన కర్నూలు జట్టు 113 పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 144 పరుగుల వద్ద డిక్లర్ చేసింది. అనంతరం 407 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన కర్నూలు జట్టు రెండు వికెట్ల నష్టానికి ఇరవై పరుగులు మాత్రమే సాధించింది. విజయానికి 388 పరుగులు చేయాల్సి ఉంది. కాగా పోటీలను ఏసిఏ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావు, గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎన్.సీతాపతిరావులు పర్యవేక్షించారు.

## 'పింఛన్ల సొమ్ము దోచుకున్న వైకాపా కార్యకర్తలు'

నరసరావుపేట, జూలై 3 ప్రభాతవార్త : గడిచిన ఐదేళ్ళలో వైకాపా కార్యకర్తలు పింఛన్ సొమ్మును దోచుకున్నారని తెలుగుయువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.



బుధవారం స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నిరుపేద వృద్ధులు, దివ్యాంగులకు సంబంధించి పింఛన్‌లను వైకాపాకు చెందినవారు అక్రమ మార్గంలో మంజూరు చేయించుకున్నారని విమర్శించారు. ఆధార్ కార్డులు, సదరమ్ సర్టిఫికెట్లు బోగస్ అని అన్నారు. సచివాలయ ఉద్యోగులు కొందరు ఆధార్‌లో అక్రమాలు చేశారని ఆరోపించారు. ఒంటరి మహిళ పింఛన్లు సైతం అధికారులు ఎటువంటి విచారణ జరపకుండానే మంజూరు చేశారన్నారు. ఇటువంటి బోగస్ పింఛన్లను క్షేత్రస్ధాయిలో విచారణ చేసి తొలగించాలని తెలుగుయువత ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు.

## కలెక్టర్‌గా పదోన్నతి పొందిన శ్యామ్‌ప్రసాద్‌కు అభినందన



నరసరావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త : పార్వతీపురం మన్నెం జిల్లా కలెక్టర్‌గా పదోన్నతి పొందిన ఎ.శ్యామ్‌ప్రసాద్‌ను పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు బుధవారం కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం నాయకులు బత్తుల మురళి, బొందిలి సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బొందిలి శ్రీనివాససింగ్ తదితరులు కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్నాడు జిల్లా ఏర్పడిన తర్వాత ప్రథమంగా జాయింట్ కలెక్టర్‌గా వచ్చి విశేషమైన సేవలను వారు అందించారని తెలిపారు. ఆయన పదోన్నతిపై పార్వతీపురం మన్నెం వెళ్ళడం సంతోషంగా ఉందని వారు తెలియజేశారు.

## చిన్నారి సూక్తిశ్రీకి హోంమంత్రి అనిత అభినందన

రొంపిచర్ల, జూలై 3 ప్రభాతవార్త : సౌత్ ఇండియా టెన్నీస్ పోటీలలో పల్నాడు విద్యార్థిని సూక్తిశ్రీని రాష్ట్ర హోంశాఖామంత్రి వంగలపూడి అనిత అభినందించారు. రెండు రోజుల పాటు జరిగిన అండర్-12 పోటీలలో 70 మందికి పైగా పాల్గొన్నారు. నరసరావుపేటకు చెందిన సూక్తిశ్రీ మంచి ప్రతిభను చాటి రన్నరప్ ట్రోఫీని అందుకున్నారు. ప్రతిభ చూపిన సూక్తిశ్రీని హెచ్‌పిసిఎల్ హెచ్‌ఆర్ చీఫ్ మేనేజర్ బి.శ్రీకాంత్, కోచ్ బాబునాయక్, తల్లిదండ్రులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సురేఖ అభినందనలు తెలిపారు. కాగా సూక్తిశ్రీ సిబిఐటి పాఠశాలలో 6వ తరగతి చదువుతూ కూచిపూడి, భరతనాట్యం విభాగాలలో శిక్షణ పొందారు.




## పేద విద్యార్థులకు సహకారం అభినందనీయం : ఎమ్మెల్యే అరవింద్‌బాబు

నరసరావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త : కృష్ణవేణి విద్యాసంస్థలు ప్రతి ఏడాది పేద విద్యార్థుల కొరకు వేల రూపాయల పుస్తకాలను ఉచితంగా అందజేయడం వారి విద్యాభ్యాసానికి కృషి చేయడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్ఆర్‌కెటి కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీని విద్యాసంస్థల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హాజరై రూ.30 వేల విలువైన పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృష్ణవేణి సంస్థలు చేయూతనివ్వడం సంతోషమన్నారు. ఎంతో మంది ప్రభుత్వ పాఠశాలల నుండి డాక్టర్లు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలుగా ఎదిగారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## 'కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫొటోను ముద్రించాలి'

నకరికల్లు, జూలై 3 ప్రభాతవార్త : కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని ఆంధ్రా ఎమ్మార్పీయస్ నాయకులు కాల్వ రవి కోరారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబును కలిసి ఈ మేరకు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. కరెన్సీ నోట్లపై దేశాని కి సేవ చేసిన అంబేద్కర్ ఫోటో ముద్రించడం అవసరమని కాల్వ రవి తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ తాను అసెంబ్లీలో ఈ అంశాన్ని ప్రస్థావించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లోనూ దీనిపై మాట్లాడేందుకు చొరవ చూపుతానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూనూరి కృష్ణకుమారి, జ్యోతిరాజు, బొమ్ము జయరావు, నరసింహారావు, ఈశ్వరమ్మ, దేవ, అనీల్, శ్యామ్‌బాబు పాల్గొన్నారు.



## 'రేషన్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి'



చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త: ప్రజాపంపిణీ వ్యవస్దను ప్రక్షాళన చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసే మాఫియాపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఆ దిశగా అస్తవ్యస్తంగా మారిన ప్రజా పంపిణీ వ్యవస్దను పూర్తిస్దాయిలో ప్రక్షాళన చేసేందుకు రాష్ట్ర ఆహారపౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేపట్టడం హర్షనీయమని అన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డులేకుండా పోయిందని, పేదలకు అందాల్సిన బియ్యం పంపిణీ చేయకుండానే బొక్కేశారని మండిపడ్డారు. అప్పట్లో అధికారుల కూడా రేషన్ మాఫియాను కట్టడి చేయలేకపోయారని వెల్లడించారు. పౌరసరఫరాల శాఖలో ఆ ప్రభుత్వంలో అవినీతి తారాస్దాయికి చేరిందని అన్నారు. జిల్లాతో పాటు చిలకలూరిపేటలో కూడా రేషన్ మాఫియా ఆగడాలు పెరిగిపోయాయని వెల్లడించారు. ఐదేండ్ల వైసిపి పాలనలో భ్రష్టుపట్టిన ప్రజా పంపిణీ వ్యవస్దను గాడిన పెట్టే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని అన్నారు.

## ప్రధాని పిలుపుతో మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు



నాదెండ్ల, జులై3, ప్రభాతవార్త: ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు అమ్మపేరిట ఇంటింటికి మొక్కలు నాటాలన్న కార్యక్రమంలో భాగంగా నియోజక వర్గంలో మూడు మండలాలలో, పట్టణంలో మొక్కలు నాటే కార్యాక్రమాన్ని బిజెపి నాయకులు సోమవారం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాదెండ్ల మండలంలోని సంకురాత్రిపాడు, చందవరం గ్రామాలలో నాదెండ్ల మండల బిజెపి అధ్యక్షుడు పిన్నెంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, నాదెండ్ల మండల బిజెపి నాయకులు చేరెడ్డి విజయభాస్కరరెడ్డి, ఆలా శివకోటిరెడ్డి, పట్టణ అధ్యక్షులు పొత్తూరి బ్రహ్మానందం, ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'గిరిజన వసతి, గురుకుల పాఠశాలలపై మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలి'



చిలకలూరిపేట, జులై3, ప్రభాతవార్త: గిరిజన వసతి, గురుకుల పాఠశాలలపై రాష్ట్ర గిరిజన శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక దృష్టి సారించాలని గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శీనునాయక్ కోరారు. రాష్ట్రంలో బెస్ట్ ఎవైలబుల్ పాఠశాలలను పునురుద్దరించడం పట్ల మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గురుకుల పాఠశాలలలో గత ప్రభుత్వం ఎఎన్‌యంలను విస్మరించిందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న గిరిజన వసతి గృహాల పరిస్దితి అగమ్య గోచరంగా ఉందన్నారు. మంత్రి వాటిపైన ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వసతి గృహాలలోనూ ఎఎన్‌యంలను నియమించాలని ఆయన అన్నారు. గిరిజన నామినేటెడ్ పదవులలో మైదాన ప్రాంత వాసులకు అవకాశం కల్పించే విధంగా చూడాలన్నారు. గురుకుల పాఠశాలలలో ప్రధానోపాధ్యాయుల విద్యార్దుల యొక్క సీట్ల కొరతను సృష్టించి వారికి ఇష్టం వచ్చినవారికి సీట్లు కేటాయిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయని, అలాంటి పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి అలాచేస్తున్నవారిని విధులనుంచి తప్పించాలని ఆయన కోరారు.

## లారీ ఢీకొని ఒకరి మృతి



నాదెండ్ల, జులై3, ప్రభాతవార్త: గుంటూరు-కర్నూలు జాతీయ రహదారిపై సాతులూరు గ్రామ సమీపంలో పెదనందిపాడు మేజర్ కాలువ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి. ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామానికి చెందిన దేవరపల్లి చంద్రశేఖర్ (40) రోజువారి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం కూడా పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై కండ్రిక నుంచి నరసరావుపేట వెళ్లి పని చూసుకొని తిరిగి కండ్రిక వస్తుండగా సాతులూరు గ్రామ సమీపంలో పెదనందిపాడు మేజర్ కాలువ వద్ద గుంటూరు వైపు నుంచి నరసరావుపేట వైపు వస్తున్న లారీ వేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో చంద్రశేఖర్ రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మరణించారు. సమాచారం తెలుసుకున్న బంధువులు, గ్రామస్తులు సంఘటనా స్దలానికి చేరుకొని రహదారిపై ఆందోళనకు దిగారు. మాకు న్యాయం జరిగేంతవరకు కదిలేది లేదని రోడ్డుపై భైఠాయించారు. ఈ సందర్భంగా రోడ్డుకు ఇరువైపులా పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. గంటసేపు ఆందోళన చేయడంతో ఆ సమయంలో బస్‌లలో ఉన్న ప్రయాణీకులు ఇబ్బందులకు గురయ్యారు. నాదెండ్ల ఎస్ఐ బలరామిరెడ్డి, యడ్లపాడు ఎస్ఐ రాజీవ్ సామియేల్ సంఘటన ప్రదేశంలో ఆందోళన చేస్తున్న మృతుని బంధువలతో మాట్లాడి మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని, డ్రైవర్‌ను వెంటనే అరెస్ట్ చేసి శిక్ష పడేలా చూస్తామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. మృతుడు చంద్రశేఖర్ భార్య మేరి పిర్యాదు మేరకు నాదెండ్ల ఎస్ఐ బలరామిరెడ్డి కేసు నమోదు చేసి మృతదేహన్ని పోస్ట్‌మార్టం కొరకు నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీని స్వాధినం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## జనవాణి కార్యక్రమంతో ప్రజాసమస్యల పరిష్కారం

నరసరావుపేట టౌన్, జూలై 3 ప్రభాతవార్త : జనవాణి కార్యక్రమంతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జనసేన నియోజకవర్గ కన్వీనర్ సయ్యద్ జిలానీ అన్నారు. పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతి రోజూ జనవాణి జరుగుతుందని బుధవారం తెలియజేశారు. ముఖ్యంగా లీగల్ సమస్యలు మినహా పట్టణ, గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతులు, రాష్ట్ర అభివృద్ధి కొరకు వచ్చే సమస్యలపై స్పందిస్తామన్నారు. 2029లో జరిగే ఎన్నికల కోసం పార్టీ బలోపేతాన్ని చేస్తామన్నారు. కూటమి అభ్యర్ధుల విజయానికి కృషి చేసిన నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా సయ్యద్ జిలానీ తెలియజేశారు.

## నియోజకవర్గంలోని పెండింగ్ సమస్య పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే జేబీఆర్

వెల్దుర్తి, జులై 3 ప్రభాతవార్త: నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పట్ల దృష్టి సారించనున్నట్లు శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తెలిపారు. ప్రధానంగా వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, పుల్లలచెరువు మండలాల రైతుల ప్రయోజనం కోసం నిర్మించ తలపెట్టిన వరికపూడిసెల ఎత్తిపోతల పథక అనుమతులతోపాటు, అటవీశాఖకు చెల్లించాల్సిన రూ.14 కోట్లు, అలాగే నియోజకవర్గంలోని ప్రజల తాగునీటి అవసరాలకు కావాల్సిన నిధులతోపాటు మరికొన్ని ముఖ్యమైన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని, ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. గడచిన అయిదు సంవత్సరాల వైసీపీ పాలనలో జరిగిన తీవ్రమైన అవినీతిని కడగాలంటే చాలా సమయం పట్టేలా ఉందన్నారు. పింఛన్ల విషయానికొస్తే తప్పుడు మార్గాలలో నకిలీ సర్టిఫికెట్లు పొంది ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టి పింఛన్లు పొందుతున్న వారిని గుర్తించి ఏరివేస్తామని అన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.




## పురుగు మందు తాగి రైతు ఆత్మహత్య

వెల్దుర్తి, జులై 3 ప్రభాతవార్త: అప్పుల బాధ తాళలేక ఒత్తిడి ఎక్కువై జటావత్ బాలునాయక్ (33) అనే రైతు పురుగుమందు తాగి తన సొంత పొలంలో ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీరాంపురంతండా గ్రామానికి చెందిన బాలునాయక్ తనకు ఉన్న ఎకరం పొలంతోపాటు మరో ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాలుగా పంటలు సక్రమంగా పండక రూ.12 లక్షలు అప్పు కావడంతో, అప్పులు తీర్చే అవకాశం లేక బలవన్మరణానికి పాల్పడ్డాడు. పొలానికి వెళ్లిన భర్త ఎంతకీ తిరిగి రాకపోవడంతో భార్య బుజ్జిబాయి అక్కడికి వెళ్లి చూడగా భర్త కొన ఊపిరితో కొట్టుమిట్టాడం చూసి బంధువుల సాయంతో మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. ఇతనికి అయిదు సంవత్సరాల బాబు, రెండు సంవత్సరాల పాప ఉన్నట్లు తెలుస్తుంది. చిన్న వయసులోనే బాలునాయక్ మృతి చెందడంతో కుటుంబ సభ్యులతోపాటు గ్రామమంతా శోక సంద్రంలో మునిగింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## అతిసారపై అవగాహన సదస్సు




కారంపూడి, జులై 3 ప్రభాతవార్త: అతిసారను వ్యాధిని అరికట్టేందుకు మండలంలోని చింతపల్లి గ్రామ సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గోడపత్రికలు, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ స్వచ్ఛభారత్ కె.సుబ్బారావులు పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను వినియోగించాలని, ఆకుకూరలు, కూరగాయలను శుభ్రంగా కడిగి, ఉడకబెట్టి తినాలన్నారు. అదేవిధంగా క్లోరినేషన్ చేసిన నీటిని వాడుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ నాయక్, స్థానిక ఏఎన్ఎం నిర్మల, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, వీఆర్వో, డిజిటల్ అసిస్టెంట్, ఇంజినీరింగ్ అసిస్టెంట్, గ్రామస్థులు పాల్గొన్నారు.

july 4MN 7 PG - GNT.qxd:july 4MN 7 PG - GNT.qxd 01/01/01 7:46 AM Page 1



## పురుగుమందు షాపుల్లో తనిఖీ



సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త : పట్టణంలోనూ, సత్తెనపల్లి సబ్ డివిజన్ పరిధిలోనూ ఏడిఏ ఎస్.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పురుగుమందుల షాపుల్లో తనిఖీలను నిర్వహించారు. పట్టణంలోని శ్రీరామ ఫర్టిలైజర్స్‌లో ప్రిన్సిపాల్ సర్టిఫికెట్ నమోదు కాని వారి వద్ద నుండి కొనుగోలు చేశారని గుర్తించారు. షాపు యజమాని తన వివరణలో తన షాపు పేరుతో ప్రిన్సిపాల్ సర్టిఫికెట్ నమోదైనట్లు తెలిపారు. అయితే తనిఖీలలో డీలర్ పేరు లేనందువలన రూ.8,59,265ల విలువ చేసే పురుగుమందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ర్యాలీస్ఇండియా లిమిటెడ్‌కు చెందిన స్టాక్‌ను నాణ్యతా పరీక్షల నిమిత్తం శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపారు.

## ఎమ్మెల్యే కన్నాను కలిసిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి



సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త : సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను బుధవారం మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వ కంగా కలిశారు. కన్నా లక్ష్మీనారాయణ ఇటీవల హైదరాబాద్‌లో శాస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితులను మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకొని ప్రజాసేవకు రావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు.

## అసత్య ఆరోపణలు తగదు : సాంబశివరావు



సత్తెనపల్లి, జూలై 3 ప్రభాతవార్త : నాపై అసత్య ఆరోపణలు చేసి బురదచల్లే కార్యక్రమాన్ని జనసేన నాయకులు చేస్తున్నారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ భర్త సాంబశివరావు అన్నారు. బుధవారం తనపై వస్తున్న ఆరోపణలను ఖండించారు. రాజకీయాలలో కోట్ల రూపాయలు నష్టపోయి ఆస్తులు అమ్ముకుంటున్నట్లు తెలిపారు. వ్యక్తిగత కక్ష్యతోనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. మాజీ సిఎం రోశయ్య విగ్రహానికి వెంకట్రావు అనే వ్యక్తి రూ.50 వేలు ఇచ్చారని తెలిపారు. అయితే తాను బ్లాక్‌మెయిల్ చేసి పెద్ద మొత్తంలో లంచం తీసుకున్నట్లు చెప్పడం అబద్ధమని ఈ సందర్భంగా సాంబశివరావు వివరించారు.

## నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రవీణ్ పర్యటన



పెదకూరపాడు, జూలై 3 ప్రభాతవార్త : అధికారులతో కలిసి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం నియోజకవర్గంలో పర్యటించారు. పెదమద్దూరు, అత్తలూరు, జూపూడి బ్రిడ్జిలను ఆయన పరిశీలించారు. అదే విధంగా పలు రోడ్లను చూశారు. రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం నిధులు విడుదల చేయాలని మంత్రులకు వినతిపత్రాలు అందజేశారు. ఏ ప్రాంత అభివృద్ధికైనా రోడ్ల నిర్మాణం అవసరమన్నారు. వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార పరంగా అభివృద్ధి చెందాలంటే రోడ్లు ప్రముఖ పాత్ర పోషిస్తాయన్నారు. తమ నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమకు ఆదర్శమన్నారు. త్వరలో అధికారులతో సమీక్షలు నిర్వహించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు.

## బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే టిడిపి లక్ష్యం



పెదకూరపాడు, జూలై 3 ప్రభాతవార్త : బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమమే టిడిపి లక్ష్యమని బిసి విభాగం టిడిపి ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ టి.డి.జనార్ధన్‌ను బుధవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీతోనే బిసిల అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. బిసి డిక్లరేషన్‌లో అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధి ఉంటుందని ఈ సందర్భంగా మద్దిరాల గంగాధర్ తెలియజేశారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన నాయకులు



పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని పొన్నూరు వైకాపా నాయకులు బుధవారం తాడేపల్లిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ ఓటమి చెందామని అధైర్యపడవద్దని, మన క్యాడర్‌కు కూడా ధైర్యంగా ఉండాలని చెప్పాలని సూచించారు. రాజకీయంలో గెలుపోటములు సహజమన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిందేనన్నారు. జగన్‌ను కలిసినవారిలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటా శ్రీనివాసరావు, ఆప్తమిత్ర సేవా సమితి ఛైర్మన్ నన్నపనేని అంకినీడు చౌదరి, కంచర్ల సుధాకర్‌బాబు ఉన్నారు.

## మంత్రి నాదెండ్లను కలసిన జిల్లా వైద్యరోగ్యశాఖాధికారిణి

తెనాలి, జులై 3, ప్రభాతవార్త : రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌ని జిల్లా వైద్య ఆరోగ్యఖవాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మీ తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ వైద్యశాలకు సంబంధించిన



వివిధ అంశములపై చర్చించి జిల్లాలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలని సూచించారు. జిల్లా డిపిఎంయు డాక్టర్ చుక్కారత్న, మన్మోహర్, జిల్లా ఉప వైద్యారోగ్య శాఖాధికారిణి డాక్టర్ ఈదరుల అన్నపూర్ణ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ వేమల ప్రియాంక, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హనీఫ్, డాక్టర్ మౌనికకుమార్, డాక్టర్ బి.బి.జాన్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ మహిత, డాక్టర్ దేవికారాణి, డాక్టర్ కిషోర్‌కుమార్, అసిస్టెంట్ మలేరియా అధికారి చిరంజీవి ప్రభాకరరెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అంజి బాలచంద్రమౌళి అధికారులు శ్రీకాంత్, ఉమాకాంత్, వంగల పున్నారెడ్డి, వి.రవికుమార్, తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## మోపర్రు గ్రామానికి మోషే సేవలు మరువలేనివి



అమృతలూరు, జూలై 3, ప్రభాత వార్త: మోపర్రు మాజీ సర్పంచ్ కొండపల్లి మోషే(సమ్మయ్య) ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించి గ్రామ ప్రజలకు మెరుగైన సేవలందించారని మాజీ సర్పంచ్‌లు పలువురు కొనియాడారు. మోపర్రు గ్రామ మాజీ సర్పంచ్ కొండపల్లి మోషే జూన్ 19వ తేది మృతిచెందారు. ఆయన సంస్మరణ సభ, ఆదరణ కూడిక బుధవారం మోషే కుమారుడు ప్రస్తుత మోపర్రు సర్పంచ్ కొండపల్లి కిరణ్‌బాబు, కుమారులు నిర్వహించారు. ఆ సందర్భంగా మోషే చిత్రపటానికి కుమారు కిరణ్‌బాబు, ఐంబారు, అమృతలూరు మాజీ సర్పంచ్‌లు బట్టు మోషే, కూచిపూడి సతీష్‌కుమార్, పలువురు వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామానికి మోషే చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## మోపర్రు కళాశాలకు అధ్యాపకులను నియమించండి

అమృతలూరు, జూలై 3, ప్రభాత వార్త: మండల పరిధిలోని మోపర్రు కళాశాలలో విద్యార్థులకు విద్యాబోధన చేసే అధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం గ్రామీణ విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య అందించాలని ప్రతి మండలానికి రెండు



జూనియర్ కళాశాలలు ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీంతో గత సంవత్సరం అమృతలూరు జడ్‌పి హైస్కూలు ప్లస్ టూ, మోపర్రు జడ్‌పి హైస్కూలు గర్ల్స్ ప్లస్ టూ కళాశాలను ఏర్పాటు చేశారు. ఈ కళాశాలకు 7గురు లెక్చరర్లను నియమించారు. ఈ సంవత్సరం మోపర్రు జడ్‌పి హైస్కూల్‌ను ప్లస్ చేస్తూ ప్రభుత్వం జూనియర్ కళాశాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారు. దీంతో కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించి ఇంటర్ మొదటి సంవత్సరానికి విద్యార్థులు చేర్చుకున్నారు. సుమారు 15మంది విద్యార్థులు కళాశాలలో చేరారు. అయితే విద్యార్థులకు క్లాసులు ప్రారంభమై నెల రోజులు గడిచిన అధికారులు ఇంతవరకు అధ్యాపకులను నియమించకపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. వారికి కావలసిన పాఠ్యపుస్తకాలను కూడా పంపిణీ చేయలేదని దీంతో విద్యార్థుల విద్య కుంటుపడుతుందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విద్యార్థులకు ఇంటర్ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి, విద్యాబోధన చేసేందుకు లెక్చరర్లను ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తిచేస్తున్నారు.

## రైతులకు కొత్తరకం వరి విత్తనాలు పంపిణీ



అమృతలూరు, జూలై 3, ప్రభాత వార్త: నూతన వరి విత్తనాలతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని పలువురు శాస్త్రవేత్తలు తెలిపారు. బాపట్ల ఏరువాక వ్యవసాయ కేంద్రానికి చెందిన శాస్త్రవేత్తలు డా. ఆర్.బాలమురళీధర్ నాయక్, డా. జె.రాధాకృష్ణ, డా.ఎమ్.ఉషలు మండల పరిధిలోని ఇంటూరు గ్రామ రైతులకు కొత్త వరి విత్తనాలు ఆర్‌ఓఎల్-7039, బిపిటి-3082, బిపిటి-2782, బిపిటి-2858 రకాల చిరుసంచులను అందజేశారు. కార్యక్రమంలో విపిఏలు పులి వెంకటసాయి, మణికంఠ, యలవర్తి భార్గవి, రైతులు పాల్గొన్నారు.

## పల్లెల్లో వివాదాలు సృష్టించాలని ప్రయత్నిస్తే సహించేదిలేదు

బాపట్ల,జులై3,ప్రభాతవార్త: పచ్చని పల్లెల్లో వివాదాలు సృష్టించాలని ప్రయత్నిస్తే సహించేది లేదని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని పోతురాజు కొత్తపాలెంలో టిడిపి,వైసిపి నాయకులకు మద్య జరిగిన ఘర్షణలో గాయాలైన టిడిపి నాయకులను ఎమ్మెల్యే బుధవారం ఏరియా వైద్యశాలలో పరామర్శించారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే పార్టీల నాయకులు రాజకీయ చేయాలని ఎన్నికలు



అయిపోయన అనంతరం అన్ని పార్టీల కార్యకర్తలు నాయకులు కలిసి మెలిసి స్నేహ బంధంగా ఉండాలన్నారు. బాపట్ల మండలం పోతురాజు కొత్తపాలెం టిడిపి నాయకులు మొక్కులు తీర్చుకునే క్రమంలో వైసిపి నాయకులు టిడిపి నాయకులపై దాడులు చేయడంతో టిడిపి నాయకులకు తీవ్రగాయాలు అయ్యాయి. బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న టిడిపి నాయకులు క్షతగాత్రులను పరామర్శించారు. నియోజకవర్గంలో వైసిపి నాయుకులు,కార్యకర్తలు అల్లర్లు సృష్టించాలని చూసినా వివాదాలు అయ్యే విధంగా రెచ్చకొట్టిన అటువంటి వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారన్నారు. ప్రజలందరూ ఏటువంటి వివాదాలలో పాల్గొనకుండా స్నేహభావంతో ప్రతి ఒక్కరూ మెలిగి ఉండాలన్నారు. అ విధంగా కాదని టిడిపి నాయకుల పై దాడులు చేసినా,టిడిపి వారిని రెచ్చగొట్టే విధంగా వ్యవహారించినా సహించేది లేదన్నారు.బాదితులను పరామర్శించిన అనంతరం జరిగిన వివాధం పై పూర్తి స్థాయి సమాచారం అందించాలని పోలీసులను అదేశించారు. గ్రామాలలో ఎక్కడ ఎటువంటి వివాదాలకు తావులేకుండా పర్యవేక్షణ చేయాలని పోలీసులకు సూచించారు.

## ఉపాధ్యాయుల బోధనా ప్రక్రియలో టీచ్‌టూల్ ఎంతో ఉపయోగం

బాపట్ల,జులై3,ప్రభాతవార్త: టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం ఉపాధ్యాయులకు భోదనా ప్రక్రియలో ఎంతో ఉపయుత్తమైనదని బాపట్ల జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో గల్లా వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎస్ఎంజి



హైస్కూల్‌లో నిర్వహిస్తున్న టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమం మూడవ రోజు బుధవారం ఇన్‌చార్జ్ డీఈవో వెంకటేశ్వర్లు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావ వ్యకినత కరణ,తరగతి గది సంస్కృతి,భోధన,కృత్యాల సాధన,పరిశీలన విద్యార్థుల అవగాహన వంటి విషయాలు దీని ద్వారా తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తద్వార విద్యార్ధుల సామర్ధ్యాలు తక్కువగా ఉన్నాయా,మద్యస్తంగా ఉన్నాయా, ఉన్నంతవగా ఉన్నాయా అనేవిషయాన్ని తెలుసుకోవచ్చునన్నారు. బాపట్ల సమగ్ర శిక్ష ఎఎంఓ డాక్టర్ బిళ్ళా మోజెస్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష నేతృత్వంలో జరుగుతున్న ఈ శిక్షణ ఎంతో ఉపయోగం అన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ మహమ్మద్ అక్రమ్‌షెరీ,పి.పోతురాజు,డి.రాజారావు,ఉపాద్యాయులు,సిఆర్ఎంటి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సర్టిఫికెట్‌ల కోసం దరఖాస్తు చేసుకోండి



కర్లపాలెం,జులై3,ప్రభాతవార్త: మండల పరిదిలో ని అన్ని గ్రామాల్లో ఉన్న దివ్యాంగులైన వారు ఇప్పటి వరకు అర్హత ఉండి సర్టిఫికెట్ లేకపోతే ఈ నెల 4వ తేది నుంచి స్లాట్లు ప్రారంభమవుతున్నాయని వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలని జడ్పీటీసి పిట్ల వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు.బుధవారం ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఎదురుచూస్తున్న వారి కోసం ప్రభుత్వం స్లాట్లను నేటి నుంచి అందుబాటులో ఉంచిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు వినియోగించుకుని వారి అంగవైకల్యం ప్రకారం పెన్షన్లకు దరఖాసునత చేసుకోవాలని ఆయన కోరారు. అర్హుఐన వారికి అన్ని సంక్షేమ పథకాలు అం దుతాయన్నారు. అభివృద్ధి ప్రధానంగా అవినీతికి తావులేకుండా బాపట్ల శాసన సభ్యులు నరేంద్రవర్మ రాజు పారిపాలన ఉంటుందనా న్నరు. అందువలన అర్హులైన వారు చింతిచాల్సి న పని లేదని ఆయన స్పష్టం చేశారు.

## వైద్యరంగ ఉపకరణాల తయారీకి శ్రీకారం శుభపరిణామం

తెనాలి, జులై 3, ప్రభాతవార్త : వైద్య రంగంలో అవసరమైన ఉపకరణాల తయారీ మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం ఓ శుభపరిణామని ఎస్-4హెల్త్ కేర్ బృందం ఆలోచనల కార్యచరణను డి-3 సర్వీస్ సొసైటీ నిర్వాహకురాలు డాక్టర్ శారద స్వాగతించారు.మండలంలోని కొలకలూరు గ్రామంలో



నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్-4 హెల్త్ కేర్ సొల్యూషన్స్ సంస్థను బుధవారం డాక్టర్ శారద ఆత్మీయ అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఎం.హోలీ ఆహ్వానంగా పాలకగా గ్రామ సర్పంచ్ డాక్టర్ చొప్పర ప్రీతి సభాధ్యక్షత వహించారు. డాక్టర్ శారద మాట్లాడుతూ కోవిడ్ సమయంలో రోగులకు చికిత్స చేయడానికి అప్పటి అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా సరైన పరికరాలు అందుబాటులో లేక వైద్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అదే సమయంలో రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భం అందరికి తెలిసిందేనన్నారు. ఈ నేపధ్యంలో గ్రామీణ ప్రాంతంలో వైద్య రంగ ఉపకరణాల తయారీ యూనిట్ అందుబాటులోకి రావడం శుభపరిణామం అన్నారు. సంస్థ వ్యవస్థాకులు మంచికలపూడి సంపగిరావు మాట్లాడుతూ తన తల్లి క్యాన్సర్ వ్యాధితో బాధపడి మృతి చెందిన సమయంలో ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు చేసిన కృషి ప్రశంసనీయమని చెబుతూ ఆ సమయంలో వైద్య రంగానికి అవసరమైన, ఆరోగ్య రక్షణకు అవసరమైన ఉపకరణాలను రూపొందించాలనే ఆలోచన చేసినట్లు తెలిపారు. డాక్టర్ ప్రీతి , డాక్టర్లు వల్లూరి రామారావు, మంచికలపూడి క్లోరా ఆలీస్ గ్రేస్, మంచికలపూడి సుబ్బారావు, కె.పవన్‌కుమార్, ఎం.సరోజని, సంస్థ వ్యవస్థాపకులు ఎం.రవికుమార్, యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి


తెనాలి, జులై 3, ప్రభాతవార్త : ద్విచక్ర వాహన చోదకులు ప్రయాణ సమయంలో తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అందుకు భిన్నంగా వ్యవహరించే వారి పట్ల తుగు విధమైన చర్యలు ఉంటాయని, ఈ విషయాల పట్ల ద్విచక్ర వాహన మెకానిక్ సోదరులు కూడా వారి



వద్దకు వచ్చే ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించాలని ఆర్‌టిఏ తోట రాఘవరావు అన్నారు. ప్రపంచ టూ విల్లర్స్ మెకానిక్ డే సందర్భాన్ని పురస్కరించుకుని బుధవారం ఐతానగర్‌లోని నన్నపనేని సీతారామయ్య, సర్వతమ్మ కళ్యాణ మండపంలో ఆంధ్రాఫ్యారీస్ మోటార్ సైకిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం సంఘ అధ్యక్షులు షేక్ కరిముల్లా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో ఆర్‌టిఏ తోట రాఘవరావు ముఖ్య అతిధిగా పాల్గొనగా సహాయ మోటారు సైకిల్ తనిఖీ అధికారి ఎన్.బి.మధుసూధనరావు ఆత్మీయ అధిగా పాల్గొన్నారు. సంఘం మాజీ అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు తన తల్లిదండ్రుల పేరిట మోకానిక్స్ కుటుంబాల్లోని 10వ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్ధులకు ఒక్కొక్కరికి రూ.5వేలు వంతున నగదు ప్రోత్సాహం అందజేశారు. అదే విధంగా సీనియర్ మెకానిక్ సోదరులను సంఘం తరపున సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ ప్రాంతాల ద్విచక్ర వాహన మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

## సంగీత అభిమానులను ఓలలాడించిన శాస్త్రీయ సంగీత ఉత్సవం

తెనాలి, జులై 3, ప్రభాతవార్త : శాస్త్రీయ సంగీతానికి శిసువులు, పశువులు, పాములు సైతం పర్వశిస్తాయనే ఆర్యోయోక్తికి అనుగుణంగా శ్రీసీతారామ గాన సభ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ప్రారంభమైన శాస్త్రీయ సంగీత ఉత్సవాలు రసఝ్నులైన శ్రోతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్థానిక



కొత్తపేటలోని పెన్షనర్స్ అసోసియేషన్ ఫంక్షన్ హాలులో బుధవారం రాత్రి సీతారామ గానసభ 70వ శాస్త్రీయ సంగీతోత్సవాలను ఆహ్లాద భరిత వాతావరణంలో ప్రారంభించారు. తొలుత సీతారామ గాన సభ వ్యవస్థాపకులు నారుమంచి సుబ్బారావు, పూర్వ అధ్యక్షులు పిరాట్ల నారాయణమూర్తి చిత్రపటాలకు పూలదండలు వేసి శాస్త్రీయ సంగీతానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. హైదరాబాద్ వ్యాస్తవ్యురాలు ఎం.వి.కమలారమణి గాత్రకచేరి ఆధ్యంతం ఆహుతులైన ప్రేక్షకులను అలరించింది. పెరవలి నందకుమార్, కె.వి.రామకృష్ణ వాయిద్య సహకారం అందించగా కార్యక్రమాలను సంస్థ నిర్వాహకులు పర్యవేక్షించారు. సంస్థ అధ్యక్షురాలు పిరాట్ల రమణి, కార్యదర్శి దుర్భాహరిబాబు శాస్త్రి, దుర్భా కౌండినయ్యసాయి, జస్వంత్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా టిడిపి: ఎమ్మెల్యే జీ.వీ

వినుకొండ, జులై 3, ప్రభాతవార్త: దివ్యాంగులకు, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం తెలుగుదేశం,జనసేన కూటమి ప్రభుత్వమని స్థానిక ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ. 6వేలు పెంపును హర్షిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి దివ్యాంగ లబ్ధిదారులు



పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీ.వీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ మాటలు చెప్పి మోసం చేసిన జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. అన్న మాటకు కట్టుబడి సామాజిన పింఛన్లు పెంచి లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దనే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదన్నారు. గతంలో వైకాపాను నమ్మి దివ్యాంగులు, పేదలు తీవ్రంగా నష్టపోయారన్నారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా సీఎం చంద్రబాబు అండగా ఉంటున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరి సంక్షేమ ం, అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో దివ్యాంగులు, పింఛను లబ్ధిదారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ సేవే మాధవ సేవ: సీఐ సాంబశివరావు



వినుకొండ,జులై3,ప్రభాతవార్త: మానవ సేవే మాధవ సేవ అని పేదలకు సాయం చేయడంలోనే నిజమైన ఆనందం ఉంటుందని పట్టణ సీఐ సాంబశివరావు అన్నారు. తన కుమారుడు దీక్షాంత్ శివ గణేష్ జన్మదిన వేడుకలను స్థానిక వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమం నందు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీక్షాంత్ చేతుల మీదుగా వృద్ధులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి ప్రత్యేక భోజనం అందజేశారు. పుట్టిన రోజు వేడుకలు ఇలా వృద్ధాశ్రంలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఆశ్రమ నిర్వాహకులు గుమ్మడి సేవా కార్యక్రమాలను అభినందించారు.

## విద్యార్థులకు చదవడం వ్రాయడం నేర్పించాలి



పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం తప్పని సరిగా నేర్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఉపాధ్యాయులను ఆదేశించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలోని ఎంపియుపి పాఠశాలను బుధవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు, వారికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులచేత చదవడం, వ్రాయడం చేయించారు. అయితే కొంత మంది విద్యార్థులు చదవడంలో తప్పులు చదవడంతో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. పిల్లలతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులు భోజనాన్ని రుచి, శుచిగా ఉండే విధంగా తయారు చేసి అందజేయాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో అదనపు తరగతుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని మండల తెలుగుయువత అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. స్పందించిన కలెక్టర్ సంబంధిత విషయంపై విచారణ చేసి తక్షణమే నివేదిక అందజేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశించారు. గ్రామస్తులు కొంత మంది డ్రెయిన్లు సక్రమంగా లేక నీరు పారుదల కావడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. అందుకు స్పందించిన కలెక్టర్ కచ్చా డ్రెయిన్లు తీయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్, ఎంపిడిఓ పిన్నింటి రత్నజ్యోతి, సర్పంచి జాలాది యానాదిరావు, చిలంకూరి వెంకటేశ్వరరావు, పఠాన్ బాషా, దోనె రాంబాబు, సుధాకర్, సూదా నాగేశ్వరరావు శివరామకృష్ణ, శివయ్య తదితరులున్నారు.

## సాగునీటి కాలువల్లో పూడిక తొలగించాలి



పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సాగునీటి కాలువల్లో పూడిక తొలగించి సాగునీరు సక్రమంగా పారేవిధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. మండల పరిధిలోని మాచవరం గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో వరి పంట వేసుకొనేందుకు రైతుల డిమాండ్‌ను బట్టి యంటియు 1224, బిపిటి5204రకం వరి విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులను అందజేశారు. మరో 40క్వింటాళ్ళ అదనపు వరి విత్తనాల కోసం అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు వివరించారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ ఏపిసీడ్స్ జిల్లా మేనేజర్ సుమలతతో ఫోన్‌లో మాట్లాడుతూ అదనంగా కోరిన వరి విత్తనాలు వెంటనే తెప్పించి రైతులకు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల పరిధిలోని పచ్చలతాడిపర్రు గ్రామంలో 50శాతం రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలతో పండించిన రైతు పొలాన్ని వ్యవసాయాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రైతులు కాలువల్లో పూడిక తీయకపోవడంతో నీరుపారుదలకు ఆటంకం కలుగుతుందని చెప్పడంతో సంబంధిత అధికారులతో మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్న విత్తనాల నాణ్యతపై ఎలాంటి ఫిర్యాదులు లేవని చెప్పారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్, జిల్లా వ్యవసాయాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ సత్యనారాయణ, ఎడిఎ రామకోటేశ్వరి, వ్యవసాయదికారి దేగల వెంకట్రామయ్య, గ్రామ వ్యవసాయాధికారి సుమజ, తిరుపతమ్మ తదితరులున్నారు.

## తొక్కిసలాట బాధాకరం: జక్కా



పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్ లోజరిగిన తొక్కిసలాటలో 121మంది చనిపోవడం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా రవీంద్రనాథ్ అన్నారు. తొక్కిసలాట దృశ్యాలు అత్యంత భీతావహంగా ఉన్నాయని చెప్పారు. మానవ్ మంగళ్ మిలన్ సద్భావన సమాగమమ్ అంటూ ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో రాతిబన్‌పూర్‌లో జరిపిన భోలే బాబా సత్సంగ్ అనంతరం భక్తులు బాబా పాదధూళి కోసం ఒక్కసారిగా ఎగబడగా జరిగిన తొక్కిసలాట దృశ్యాలు దేశాన్ని కదిలిస్తున్నాయన్నారు. ఈ ఘటనకు జరగడానికి ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయకపోవడమేనన్నారు. ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం యొక్క అలసత్వం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందన్నారు. ఈ సంఘటనపై ప్రధానమంత్రి మోది, ముఖ్యమంత్రి యోగిలు స్పందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జక్కా డిమాండ్ చేశారు.

## ఉత్తమ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు సర్టిఫికెట్లు అందజేత



పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: రాజ్యపురస్కార్ టెస్టింగ్ క్యాంపులో ఉత్తీర్ణత సాధించిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు గవర్నర్ సంతకం చేసిన సర్టిఫికెట్లను బుధవారం అందజేశారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శివలక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. శివలక్ష్మి మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పోటీ తత్వం, సేవా భావం అలవడతాయన్నారు. జిల్లా ట్రైనింగ్ కమీషనర్ తాటి నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ఎంతగానో భవిష్యత్తులో ఉపయోగపడతాయన్నారు. ఈ సర్టిఫికెట్ల వల్ల స్కౌట్స్ కోటా రిజర్వేషన్లకు ఉపయోగడపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీవో నెం.56 ప్రకారమే సాగుచేయాలి

పొన్నూరు, జూలై 3,ప్రభాతవార్త: ఫంగేసియస్, రూప్ చంద్ సాగుచేసే రైతులు ప్రభుత్వం వారు జారీ చేసిన జీవోఎంఎస్ నెం.56ఉత్తర్వులను తప్పనిసరిగా అనుసరిస్తూ మాత్రమే సాగు చేయాలని మండల ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్, తహశీల్దార్ రసపుత్ర సూర్యనారాయణసింగ్ ఆదేశించారు. చేపలకు ఆహారంగా కోళ్ళ వ్యర్థాలు, అనగా చనిపోయిన కోళ్ళ పేగులు కాళ్ళు ఆహారంగా వాడుట, ఇతర కుళ్ళిన ఆహార వ్యర్థాలను వాడడం ప్రభుత్వం నిషేధించినట్లు చెప్పారు. ఈ రకం సాగుచేసేందుకు మత్స్యశాఖ నుంచి తప్పని సరిగా అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేని చెరువులను చట్ట ప్రకారం తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. ఇందుకు భిన్నంగా ప్రవర్తిస్తే ఏపి స్టేట్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2020నందలి నిబంధనలను అనుసరించి సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకోవడంతోపాటు అపరాధ రుసుము, చెరువులను తొలగించేందుకు చట్టప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## నారా లోకేష్‌ని కలిసిన అసిస్టెంట్ ప్రొఫెసర్ క్వాలిఫైడ్ అభ్యర్థులు

మంగళగిరి,జూలై 3,ప్రభాతవార్త : రాష్ట్ర హెచ్‌ఆర్‌డి మంత్రి నారా లోకేష్‌ను 2018అసిస్టెంట్ ప్రొఫెసర్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థుల సంఘం బుధవారం కలిశారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బిరుదు రవి మాట్లాడుతూ 2018లో అప్పటి ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో 1110 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు ఏపిపిఎస్‌సీ ద్వారా పరీక్ష నిర్వహించగా 40,000మందికి గాను,3500మంది ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు.ఇంటర్వ్యూలు నిర్వహించకుండా అప్పటి ప్రతిపక్షం హైకోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం ఈ కేసు సుప్రీం



కోర్టులో నడుస్తుందని గత ప్రభుత వ్ంలో ఇంటర్వ్యూలు నిర్వహించమని ఎంతోమంది రాజకీయ నాయకులను కలిసినా కూడా ఎవరూ స్పందించలేదు.కావున 2018క్వాలిఫై అయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు.లీగల్ ఇష్యూ ఉన్నాయి కాబట్టి పరిశీలన చేసి న్యాయం చేస్తాను అని లోకేష్ హామీ ఇవ్వడం జరిగిందని రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కార్యక్రమంలో చినసత్యనారాయణ,శ్రీనివాస్,గోపి తదితర అభ్యర్థులు పాల్గొన్నారు.

# భయపెట్టబోతున్న అప్సరా రాణి 'రాచరికం'

అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ ప్రధాన పాత్రల్లో గతంలో ఎన్నడూ చూడని కథతో 'రాచరికం' అనే మూవీ రాబోతోంది. ఈశ్వర్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాను చిల్‌బ్రోస్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీకి సురేష్ లంకల పల్లి కథ, కథనాన్ని అందిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమాకు సంబంధించి పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా పర్ఫెక్ట్ అవుట్ ఫుట్ తీసుకొస్తున్నారు మేకర్స్. రీసెంట్‌గా రాచరికం మూవీ నుంచి హీరోయిన్ అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేయగా ప్రేక్షకుల నుంచి భారీ రెస్పాన్స్ వచ్చింది. కాళీమాత ఉగ్రరూపందాల్చితే, రక్తంతో ఒళ్లంతా తడిసిముద్దతై ఎలా ఉంటుందో.. ఈ పోస్టర్‌లో అప్సరా అలా కనిపించారు. ఈ పోస్టర్ చూస్తుంటే అప్సరా రాణికి అద్భుతమైన పాత్ర లభించినట్టుగా కనిపిస్తోంది. థ్రిల్లింగ్ కాన్సెప్ట్, డిఫరెంట్ కంటెంట్, సగటు ప్రేక్షకుడిని కట్టిపడేసే సన్నివేశాలతో ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సారథి స్టూడియోస్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. చివరిదశలో పనుల్లో ఉన్న ఈ సినిమాపై అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఈచిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయరామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ భాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంలో వరుణ్ సందేశ్ రోల్ మాస్ ఆడియన్స్‌కి పూనకాలు తెప్పిస్తుందట. ఈ మూవీకి వెంగి సంగీతాన్ని అందించగా.. ఆర్య సాయికృష్ణ కెమెరామెన్‌గా పని చేశారు. రామ్ ప్రసాద్ మాటలు అందించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చాణక్య, ఎడిటర్‌గా జేపీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అతి త్వర్లో రిలీజ్ డేట్ అనౌన్స్ చేయనున్నారు.



# 'పేక మేడలు' నుంచి ఆడ పిల్ల సాంగ్

'నా పేరు శివ', 'అంధగారం' తదితర హిట్ చిత్రాల్లో నటించిన వినోద్ కిషన్‌ను 'పేక మేడలు'తో హీరోగా పరిచయం చేస్తూ అనూష కృష్ణ హీరోయిన్‌గా నటిస్తున్న సినిమా పేక మేడలు. ఎవరికి చెప్పొద్దు సినిమాతో క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్ సంస్థను స్థాపించి విజయాన్ని అందుకొని ఇప్పుడు పేక మేడలు సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. గతంలో ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ఫస్ట్ సాంగ్‌కు అనూహ్య స్పందన లభించింది. రీసెంట్‌గా హీరో వినోద్ కిషన్ చేసిన వినూత్న ప్రమోషనల్ విడియో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ సినిమాలోని రెండవ సింగిల్ ఆడపిల్ల సాంగ్ విడులైంది. 'ఆనందం అత్తకు స్వాహా మనశాంతి మామకు స్వాహా ఆడదాని జన్మంతా స్వాహా' అంటూ సాగే ఈ సాంగ్ సింగర్ సాకే రాజశేఖర్ గారు పాడగా లిరిక్స్ రాసింది భార్గవ కార్తీక్. స్మరణ్‌సాయి అందించిన మ్యూజిక్ చాలా ఎట్రాక్టివ్‌గా కొత్తగా ఉంది. ఈపాట అధ్యంతం కొత్తగా, వైవిధ్యంగా చిత్రీకరించినట్లుగా తెలుస్తోంది. ఒకమంచి కాన్సెప్ట్, కంటెంట్ ఉన్న స్టోరీగా ఈ సినిమా కచ్చితంగా మంచి విజయం సాధిస్తుంది. ఈ సినిమా జులై 19న విడుదల చేస్తున్నట్లు తెలిపారు మూవీ టీం. నటీనటులు: వినోద్ కిషన్, అనూష కృష్ణ, రితిక శ్రీనివాస్, జగన్ యోగిరాజ్, అనూష నూతల, గణేష్ తిప్పరాజు, నరేన్ యాదవ్. నిర్మాణం: క్రేజీ యాంట్స్ ప్రొడక్షన్స్, నిర్మాత: రాకేష్ వర్రే, రచయిత, దర్శకుడు: నీలగిరి మామిళ్ల, డిఒపి: హరిచరణ్ కె., ఎడిటర్: సృజన అడుసుమిల్లి, హంజా అలీ, సంగీత దర్శకుడు: స్మరణ్ సాయి, లైన్ ప్రొడ్యూసర్: అనూషా బోరా, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్:కేతన్ కుమార్, పిఆర్ఒ: మధు విఆర్.





మీనాక్షి చౌదరి నయా లుక్

# 'మహారాజ' బ్లాక్ బస్టర్ హిట్

వర్సటైల్ యాక్టర్ విజయ్ సేతుపతి కెరీర్‌లో 50వ చిత్రంగా తెరకెక్కిన 'మహారాజ' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. పూర్తి క్రైమ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా వచ్చిన 'మహారాజ' చిత్రాన్ని దర్శకుడు నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాలో విజయ్ సేతుపతి యాక్టింగ్‌తో పాటు స్క్రీన్‌ప్లేకు మంచి మార్కులు పడ్డాయి. ఈ సినిమాను దర్శకుడు నిథిలన్ సామినాథన్ మలిచిన తీరును ప్రేక్షకులు ఫిదా అయ్యారు. దీంతో ఈ సినిమా సాలిడ్ వసూళ్లతో మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ సినిమా తరువాత నిథిలన్ తన నెక్స్ట్ ప్రాజెక్టును రెడీ చేసే పనిలో పడ్డారట. ఇప్పటికే తన నెక్స్ట్ మూవీకి సంబంధించి ఓ స్టోరీలైన్‌ను స్టార్ హీరోయిన్ నయనతారకు వినిపించాడట ఈ డైరెక్టర్. లెడీ ఓరియెంటెడ్ సినిమా కావడం, స్టోరీలైన్ కూడా సూపర్‌గా ఉండటంతో నయనతార ఈ సినిమాకు ఒకే చెప్పిందట. దీంతో ఈ సినిమా స్క్రిప్టును పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నాడట ఈ డైరెక్టర్. ఇక నయనతార త్వరలోనే ఓ లేడీ ఓరియెంటెడ్ సినిమాలో నటించనుందనే టాక్ సినీ వర్గాలోలన జోరుగా వినిపిస్తోంది. మరి ఈ సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఎప్పుడు వస్తుందో చూడాలి.



# 'తిరగబడర సామీ' ట్రైలర్ లాంచ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ సింగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ ట్రైలర్‌ని గ్రాండ్‌గా లాంచ్ చేశారు. పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్స్‌తో మొదలైన ట్రైలర్ ఆద్యంతం ఆకట్టుకుంది. మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, ఎంటర్‌టైన్మెంట్ హైలెట్‌గా నిలిచాయి. రాజ్‌తరుణ్ యాక్షన్ మునుపెన్నడూ కనిపించని యాక్షన్ అవతార్‌లో అదరగొట్టారు. తన ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్ హైలీ ఎనర్జిటిక్‌గా వుంది. హీరోయిన్ మాల్విమల్హోత్రా క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా డిజైన్ చేశారు. మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే క్యారెక్టర్స్ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా



వున్నాయి. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో తరుణ్ మాట్లాడుతూ, ఈ సినిమాకి అందరం ప్రాణం పెట్టి చేశాం. మా అందరికంటే ఎక్కువ కష్టపడింది డీవోపీ జవహర్ రెడ్డి. ఆయన లేకపోతే సినిమా ఇంత అద్భుతంగా వచ్చేది కాదు. ఈ సినిమాలో నన్ను పార్ట్ చేసిన నిర్మాత శివగారికి థాంక్‌యూ అన్నారు. డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి మాట్లాడుతూ, ఎమోషనల్‌గా వుంది. 2004 ఇదే రోజున యజ్ఞం విడుదలై నా జీవితాన్ని మలుపు తిప్పింది. అదే రోజున ఈ ట్రైలర్ రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది అన్నారు. మాల్వి మల్హోత్రా మాట్లాడుతూ, ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. ఇది చాలా బ్యూటీఫుల్ కథ. ఇందులో చాలా మంచి పాత్ర చేశాను. ఇందులో బాలకృష్ణ ఫ్యాన్‌గా కనిపిస్తా. ఈ సినిమాతో తెలుగులో పరిచయం కావడం ఆనందంగా వుంది అన్నారు. నిర్మాత మల్కాపురం శివకుమార్ మాట్లాడుతూ, ఈ సినిమాలో పని చేసిన అందరికీ పేరుపేరున ధన్యవాదాలు. రవికుమార్‌చౌదరి కథ చెప్పిన వెంటనే చాలా నచ్చింది. రాజ్‌తరుణ్ బావుంటుందని వారు ఒప్పుకోగానే సినిమా స్టార్ట్ చేశాం. జెబి అద్భుతంగా నేపథ్య సంగీతం చేశారు. జవహర్‌రెడ్డి చాలా మంచి విజువల్స్ ఇచ్చారు. నేను ప్రతి సినిమాలో కొత్తవారిని పరిచయం చేస్తుంటాను. మాల్వి ఈ సినిమాతో తెలుగు తెరకి ఎంట్రీ అవుతున్నారు. ఈ పాత్రని చాలా చక్కగా చేశారు. మంచి సినిమా ప్రేక్షకులకు అందివ్వాలని టీం అంతా సమిష్టి కృషితో పనిచేశాం. రాజ్‌తరుణ్ యాక్షన్‌పాత్రలో చాలా కొత్తగా కనిపిస్తారు. సైలెంట్‌గా మొదలై వైలెంట్ ముగింపు వుంటుంది. ఈ నెలలోను సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తాం అన్నారు.

# ఫిబ్రవరి 14న 'లైలా'

ఇది నిజంగా సర్‌ప్రైజింగ్, డేరింగ్ స్టెప్. ఈ జనరేషన్ హీరోలెవరూ లేడీ క్యారెక్టర్ చేయడానికి సాహసం చేయరు. అయితే, డిఫరెంట్ జానర్‌ల చిత్రాలను చేస్తున్న మాస్ విశ్వక్సేన్, షైన్ స్క్రీన్స్ సాహు గారపాటి నిర్మిస్తున్న తన లేటెస్ట్ మూవీ 'లైలా'లో మ్యాన్ అండ్ విమన్ కనిపించనున్నారు. రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకుడు. విశ్వక్సేన్‌ను లైలాగా మునుపెన్నడూ లేని క్యారెక్టర్‌లో ప్రజెంట్ చేయడానికి పవర్‌ఫుల్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. బ్రేవ్ అండ్ టఫ్ క్యారెక్టర్‌ని అంగీకరించడం మెంటల్‌గా ఫిజికల్‌గా ఛాలెంజ్‌తో కూడుకున్నది. మేకర్స్ లైలా ఐలుక్‌ని రిలీజ్ చేశారు. విశ్వక్‌సేన్ లైలాగా ఛార్మింగ్ లుక్‌తో అదరగొట్టారు. విశ్వక్సేన్‌కి ఇది బ్యూటీఫుల్ మేకోవర్. అతను పర్ఫెక్ట్‌గా విమన్‌లా కనిపించిన లుక్ అద్భుతంగా ఉంది. ఫిమేల్ గెటప్‌లా మరే యాక్టర్ కనిపించి ఉండరనడంలో సందేహం లేదు. ఆ పాత్రకు ఆయన ఎంత అద్భుతంగా సూట్ అయ్యాడో ఆ కళ్లను చూస్తేనే అర్థమవుతుంది. లైలాగా విశ్వక్సేన్ కంప్లీట్ ఫేస్‌ని చూసేందుకు ఎక్సయిమెంట్ మరింతగా పెంచింది. ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ముహుర్తపు సన్నివేశానికి దర్శకుడు కె.రాఘవేంద్రరావు క్లాప్ ఇవ్వగా హరీష్ శంకర్ కెమెరా స్విచాన్ చేశారు. స్క్రిప్ట్‌ను నిర్మాతలు వెంకట సతీష్ కిలారు, జెమినీ కిరణ్ మేకర్స్ హ్యాండోవర్ చేశారు.



హై ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందనున్న ఈ సినిమాతో ఆకాంక్ష శర్మ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. లైలా సినిమా కోసం టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. రిచర్డ్ ప్రసాద్ డీవీపీ కాగా, వాసుదేవ మూర్తి రైటర్. తనిష్క్ బాగ్చి, జిబ్రాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, అన్వర్ అలీ ఎడిటర్. బ్రహ్మకడలి ఆర్ట్ డైరెక్టర్. 'లైలా' మూవీ ఫిబ్రవరి14న వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. తారాగణం: విశ్వక్‌సేన్, ఆకాంక్షశర్మ. బ్యానర్: షైన్ స్క్రీన్స్ నిర్మాత: సాహు గారపాటి, దర్శకత్వం: రామ్‌నారాయణ్ రైటర్: వాసుదేవమూర్తి, సంగీతం: తనిష్క్‌బాగ్చి, జిబ్రాన్, సినిమాటోగ్రాఫర్: రిచర్డ్‌ప్రసాద్ ఆర్ట్ డైరెక్టర్: బ్రహ్మకడలి ఎడిటర్: అన్వర్‌అలీ.

# 'చిట్టి పొట్టి' గ్లిమ్స్‌కు అనూహ్య స్పందన!

భాస్కర్ గ్రూప్ ఆఫ్ మీడియా బ్యానర్‌పై భాస్కర్ యాదవ్ దాసరి దర్వకత్వం వహిస్తూ నిర్మించిన చిత్రం చిట్టి పొట్టి. రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

అన్నా చెల్లెలి అనుబంధంతో నడిచే ఈ సినిమాలో భావోద్వేగాలు, తెలుగుదనం అనురాగాలు, అప్యాయతలు ఉంటాయి. మూడు తరాలలో చెల్లెలుగా, మేనత్తలుగా, బామ్మగా .. ఒక ఆడబిడ్డకి పుట్టింటి పైన ఉన్న ప్రేమ, మమకారంను తెలిపే చిత్రం. ప్రతి ఇంట్లో ఉండే ఆడపిల్ల విలువ తెలియజేసే సినిమా ఇది. చిట్టి పొట్టి టైటిల్, మోషన్ పోస్టర్‌కు చక్కటి ఆదరణ లభించింది. అలాగే ఇటీవల విడుదల చేసిన ఈ చిత్ర గ్లిమ్స్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. సోషల్ మీడియాలో గ్లిమ్స్‌లోని డైలాగ్స్ వైరల్ అవ్వడం విశేషం. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అవుతుందని దర్శక నిర్మాత భాస్కర్ యాదవ్ దాసరి తెలిపారు.

నటీనటులు: రామ్ మిట్టకంటి, పవిత్ర, కస్వి, కాంతమ్మ, ఆచారి, హర్ష, సతీష్, రామకృష్ణ, సరళ.

సాంకేతిక నిపుణులు: కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నిర్మాత: భాస్కర్ యాదవ్ దాసరి. సంగీతం: శ్రీవెంకట్ ఎడిటర్: బాలకృష్ణ బోయ కెమెరా: మల్హర్భట్ జోషి పిఆర్ఒ: లక్ష్మినివాస్ తదితరులు.



# ఆగస్టు 2న 'ఆపరేషన్ రావణ్'

రక్షిత్ అట్లూరి హీరోగా రాధికా శరణ్ కుమార్ ముఖ్య పాత్రలో నటిస్తున్న కొత్త సినిమా 'ఆపరేషన్ రావణ్'. ఈ చిత్రాన్ని ధ్యాన్ అట్లూరి నిర్మాణంలో న్యూ ఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా దర్శకుడు వెంకట సత్య తెలుగు, తమిళ భాషల్లో రూపొందిస్తున్నారు. సంగీర్తన విపిన్ హీరోయిన్‌గా నటిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'ఆపరేషన్ రావణ్' సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని ఆగస్టు 2న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు వారు వెల్లడించారు.



'ఆపరేషన్ రావణ్' రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌పై ఓ సైకో స్టోరీ అనే క్యాప్షన్ పెట్టారు. యాక్షన్ సీక్వెన్సులోని హీరో రక్షిత్ అట్లూరి స్టిల్‌తో డిజైన్ చేసిన ఈ పోస్టర్ ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తోంది. ఆపరేషన్ రావణ్ సినిమాలో రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, తమిళ నటుడు విద్యాసాగర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విజయంపై మూవీ టీమ్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. నటీనటులు: రక్షిత్ అట్లూరి, సంగీర్తన విపిన్, రాధికా శరత్ కుమార్, చరణ్ రాజ్, కాంచి, రాకెట్‌రాఘవ, రఘు కుంచె, కెఎ పాల్ రాము, విద్యా సాగర్, టివి5 మూర్తి, కార్తీక్ తదితరులు. సంగీతం: శరవణ వాసుదేవన్, డైలాగ్స్, లక్ష్మీలోహిత్‌పూజారి, ఎడిటర్: సత్య గిద్దుటూరి, ఆర్ట్:నాని.టి, ఫైట్స్: స్టంట్ జాషువా, కొరియోగ్రఫీ: జేడి, ఛాయాగ్రహణం: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: శ్రీపాల్ చొల్లేటి, పిఆర్ఒ:జెఎస్‌కె మీడియా, నిర్మాత: ధ్యాన్ అట్లూరి, రచన-దర్శకత్వం: వెంకట సత్య.

# 'కుబేర ఫస్ట్ లుక్ విడుదల

నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిల్మ్ మేకర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ సోషల్ డ్రామా 'కుబేర' మోస్ట్ ఎవెయిటింగ్ పాన్ ఇండియన్ చిత్రాలలో ఒకటి. ఈ చిత్రం నుంచి రష్మిక మందన్న అఫీషియల్ ఫస్ట్‌లుక్ గ్లింప్సస ఇంటర్నెట్‌లో సంచలనం క్రియేట్ చేస్తూ మాగ్నం ఓపస్ కోసం ఎక్సయిట్మెంట్‌ని మరింతగా పెంచింది. అఫీషియల్ లుక్‌ని 5 జులై 2024న లాంచ్ చేస్తుండగా, మేకర్స్ విడుదల చేసిన పోస్టర్‌లో రష్మిక క్యారెక్టర్ పింక్ కలర్ సూట్ ధరించి, ఆమె వెనక సూట్‌కేస్‌ని లాగుతున్నట్లు ప్రెజెంట్ చేసింది. కొత్త పోస్టర్‌ని విడుదల చేయడంతో పూర్తి లుక్‌ని చూడాలనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే కుబేర నుంచి విడుదలైన సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని ఫస్ట్ లుక్‌లు దేశవ్యాప్తంగా ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనలు అందుకున్నాయి. శేఖర్‌కమ్ముల కుబేరలో ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, రష్మి మందన్న, జిమ్ సర్భ్ వంటి ప్రముఖ తారాగణం నటిస్తోంది. శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పి, అమి గోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'శేఖర్ కమ్ముల కుబేర' పాన్ ఇండియా మల్టీ లాంగ్వేజ్ ఫిల్మ్ తమిళం, తెలుగులో ఏకకాలంలో షూటింగ్



4-7pg5.qxd:4-7pg5.qxd 01/01/01 6:41 AM Page 1



# రాజ్యాంగంపై ఇదేనా మీ గౌరవం?




## విపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపరిచాయి: ప్రధాని మోడీ

### రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానాన్ని అడ్డుకున్న విపక్షాలు, వాకౌట్

**న్యూఢిల్లీ, జులై 3:** రాజ్యసభలో మోడీ ప్రసంగిస్తుండగా ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి. దీంతో ఛైర్మన్ ధన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు తమ ప్రవర్తనతో రాజ్యసభను అవమానపర్చాయని ప్రధాని మోడీ దుయ్యబట్టారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోడీ నేడు రాజ్యసభలో సమాధానమిచ్చారు. అయితే, ఆయన మాట్లాడుతుండగా.. విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తూ వాకౌట్ చేశాయి. దీనిపై ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, ప్రధాని మోడీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. వారు రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తున్నారంటూ ఛైర్మన్ దుయ్యబట్టారు. ప్రధాని మోడీ ప్రసంగంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష నేతకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ విపక్ష ఎంపీలు గట్టిగట్టిగా నినాదాలు చేశారు. వారి ఆందోళన నడుమే మోడీ ప్రసంగం కొనసాగించగా.. ప్రతిపక్ష ఎంపీలు సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో మోడీ ప్రసంగాన్ని నిలిపివేశారు. ఈ పరిణామలపై రాజ్యసభ ఛైర్మన్ మాట్లాడుతూ.. 'విపక్ష నేతలు సభను కాదు. మర్యాదను విడిచివెళ్లారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించారు. సభలో ప్రతి సభ్యుడికి అకాశం ఇస్తున్నాం. కానీ, వారు రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్నారు. రాజ్యాంగంపై హేళనగా ప్రవర్తించడం సమంజసం కాదు. రాజ్యాంగం అనేది చేతిలో పుస్తకం కాదు. జీవితానికి మార్గదర్శకం' అని విపక్షాలపై మండి పడ్డారు. అనంతరం మోడీ తన ప్రసంగాన్ని కొనసాగించారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న పార్టీ వరుసగా మూడోసారి విజయం సాధించింది. ఇది సాధారణ విషయం కాదు. పదేళ్లుగా సేవ భావంతో ఎన్డీయే ముందుకెళ్తోంది.

మాపాలనను ప్రజలు మరోసారి సమర్థించారు. దేశానికి సేవచేసే వారినే ప్రజలు ఆశీర్వదించారు. మాపై వారు చూపిన విశ్వాసానికి గర్వంగా సేవచేసే ఓటర్ల సంక్షేమానికి ప్రాధాన్యమిచ్చి.. విభజన ఎజెండాను ఓడించారు. ఈ పరిణామాలతో కొందరు అసంతృప్తిగా ఉన్నారు. దేశ ప్రజలు నిర్ణయాన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఫలితాలు వచ్చినప్పటి నుంచి ఓ కాంగ్రెస్ నేత పదే పదే మమ్మల్ని 'మూడో వంతు ప్రభుత్వం' అని మోడీ కాంగ్రెస్‌ను దుయ్యబట్టారు. విపక్షాల హయాంలో రిమోట్ కంట్రోల్ పాలన నడిచేదంటూ సోనియాగాంధీని ఉద్దేశిస్తూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగంపై దాడి చేస్తున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణలను ప్రధానితిప్పికొట్టారు. 'రాజ్యాంగం అంటే కేవలం ఆర్టికల్స్ అనుసరించడం మాత్రమే కాదు. అది లైట్‌హౌస్‌లా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలుజరపాల్లి అని మోడీ వివరించారు. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను పది నుంచి ఐదో స్థానానికి తీసుకొచ్చామని.. రానున్న ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థను మూడో స్థానానికి చేరుస్తామన్నారు.



## డిక్టేటర్ ఎవరో ఇప్పుడు చెప్పండి

### మోడీ, రాహుల్ విడియోలు షేర్ చేసిన బిజెపి

**న్యూఢిల్లీ, జులై 3:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతోంది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర విపక్ష నేతలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని మోడీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య ప్రసంగాన్ని కొనసాగించారు. ఈ నేపథ్యంలో మోడీ, రాహుల్ లోక్‌సభలో వ్యవహరించిన తీరును చూపిస్తూ బిజెపి కొన్ని దృశ్యాలను సామాజిక మాధ్యమాల్లో పోస్టుచేసింది. వీటిని చూస్తే నియంతలా ప్రవర్తించేది ఎవరో తెలుస్తుందని వ్యాఖ్యానించింది. రెండు విరుద్ధమైన దృశ్యాలివి. మొదటి వీడియోలో సభలో నిబంధనలు ఉల్లంఘించాలని, వెల్‌వైపు దూసుకెళ్లాలని, ప్రధాని ప్రసంగానికి ఆటంకం కలిగించాలని రాహుల్ ఎంపిలకు సూచిస్తున్నారు. మరోవైపు ఇంకో వీడియోలో తనకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఎంపికీ ప్రధాని మోడీ తాగేందుకు నీరు అందించారు. ఇక్కడ నియంత ఎవరు? అసలు రాహుల్‌కు లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత ఉందా? అని బిజెపి నేత షెహజాద్ పూనావాలా విమర్శించారు. ఆయన షేర్ చేసిన ఒక వీడియోలో విపక్ష ఎంపిలకు రాహుల్ ఏవో సూచనలు చేయడం కనిపిస్తోంది. ఇంకోదాంట్లో ఒక ఎంపికి మోడీ మంచినీటి గ్లాసు అందించగా సదరు నేత సున్నితంగా తిరస్కరించారు. కానీ పక్కనే ఉన్న మరో విపక్ష ఎంపి మాత్రం ఆ గ్లాసు తీసుకుని, మంచినీళ్లు తాగారు. లోక్‌సభలో రాహుల్ చేసిన ప్రసంగంపై మోడీ తీవ్ర విమర్శలు చేశారు. ఆయనది పిల్లచేష్ట అని, వంద సీట్లు గెలుచుకోకపోయినా, తమపై గెలిచినట్లు చూపించుకోవాలని అనుకుంటున్నారని దుయ్యబట్టారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా ఓటమి చవిచూడాల్సి వచ్చినందుకు కొందరు పడుతున్న బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. వారు ఆత్మ విమర్శ చేసుకోకుండా, అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మోడీ వ్యాఖ్యలపై ఖర్గే ధ్వజం

### నీట్‌నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ప్రధాని యత్నం: అఖిలేష్



**న్యూఢిల్లీ, జులై 3 :** కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. 2021లో రైతులు నిరసన చేపట్టినప్పుడు అదే మాట అన్నారని, మళ్లీ అదే మాట అంటూ అవమానిస్తున్నారన్నారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్లచేష్టలు అని ప్రధాని నరేంద్రమోడీ అన్న వ్యాఖ్యలపై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. లోక్‌సభలో ప్రధాని మాట్లాడుతూ.. విపక్షనేత రాహుల్ గాంధీవి పిల్ల చేష్టలు అని ఎద్దేవా చేశారు. కేవలం సానుభూతి పొందడం కోసమే సభలో కాంగ్రెస్ కొత్త నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. 'దేశంలో ఆర్థిక అరాచకత్వం సృష్టించాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఓటమిని అంగీకరించకుండా అహంకారంతో ప్రవర్తిస్తోంది. ఒబిసిలను దొంగలుగా సంభోదించినందుకు వారికి శిక్షపడింది. దేశ అత్యున్నత న్యాయస్థానంపై బాధ్యతారాహిత్య వ్యాఖ్యలకు వారు క్షమాపణ చెప్పాల్సి వచ్చింది. సందర్భానికి తగ్గట్టు స్వరం మార్చే అలాంటి నేత ఇలాంటి అరాచకమైన మార్గాన్ని ఎంచుకోవడం.. దేశాన్ని ఇబ్బందుల్లోకి నెట్టేయడమే.. వారి మాటతీరు, వ్యవహార శైలి బాగా లేదు. సభలో ఉన్నట్టుండి ఎవరివద్దకో వెళ్లి కౌగిలించుకుంటారు..లేదంటే సభలో కూర్చొని కన్నుకొడతారు.

60ఏళ్ల దేశాన్ని పాలించిన పార్టీకి అనుభవజ్ఞులైన నాయకులున్నా అరాచక, అబద్ధాల రహదారిపై వెళ్లాలనుకోవడం అత్యంత ఆందోళన కరం. అందుకే వారితో ఒరిగేదేమీ లేదని ప్రజలు కాంగ్రెస్‌ను తిరస్కరించార్లుఅని మోడీ అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు స్పందిస్తూ.. ఈ ఎన్నికల్లో 140కోట్ల మంది భారతీయులు మీతో ఒరిగిం దేమీ లేదని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలియజేశారని విమర్శించాయి. కాంగ్రెస్‌ను 'పరాన్న జీవి' అంటూ మోడీ చేసిన వ్యాఖ్యలపై ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎక్స్ వేదికగా స్పందించారు. 2020-21లో రైతుల నిరసన సమయంలో వారిని ఉద్దేశించి మోడీ అదే పదాన్ని ఉపయోగించారు. ఈ రోజు కాంగ్రెస్‌ను అలాగే అవమానిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో 140 కోట్ల మంది భారతీ యులు మీ ప్రభుత్వంతో ఒరిగిందేమీలేదని చెప్పకనే చెప్పారు. మోడీజీ మీరు ముందు ప్రజలు మనో భావాలను అర్థం చేసుకోండి. నియంతృత్వాన్ని వదిలివేయండి' అని కాంగ్రెస్ చీఫ్ పేర్కొన్నారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ స్పందిస్తూ.. నీట్‌పై ఎవరూ ప్రశ్నలు వేయకూ డదని ప్రధాని ఈ విషయాలన్నీ మాట్లాడుతు న్నారు. పిల్ల చేష్టలు అని మాట్లాడేవారే పిల్ల చేష్టలు చేస్తుంటారు. ఎందుకంటే ప్రజలు ఎన్నుకున్న నాయకుల గురించి ఇటువంటి వ్యాఖ్యలు చేయకూడదని వారికి తెలియదు. కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటికీ ఎంతో మంది చేతకాని పిల్లలు ఉన్నారు. వారు దేశ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోలేర్లు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

# హత్రాస్ తొక్కిసలాట అనంతరం బాబా ఎక్కడ?



**లక్నో, జులై 3:** హత్రాస్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కన్పించకుండా పోయిన భోలే బాబా కోసం గాలిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో భోలే బాబా సత్సంగ్ కార్యక్రమం పలు కుటుం బాల్లో తీరని విషాదం నింపింది. బాబా పాద దూళి కోసం జనం ఒక్కసారిగా ఎగబడడంతో భారీ తొక్కిసలాట చోటు చేసుంది. ఈ ఘటనలో మృతుల సంఖ్య 121కి చేరింది. కాగా.. ఈ విషాదం తర్వాత భోలే బాబా ఆ చూకీ తెలియ రావట్లేదు.

ఆయన కోసం పోలీసులు గాలిస్తున్నారు. 'తొక్కిసటాల తర్వాత ఘటన జరిగిన క్యాంపస్‌లో భోలే బాబా కన్పించలేదు. ఆయన ఇక్కడ లేర్లు అని డీఎస్పీ సునీల్‌కుమార్ వెల్లడిం చారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్నది ఇంకా తెలియ రాలేదు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సత్సంగ్ నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. ముఖ్య సేవాదార్ దేవ్‌ప్రకాశ్ మధుకర్, ఇతర ఆర్గనైజర్ల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. బాబా పేరును ఇందులో పేర్కొనలేదని పోలీసులు తెలిపారు.

**సత్సంగ్‌కు 2.5 లక్షల మంది..**

హత్రాస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలోని ఓ ఖాళీ ప్రదేశంలో తాత్కాలిక షెడ్లు వేసి ఈ సత్సంగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 80 వేల మంది వరకు హాజరయ్యేందుకు పోలీసులు అనుమతినిచ్చారు. కానీ 2.5 లక్షల మందికిపైగా వచ్చినట్లు ఎఫ్‌ఐఆర్‌లో పేర్కొన్నారు. ఈఘటనపై దర్యాప్తు నిమిత్తం ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. మరోవైపు, హాథ్రస్ ఘటనపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. గతంలో జరిగిన తొక్కిసలాట ఘటనల నుంచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని, దీనిపై కఠిన మార్గదర్శకాలు జారీ చేయాలని పిటిషన్ అభ్యర్థించారు. అటు ఘటనపై సిబిఐ దర్యాప్తు చేపట్టాలని అలహాబాద్ హైకోర్టులో మరో వ్యాజ్యం దాఖలైంది.



## 17.42 గంటల్లో ఇంగ్లిష్ ఛానల్ ఈదిన భారతీయ మాతృమూర్తి

**న్యూఢిల్లీ, జులై 3:** ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదిన మొదటి భారతీయ మాతృమూర్తిగా మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన తన్వీ చవాన్ దేవరె (33) రికార్డు సృష్టించారు. బ్రిటన్‌లోని డోవర్ నుంచి ఫ్రెంచ్ తీరం వరకు 42 కిలోమీటర్ల దూరాన్ని ఇద్దరు పిల్లల తల్లి అయిన తన్వీ 17.42 గంటల్లో చేరుకున్నారు. జూన్ 29 ఉదయం 8 గంటలకు ప్రారంభించి, మధ్యలో ఎలాంటి విశ్రాంతిలేకుండా లక్ష్యం పూర్తి చేశారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్‌లను వేరుచేసే ఇంగ్లిష్ ఛానల్‌ను ఈదడం చాలా కష్టమైన ప్రక్రియ. ఇందుకోసం ప్రతిరోజు 8 నుండి 10 గంటల పాటు అభ్యాసం చేసినట్లు తన్వీ తెలిపారు. 16 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత ఉన్న చల్లటి నీటిలో ప్రయాణాన్ని మొదలుపెట్టినప్పుడు ఎన్నో అడ్డంకులు ఎదురయ్యాయని వివరించారు.

# 132 సీట్ల బస్సు.. విమానం తరహాలో సౌకర్యాలు

## పైలట్ ప్రాజెక్టుపై నితిన్ గడ్కరీ!



**న్యూఢిల్లీ, జులై 3:** వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యం రహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యం అనేది దేశంలో అతిపెద్ద సమస్యగా మారిందని, ఈ నేపథ్యంలో వ్యక్తిగత, ప్రజా రవాణాను మరింత సౌకర్యవంతంగా మార్చేందుకు కాలుష్యరహిత మార్గాలను అన్వేషిస్తున్నామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఓ జాతీయ వార్తా ఛానల్ ఇటీవల నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. 132 సీట్లతో కూడిన బస్సులను అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇందుకోసం నాగ్‌పూర్‌లో పైలట్ ప్రాజెక్టు కొనసాగుతోందని చెప్పారు. 'కాలుష్యం ముప్పును ఎదుర్కొనేందుకు దిగుమతి ప్రత్యామ్నాయం, కాలుష్య రహితం ఇంధనం, స్వదేశీ పరిజ్ఞానం, తక్కువ ఖర్చు వంటి పరిష్కార మార్గాలు అవసరం. ఇప్పటికే ఎలక్ట్రిక్ వాహనాలు వచ్చాయి. వందల సంఖ్యలో ఇథనాల్ పంపులు ఏర్పాటు కానున్నాయి. రూ. 120 లీటరు పెట్రోల్‌కు ఖర్చుపెట్టే బదులు.. రూ.60తో ఇథనాల్ వాడొచ్చు. డీజిల్ బస్సు కి.మీ. ప్రయాణానికి రూ.115 ఖర్చు అవుతుంది. అదే ఎలక్ట్రిక్ ఏసీ బస్సుకు రూ.50 నుంచి రూ.60 అవుతుంది. దీంతో టికెట్ ధర 15 నుంచి 20 శాతం తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ వెల్లడించారు. 'చెక్ రిపబ్లిక్ వెళ్లినప్పుడు అక్కడ మూడు బస్సులు కలిపి ఒకే ట్రాలీ బస్సుగా ఉండటం చూశాను. ఇక్కడ కూడా టాటా సహకారంతో నాగ్‌పూర్‌లో ఓ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాం. మన ప్రాజెక్టులోనూ 132 మంది కూర్చునే విధంగా బస్సును రూపొందిస్తున్నాం. 40 కి.మీ. దూరంలో వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40 సెకన్ల పాటు ఛార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. దూరం వెళ్లాక ఛార్జింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. కేవలం 40సెకన్ల పాటు చార్జింగ్ చేస్తే మరో 40 కి.మీ. వెళ్లొచ్చు. దీంతో కి.మీ. ఖర్చు రూ. 35 నుంచి రూ. 40 మాత్రమే అవుతుంది' అని కేంద్ర మంత్రి తెలిపారు.

సౌకర్యాలు : 'ఈ బస్సులో విమానంలోలా సీటింగ్,ఎసీ, సీటు ముందు ల్యాప్ టాప్ పెట్టుకొనే సౌలభ్యం ఉండాలని సూచించా. ఎయిర్ హోస్టెస్ మాదిరిగా పండ్లు, ప్యాక్ చేసిన ఆహారం, శీతల పానీయాలు అందించేందుకు 'బస్ హోస్టెస్' ఉంటారు. డీజిల్ బస్సుతో పోలిస్తే దీని నిర్వహణకు 30 శాతం ఖర్చు తగ్గుతుందని అంచనా వేస్తున్నాం. ఒకవేళ సోలార్ పవర్ వినియోగిస్తే ఈ ఖర్చు మరింత తగ్గుతుంది' అని నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఇలా దేశంలో కాలుష్యరహిత రవాణా సదుపాయాలను మరింత మెరుగుపరిచేందుకు అనేకమార్గాలు అన్వేషిస్తున్నామని చెప్పారు.



కర్ణాటక ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం చిక్‌మగళూరులో సైకిల్ ప్రదర్శన జరిపిన బిజెపి కార్యకర్తలు

# ఎగువసభలో విపక్షంతో కలిసి వాకౌట్‌చేసిన ఒకప్పటి మిత్రపక్షం



**న్యూఢిల్లీ,జులై 3:** ఒకప్పుడు బిజెపికి మిత్రపక్షంగా ఉన్న నవీన్‌పట్నాయక్ ఆధ్వర్యంలోని బిజు జనతాదళ్ ఈసారి ప్రతిపక్షంతో జతకలిసింది. రాజ్యసభలో ప్రతిపక్షాల వాకౌట్ సందర్భంగా ఇతర విపక్షనేతలతోకలిసి బిజెడి ఎంపిలు సైతం వాకౌట్‌చేసారు. పార్టీకి రాజ్యసభలో తొమ్మిది మంది ఎంపిలున్నారు. యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీపైచేసిన వ్యాఖ్యలకు నిరసనగా విపక్షం మొత్తం వాకౌట్‌చేసింది. ఈ వ్యక్తులు ప్రభుత్వాలను ఆటోపైలట్; రిమోట్‌పైలట్ మాదిరిగా నడపాలని భావిస్తున్నారని, పనిచేసి మన్ననలు పొందడంపై వారికి నమ్మకం ఉండదని, వారికి ఎలా వేచిచూడాలో బాగా తెలుసునని ప్రధానిమోడీ సోనియానుద్దేశించి చేసిన వ్యాఖ్యలపై విపక్షం పెద్దపెట్టున నినాదాలుచేస్తూ వాకౌట్‌చేసింది. రాజ్యసభలో విపక్షనేత మల్లిఖార్జున్‌ఖర్గే జోక్యంచేసుకుంటానని అనుమతించాలని ఛైర్మన్ జగదీప్ ధంకర్‌ను కోరితే ఆయన మీ వైఖరి సజావుగా లేదంటూ తిరస్కరించారు. దీనితో మొత్తం బిజెపితోపాటు మొత్తం విపక్ష సభ్యులాంతా వాకౌట్‌చేసారు. గడచిన ఏడాది కాలంగా నవీన్‌పట్నాయక్ బిజెడి పార్టీ వివాదాస్పద బిల్లులు రాజ్యసభలో ఆమోదించుకోడానికి బిజెపికి ఉపయోగపడింది. అయితే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారుపోటీచేయడంతో బిజెపి అధికారంలోకి వచ్చింది. పార్టీకి లోక్‌సభలోకూడా ఒక్కస్థానం కూడారాలేదు. మొత్తం 12స్థానాలు కోల్పోయింది. పట్నాయక్ 24 ఏళ్ల రాష్ట్ర నాయకత్వానికి గండిపడింది. జమ్ము కాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఏర్పాటు, యుఎపిఎ చట్టానికి సవరణలు, సమాచారహక్కు చట్టం, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌కు రాజధాని అధికారులపై పూర్తిపట్టు కల్పిస్తూజారీచేసిన బిల్లులకు మద్దతు పలికింది. ఈసారి మాత్రం రాజ్యసభలో బిజెపి, కాంగ్రెస్‌లతో అంటీముట్టనట్లు వ్యవహరిస్తోంది. కేంద్రానికి అంశాలవారీగా మద్దతిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత పట్నాయక్ తన ఎంపిలందరినీ మరింత పటిష్టమైన ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు. బిజెడి రాజ్యసభా పక్ష నాయకుడు సస్మిత్‌పాత్రా మాట్లాడుతూ ఒడిశా ప్రయోజనాలనునిర్లక్ష్యంచేస్తున్న కాంగ్రెస్‌పై పోరాటం తప్పదని అన్నారు. కేవలం కీలక అంశాలపై మాట్లాడమే కాదు, ఒడిశా ప్రయోజనాలను విస్మరిస్తే తప్పకుండా ప్రతిఘటిస్తామన్నారు. బిజెడి ఎంపిలకు స్పష్టమైన ఆదేశాలిచ్చారని పార్లమెంటులో ఒడిశా ప్రజల హక్కులకోసం విజృంభిసానతమన్నారు. బిజెపికి మద్దతు ఉండదని, కేవలం ప్రతిపక్షంగా మాత్రమే ఉంటామన్నారు. ఒడిశాప్రయోజనాలకోసం ఏస్థాయికైనా పోతామని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఒడిశా సహేతుకమైన డిమాండ్లను విస్మరిస్తోందని దుయ్యబట్టారు.

# జికావైరస్‌పై రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్

## పుణేలో మరో రెండు కేసులు నమోదు

### గర్భిణులకే జికావైరస్ ముప్పు ఎక్కువ!



**ముంబయి, జులై 3:** మహారాష్ట్రనుంచే జికా వైరస్ కేసులు పెరుగుతుండటంతో కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను అలర్ట్‌చేసింది. ముఖ్యంగా గర్భిణీలపై ఎక్కువ శ్రద్ధచూపించాలని, జికావైరస్ పాజిటివ్ ఉన్న మహిళల గర్భంలో పిండం పెరుగుదల పైనా పరిశీలనచేయాలని సూచించింది. ఆసుపత్రుల్లో ఇందుకు సంబంధించిన ఆరోగ్య సౌకర్యాలు, అన్ని వనరులు కల్పించాలని, అంతేకాకుండా ఏడీస్ దోమలరహితప్రాంతాలుగా ఆసుపత్రులను తీర్చిదిద్దాలని ఆదేశించింది. అంతేకాకుండా నివాసిత ప్రాంతాల్లో దోమల నిర్మూలనకు ఎక్కువప్రాధాన్యత ఇవ్వాలని, నివాసితులను కూడా అప్రమత్తంచేయాలని సూచించింది. నివాసితప్రాంతాలు, ఉద్యోగులు పనిచేసే ప్రాంతాలు, నిర్మాణ ప్రాంతాలు, వైద్య కేంద్రాలు, పాఠశాలల్లోను దోమల నిర్మూలనకు ఎక్కువ కృషిచేయాలని సూచించింది.అదనంగా జికావైరస్ ఇపుడు పూణెప్రాంతంలో మరింతగా ప్రభలుతోంది. ఇప్పటికే నాలుగు కేసులు నమోదుకాగా పూణెలో మరో రెండు కేసులు నమోదయ్యాయి. ఎరండ్‌వాణెలో ఒక గర్భిణీకి సైతం ఈ వైరస్ సోకినట్లు తేలింది. ఒక వైద్యుని కుమార్తెకు మొట్టమొదటిగా ఈ కేసునమోదయింది. అదేప్రాంతంలో మరో రెండు కేసులు వెలుగులోకి వచ్చాయి. వైరస్ సోకిన కుటుంబాల నుంచి రక్తనమూనాలుసేకరించి పరీక్షలకు పంపించినట్లు తెలిపారు. పూణె మున్సిపల్ కార్పొరేషన్ వైద్య అధికారి డా.కల్పనాబలివంత్ మాట్లాడుతూ 25 నమూనాలుసేకరించామని, వీటిలో 12 వరకూ ఎరండ్‌వానేలోను, మరో ఏడు గర్భిణీలనుంచి సేకరించామని, వీటిలో కేవలం రెండు మాత్రమే పాజిటివ్ వచ్చినట్లు చెప్పారు. అదనంగా మరో 13 నమూనాలను ముంధ్వానుంచి సేకరించామని, అయితే పాజిటివ్ రాలేదని ఆమె తెలిపారు. జికావైరస్ సోకిన గర్భిణీలకు ఎక్కువ సమస్యలుంటాయని, ముందుగా స్కానింగ్‌చేయించుకోవడం ఉత్తమమనిఅన్నారు. అలాగే పూణె మున్సిపల్ కార్పొరేషన్‌కూడా పౌరులను అప్రమత్తంచేసింది. పోలీస్ శాఖసైతం ఈ వైరస్‌కు సంబంధించి ప్రజలను అప్రమత్తంచేస్తూ నివాసిత ప్రాంతాలను పరిశుభ్రం చేసుకోవాలని హెచ్చరికలు జారీచేసింది.

# బీహార్‌లో కూలిపోయిన రెండు వంతెనలు

## పక్షంరోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా నివేదికలు



**పాట్నా,జులై 3:** బీహార్‌లో మరో రెండు వంతెనలు కూలిపోయాయి. ఈ వంతెనలను 35 ఏళ్లక్రితం కట్టినట్లుగా అధికారులు చెపుతున్నారు. ఒక వంతెనను 1998లోను, మరో వంతెనను 2004లోను నిర్మించారు. అప్పటినుంచి వీటికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. బీహార్‌లో ఇలా గడచిన 15 రోజుల్లోనే ఏడు వంతెనలు కూలినట్లుగా తెలుస్తోంది. బీహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ రెండు వంతెనలు కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఎలాంటి ప్రాణహాని జరగలేదని తెలుస్తోంది.

జిల్లాలోని డియోరియా బ్లాక్‌తోపాటు మహరాజ్ గంజ్‌ను అనేక గ్రామాలను కూడా కలుపుతుంది. తాజాగా ఈ రెండు వంతెనలు కూలడంతో ట్రాఫిక్‌కు విపరీతంగా అంతరాయం ఏర్పడింది. ఓపక్క భారీ వర్షాలు కురుస్తుండటంతో ఈ వంతెనలు కూలి ప్రజలకు మరింత ఇక్కట్లను పెంచాయి. ఒక వంతెనను ఎంపి ప్రభునాథ్ సింగ్ నిధులు ఆరులక్షల రూపాయలతో నిర్మిస్తే మరో వంతెనను 2004లో అదే ఎంపి నిధులతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించారు. గడచిన రెండుమూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కూడా ఒక కారణం అయిందని చెపుతున్నారు. గండకి నదికి భారీ వర్షాల కారణంగా భారీ ఎత్తున వరదలు రావడంతో ఈ వంతెన కట్టడాలు కూలిపోయినట్లు చెపుతున్నారు. 11 రోజులక్రితమే సివాన్‌లో మరొక వంతెన కూలిపోయింది.

జూన్ 22వ తేదీ దరౌండా ప్రాంతంలో ఒక వంతెనలో కొంతభాగం కూలిపోయింది. మధుబని, అరారియా, తూర్పు చంపారన్; కిషన్‌గంజ్ ప్రాంతాల్లోకూడా ఇలాంటి సంఘటనలే నమోదయ్యాయి. బీహార్ ప్రభుత్వం ఈ సంఘటనలపై ఒక కమిటీని నియమించి ఎందుకు ఇలా జరుగుతున్నాయో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి.

4-7Pg6exHMNWJQE.qxd:4-7Pg6exHMNWJQE.qxd 01/01/01 7:21 AM Page 1



# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో సాంకేతిక సమస్యలను అధిగమించాలి

## అధికారులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశం



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో రిజిస్ట్రేషన్‌శాఖ పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు ఈ స్టాంపింగ్ లేదా స్టాంపుల ద్వారా జరిగే రిజిస్ట్రేషన్ విధానం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మ్యుటేషన్ల విషయంలోనూ జాప్యం జరగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జూనియర్ అసిస్టెంట్స్ లేనందున, కనీసం వంద మందిని తాత్కాలిక పద్ధతిలో నియమించేందుకు ప్రభుత్వ అనుమతి కోరినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ అంశాలకు సంబంధించి లావాదేవీలు నిర్వహణకు సంబంధించి ప్రజలకు అవగాహన అవసరమన్నారు. ఈ విషయంలో వారికి అన్ని విషయాలను తెలియపర్చాలన్నారు. సీఎం చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అనుసరించి ల్యాండ్ టైటింగ్ యాక్ట్‌ను పదవి బాధ్యతలు స్వీకరించిన రోజే రద్దు చేసారన్నారు. జగన్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన భూహక్కు పత్రాలను వెనక్కి తీసుకుని, రాజముద్రతో తిరిగి హక్కుదారులకు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో భూ పరిపాలనశాఖ ప్రధాన కమిషనర్ జి. సాయిప్రసాద్, రిజిస్ట్రేషన్ శాఖ ఐజీ రామకృష్ణ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీల్లోనూ రెడ్ల సామాజిక వర్గం

## రాష్ట్ర రెడ్డి సంఘం రాష్ట్రాధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న నరేష్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి

**విజయవాడ, జూలై 3, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని అన్ని పార్టీల్లోనూ రెడ్ల సామాజిక వర్గం వారున్నారని, వారిని ఓటుబ్యాంకుగా మాత్రమే వాడుకుని, వారికి సంక్షేమం, అభివృద్ధి కోసం స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కృషి చేయలేదని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం రాష్ట్రాద్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి గోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో 50 మంది రెడ్లు ఎమ్మెల్యేలుగా వుంటే, ఇప్పటి కూటమి ప్రభుత్వంలో 20 మంది రెడ్లు ఎమ్మెల్యే, ఎంపిలుగా ఎన్నికయ్యారన్నారు. కొత్త ప్రభుత్వమైన రెడ్డి కార్పొరేషన్‌కు అధిక నిధులు కేటాయించి రెడ్డియువతకు, మహిళలకు సబ్సిడి రుణాలు మంజూరు చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రెడ్డి వ్యాపారులను, రైతులను, ఉద్యోగులను, అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులు ఇబ్బందులు పెడుతున్నారని వారికి ప్రజాప్రతినిథులు, పోలీసులు వంతపాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయమై రెడ్డి ప్రజా ప్రతినిథులు స్పందించాలన్నారు. ఇలాంటి వాటికి ప్రభుత్వం, పోలీసులు అడ్డుకట్ట వేయాలని, టిడిపి, జనసేన ప్రభుత్వం రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధనకు కృషి చేయాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ, 108, ఫీజురీయింబర్స్‌మెంట్, వంటి పలు ప్రజాసంక్షేమ పథకాలు అమలుచేసి రాష్ట్ర ప్రజలందరి మనస్సులో నిలిచిపోయారని, అటువంటి నేత విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదని, ధ్వంసం చేసినవారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌రెడ్డి సంఘం ఏ పార్టీకి అనుకూలం, ప్రతికూలం కాదు అని, రెడ్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి, ప్రజాప్రతినిథులు దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తమ సంఘం విస్తృత స్థాయి సమావేశం త్వరలో నిర్వహిస్తామన్నారు.

# బస్సులో దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

## రూ. 77.50 లక్షల స్వాధీనం



**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** అన్నం పెడుతున్న సంస్థకే కన్నం పెట్టాలని ప్రయత్నించిన ఓ ప్రబుద్ధుడు తన స్నేహితులతో కలిసి దొంగతనం నాటకానికి తెరతీశాడు. పోలీసులు సరైన దిశలో దర్యాప్తు జరిపి కూపి లాగడంతో సంస్థ ఉద్యోగి నిర్వాకం బయటపడింది. సోమవారం కావలి మీ ఫోన్లో జాతీయ రహదారిపై బస్సులో జరిగిన దొంగతనం కేసులో నిందితులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా అదనపు ఎస్పీ సౌజన్య బుధవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆమె వెల్లడించిన సమాచారం మేరకు చెన్నైలోని ఒక కన్స్ట్రక్షన్ చింతకుంట చెన్నకేశవరెడ్డి స్టోర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. తమ కంపెనీకి సంబంధించిన రూ. 80 లక్షల నగదును ఈనెల 1వ తేది తమ సంస్థకు చెందిన మరో ఉద్యోగి చిత్తూరు జిల్లా పెద్దపంజంగి మండలానికి చెందిన లచ్చన్న గారి హరినాథ్ రెడ్డితో కలసి తీసుకొని, ప్రవేట్ ట్రావెల్స్ బస్సులో చెన్నై కు బయలుదేరారు. బస్సు కావలి మండలం, రుద్రకోట సమీపంలో గల ఒక డాబా వద్ద బస్సు అపగా, చెన్నకేశవరెడ్డి మూత్రం పోసుకునేందుకు బస్సు దిగారు. తిరిగి అతను బస్సు ఎక్కువగా తనను ఎవరో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బస్సులోనికి వచ్చి మత్తు ఇచ్చి డబ్బులు ఉన్న బ్యాగులు ఎత్తుకుపోయినట్లు తెలిపారు. వెంటనే చెన్నకేశవరెడ్డి ఈ సంఘటనపై కావలి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు అన్ని కోణాల్లో విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. డబ్బుతో పాటు ప్రయాణిస్తున్న హరినాథ రెడ్డి ముందుగానే డబ్బు కొట్టేయాలని పక్క ప్లాన్‌తో విషయాన్ని తన స్నేహితులైన అన్నమయ్య జిల్లా గడ్డంపల్లి గ్రామానికి చెందిన లచ్చన్న గారి వినోద్ కుమార్, లచ్చన్న గారి రమేష్‌లకు సమాచారం ఇచ్చాడు. వీరిద్దరూ సాధారణ ప్రయాణికుల లాగనే బస్సు లో కూర్చొని బస్సు లో రాగా కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఖాదర్ భాషా ట్రావెల్ బస్సు వెనకనే కారులో ఫాలో అయ్యారు. కావలి వద్ద బస్సు ఆగిన తర్వాత నగదు బ్యాగులను తీసుకొని నిందితులిద్దరూ వెనుక వస్తున్న కెఏ 53 ఏబి బి 1694 నెంబర్ కారులో వెళ్ళిపోగా హరినాథ్ రెడ్డి తనకు మత్తు ముందును ఇచ్చి బలవంతంగా సొమ్మును ఎవరో తీసుకెళ్లిన్నట్లుగా నాటక మాడాడు. దర్యాప్తు అధికారులు వివిధ కోణాలలో బస్సును వెంబడిస్తున్న వారు డిటెయిల్స్ కనుక్కొని విచారణ చేయగా పైన పేర్కొన్న నలుగురు ముద్దాయిలు ఒక పథకం ప్రకారం ఈ నేరం చేసినట్లుగా వెళ్లడైంది.

# వైఎస్సార్సీ పాలనలో దాదాపు రూ.3,480 కోట్ల బకాయిలు

**- 2023లో కట్టాల్సిన బకాయిలను 2024లో బటన్‌నొక్కి డబ్బులు ఇవ్వలేదు - తల్లుల ఖాతాల్లో డబ్బులు వేశామని మోసం - ఇపుడు ఫీజుల పేరుతో సిగ్గులేని రాతలు - మీడియా సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్**



**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో టిడిపి 'కూటమి' ప్రభుత్వం అధికారం చేపట్టి 20 రోజులు కాకుండానే పిల్లలపై పిడుగు అంటూ వైకాపా నీలి మీడియాలో తప్పుడు రాతలు, అబద్ధపు ప్రచారాలు రాయటానికి సిగ్గుండాలని టిడిపి రాష్ట్రఅధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ అన్నారు. తప్పుడు రాతలు రాస్తుంటే వైఎస్సారీ నీలి మీడియా బుర్రలేకుండా అబద్ధపు రాతలను ప్రోత్సహిస్తున్నారా? అని ప్రశ్నించారు. బుధవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అధికారంలో ఉన్నపుడు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యావతసతి బకాయిలు దాదాపు రూ,3,480 కోట్లు విద్యార్థులకు చెల్లించకుండా ఇబ్బంది పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లుల ఖాతాల్లో డబ్బులు వేశామని చెప్పిమోసం చేశారన్నారు. టిడిపి బ్రుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కట్టలేదని తప్పుడు రాతలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. టిడిపి ప్రభుత్వం వచ్చి సోమవారానికి 19 రోజులే అయ్యిందన్నారు. అపుడు వైకాపా నీలిమీడియా రోత రాతలు రాస్తోందని మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ అంటూ జనాలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి వ్యవస్థలను సర్వనాశనం చేయటమే కాకుండా, ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఇపుడు ఇలా రాయటం సిగ్గుచేటన్నారు. వారి కథనాల ప్రకారం 2024 జూన్‌నాటికి రూ,3,480 కోట్లు విద్యార్థులు ఫీజులు కట్టాలని చెబుతోందని, మూడు నెలలకు ఒకసారి కాలేజీలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తానని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఫీజులు కట్టకుండా వాయిదా వేసుకుంటూ వచ్చిందన్నారు. గత ఏడాది 2022 జూన్‌లో ప్రారంభమైన విద్యా సంవత్సరానికి కేవలం ఒక్క త్రైమాసికానికి మాత్రమే డబ్బులు రిలీజ్ చేసిందన్నారు. అదికూడా 2023 జూన్‌లో కట్టాల్సిన వాయిదాకు, 2024న మార్చి 1 పామర్రులో బటన్ నొక్కారన్నారు కానీ, డబ్బులు వేయలేదన్నారు. 2023 జూన్‌లో విద్యాసంవత్సరం ప్రారంభం అయతే, 2024 మార్చి వరకు ఒక్క రూపాయి కూడా ఎందుకు చెల్లించలేదో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. ఏడాదిపాటు బకాయిపెట్టి నేడు సిగ్గులేకుండా పిల్లలపై పిడుగు అంటూ రోత రాతలు రాస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి అప్పులు పెట్టి, ఇపుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వాన్ని 18 రోజుల్లోనే కట్టమనిచెప్పటం కంటే దారుణం ఏమైనా ఉందా? అని ప్రశ్నించారు. 9,64,066 మంది విద్యార్థులకు ఫీజులు కట్టకుండా జగన్‌రెడ్డి మోసం చేశారని అన్నారు. జగన్‌రెడ్డి ఫీజులు కట్టకపతే నానా అగచాట్లు పడి పిల్లలే ఫీజులు కట్టుకుని పరీక్షలు రాసుకున్నారని చెప్పారు. సర్టిఫికెట్లు తీసుకున్నారని, మేం ఇపుడు దానికి పరిష్కారం కోసం చూస్తుంటే... సిగ్గులేకుండా ఫీజులు కట్టలేదని వైకాపా నీలి మీడియాలో ప్రచారం చేస్తున్నారని అన్నారు. 19 రోజుల్లోనే ఫీజులుకట్టాలని జగన్‌రెడ్డి, ఆయన తోక పేపర్ ఎలా అడుగుతారని నిలదీశారు. తల్లిదండ్రుల అకౌంట్‌లో డబ్బులు వేయకుండా మళ్లీ రోత రాతలు రాస్తున్నారని అన్నారు. చేయాల్సింది అంతా చేసి రాష్ట్రంపై, విద్యార్థులపై పిడుగులు వేసి వారిని ఇబ్బంది పెట్టారన్నారు. అందుకే దారుణంగా ఓడిపోయారన్నారు. మీ అస్మదీయ కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించుకుని పిల్లల ఫీజులు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. ఏడాదిపాటు విద్యావసతి రూ.1200 కోట్లు ఎందుకు వేయలేదన్నారు. మూడు సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎందుకు బాకీ పెట్టి పోయావ్ జగన్‌రెడ్డి? అంటూ నిలదీశారు.

# రాజధాని అమరావతి కలలు సాకారం చేస్తాం

## - రాష్ట్ర పురపాలకశాఖ మంత్రి నారాయణ

**సచివాలయం,జూలై 3,ప్రభాతవార్త :** సాంకేతిక, ఆర్థిక, సామాజిక, పర్యాటక, ప్రజా రాజధాని అమరావతి నిర్మాణం కలలు సాకారం చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. బుధవారం సచివాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల రాజధాని అభివృద్ధి పనులు వేగవంతం చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నాపై నమ్మకం ఉందని తిరిగి పురపాలక శాఖ అప్పగించారు. ఆస్ఫూర్తితో పూర్తిస్థాయిలో అభివృద్ధి సమీక్షలు నిర్వహించిన అనంతరం వేగంగా అమరావతిలో నిర్మాణాలు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు. ఎన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు వున్నా రాష్ట్ర ప్రజల ఆసక్తి, కలలుకన్న అమరావతికి నూతన హంగులతో పనులు వేగవంతం చేస్తామన్నారు. గత 5ఏళ్ళుగా అమరావతిలో జరిగిన విధ్వంసాని ధీటుగా అభివృద్ధి, పరిశ్రమలు ఏర్పాటు, కేంద్ర ప్రభుత్వం సంస్థలు నిర్మాణం జరగనున్న నేపధ్యంలో దేశంలోని అందరూ అమరావతి వైపు చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మా ప్రభుత్వం ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దుతామని దీనికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారం అవసరం ఉందన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దార్శనికత దేశానికే ఆదర్శంగా నిలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఆ దిశగానే అధికారులు ముందుకు కొనసాగాలని ఆదేశించామన్నారు. ఇప్పటికే క్లీన్ అమరావతి ,గ్రీన్ అమరావతి నినాదంతో సీఆర్‌డిఏ సిబ్బంది పనులు కొనసాగిస్తున్నట్లుగా తెలిపారు.



సియం చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మహేష్‌చంద్రలడ్డా

# చంద్రబాబును కలిసిన ఐబి ఛీఫ్ లడ్డా

**విజయవాడ, జులై 3, ప్రభాతవార్త-ప్రతినిధి :** రాష్ట్ర ఇంటిలిజెన్స్ అధిపతిగా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌చంద్ర లడ్డా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడను కలిసారు. కేంద్రసర్వీసుల నుండి వచ్చిన ఆయన రాష్ట్ర ఇంటిలిజెన్స్ ఛీఫ్‌గా బుధవారం ఉదయం బాద్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# ఇస్రో ఆధ్వర్యంలో భారతీయ అంతరిక్ష్ హ్యాకథాన్

**శ్రీహరికోట (తడ), జూలై 3 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎన్ఎస్‌పిడి-2024లో భాగంగా భారతీయ అంతరిక్ష్ హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు తమ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఇందులో జియో స్పేసియల్ అప్లికేషన్లపై ప్రధాన కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. భారతీయ యుజి, పిజి మరియు పిహెచ్‌డి విద్యార్థుల బృందాలు మూడు లేక నాలుగుమంది ప్రత్యేక వెబ్ పోర్టల్ ద్వారా పాల్గొనవచ్చని చెప్పారు. ఈ పోర్టల్‌ను గురువారం ఉదయం 10.30 గంటలకు ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రారంభిస్తున్నారని అధికారికంగా తెలిపారు. అంచలంచెలుగా ఈ భారతీయ అంతరిక్ష్ హ్యాక్‌థాన్ (బిఎహెచ్) కార్యక్రమాలు ఉంటాయని, ఉన్నత విద్య చదివే వారు, ఉత్సాహవంతులు ఇందులో చురుగ్గా పాల్గొనాలని కోరారు.

# టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసు

## - పోలీసుల అదుపులో వైఎస్సారీ కార్యకర్తలు

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** గడచిన ప్రభుత్వ పాలనలో టిడిపి కేంద్రకార్యాలయంపై జరిగిన దాడి కేసులో పోలీసుల ముమ్మర విచారణ చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించి బుధవారం పోలీసులు ఐదుగురు వైఎస్సార్సీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. నిందితులందరినీ మంగళగిరి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. వీరిలో గుంటూరుకు చెందిన వెంకట్‌రెడ్డి, మస్తాన్‌వలి, దేవానందం, రాంబాబు, మొహిద్దీన్ ఉన్నారు. 2021 అక్టోబర్ 19న టిడిపి కేంద్ర కార్యాలయంపై రాడ్లు , కర్రలు, రాళ్లతో వైఎస్సార్సీ మూకలు దాడికి తెగబడ్డ సంగతి తెలిసిందే. కాగా ఈ కేసు విచారణలో భాగంగా పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి నిందితులకు సంబంధించిన వివరాలను సేకరించారు. విధ్వంసానికి పాల్పడిన వారిని సిసి కెమేరాల ద్వారా గుర్తించి, నిందితుల్లో గుంటూరుకు చెందిన వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలే అని నిర్ధారించారు.

కాగా పోలీసులు తమ కోసం గాలిస్తున్నారని తెలుసుకున్న నిందితులు కొన్నాళ్లు అజ్ఞాతంలో గడిపారు. అయితే పోలీసులు గుంటూరుకు చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వైఎస్సార్సీ నాయకులు, విద్యార్థి విభాగం నాయకలను మంగళవారం రాత్రి అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్టు సమాచారం.

# మొక్కులు తీర్చుకునేందుకు అమరావతి రైతులు, ప్రజలు తిరుమలకు పయనం

## - జెండా ఊపి బస్సుయాత్రను ప్రారంభించిన తాడికొండ ఎమ్మెల్యే



జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్

**అమరావతి, జూలై 3, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు తమ మొక్కులు చెల్లించేందుకు తిరుమల శ్రీవారి దర్శనానికి బయలు దేరారు. రాజధాని ఉద్యమం విజయం సాధించటం, అమరావతి రూపశిల్పి చంద్రబాబు సిఎంగా ఎన్నికకావటంతో తమ మొక్కులు చెల్లించుకోవాలని నిర్ణయించారు. ఈమేరకు రైతులు, మహిళలు పెద్దఎత్తున బస్సుల్లో తిరుమలకు బయలుదేరారు. ఈ బస్సులను తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ప్రపంచ స్థాయి గుర్తిపొందేలా రాష్ట్ర రాజధాని అమరావతిని రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ప్రజల సలహాలు, సూచనలతో అద్భుత ప్రజారాజధాని నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు.

# రైలు ఢీకొని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైం, జూలై 3, ప్రభాతవార్త** గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో సుమారు 50 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం స్థానిక వేదయపాలెం నెల్లూరు రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. మృతుడు గోధుమ రంగు చొక్కా, బూడిద రంగ ప్యాంటు ధరించి ఉన్నట్లు రైల్వే పోలీసు తెలిపారు. ప్రమాదం గురించి తెలుసుకున్న జిఆర్పి ఎస్ఐ మాలకొండయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజారోగ్యం విషయంలో అలసత్వం సహించను : సీఎం చంద్రబాబు


## సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకున్న చర్యలపై ముఖ్యమంత్రి సమీక్ష



**విజయవాడ,జూలై 3,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్యం విషయంలో అలసత్వాన్ని ఎంత మాత్రం సహించనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. దోమలు నివారణ విషయంలోను, డయేరియా ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయంలోని సీఎం చంద్రబాబు తన సమావేశ ప్రాంగణంలో బుధవారం జరిగిన సమీక్షలో సీజన్ వ్యాధులు, దోమల నివారణ అధికారులకు పలు ఆదేశాలు ఇచ్చారు. సమావేశంలో నివారణకు తీసుకున్న చర్యలపై అధికారులు సీఎంకు వివరించారు. మలేరియా, డెంగ్యూ నివారణకు అమలు చేస్తున్నామని ఫీవర్ కేసులు ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నామని హైరిస్క్ కేసులపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని అధికారులు వివరించారు. డెంగ్యూ, చికెన్ గున్యాకు ర్యాపిడ్ టెస్ట్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉందని అన్నారు. ఈ సీజన్ లో ఇప్పటి వరకు రాష్ట్రంలో 60 డయేరియా కేసులు నమోదయ్యాయని. ప్రస్తుతం 6 గ్రామాల్లో 35 డయేరియా యాక్టివ్ కేసులు ఉన్నాయని అన్నారు. ఈ సీజన్‌లో 9 మంది డయేరియాతో చనిపోయారని వివరించారు. కలుషిత తాగునీరు వల్లే వీరంతా డయేరియా బారిన పడి చనిపోయారి అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ గ్రామాలు పట్టణాల్లో కలుషిత తాగునీరు, పారిశుద్య లోపం దోమల నివారణకు చర్యలు తీసుకోకపోవడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటిపై ఇప్పటికే తగు ముందస్తు చర్యలు తీసుకోవాల్సిందని సీఎం అభిప్రాయపడ్డారు. సురక్షితమైన తాగునీరు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం అధికారులు ఆదేశించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సీజన్ వ్యాధుల భారిన పడే వారి సంఖ్య అధికంగా ఉంటుందని వారిపై వైద్య ఆరోగ్య శాఖ మరింత దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. అన్ని చోట్లా వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని కనీసం తాగునీటి పరీక్షలూ జరపడం లేదని సీఎం వ్యాఖ్యానించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామాల్లో వాటర్ హెడ్ ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ పనులు పక్కాగా జరిగేవని నేడు మళ్లీ నాటి బెస్ట్ ప్రాక్టీసెస్ పునరుద్ధరించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడితే మాత్రం ఉపేక్షించేది లేదని సీఎం హెచ్చరించారు. డెంగ్యూ వస్తే వైద్యానికి లక్షల్లో ఖర్చు అవ్వడంతో పాటు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారి జీవితాలు తల్లకిందులు అవుతున్నాయని సీఎం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ వాటర్ క్వాలిటీ చెకింగ్ ల్యాబ్ కు కేవలం రూ.14 లక్షలు చెల్లించకపోవడంతో సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. సీజన్ వ్యాధుల నివారణలో సమన్వయంతో పనిచేయాలని అప్పుడే ఫలితాలు వస్తాయన్నారు.

# పారిశ్రామికవాడల్లో సమస్యలు సత్వరమే పరిష్కరించాలి : మంత్రి టి.జి.భరత్

## మంత్రి, ఎమ్మెల్యే సందర్శనతో పారిశ్రామికవేత్తల ఆనందోత్సాహం



మోహన్ స్పిన్‌టెక్స్‌లో అధికారులు, పారిశ్రామికవేత్తలతో మంత్రి భరత్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ సమావేశం

**హనుమాన్‌జంక్షన్(కృష్ణా), జులై 3, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవాడల్లోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖా మంత్రి టి.జి.భరత్ అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా గన్నవరం నియోజక వర్గంలోని వీరపనేనిగూడెం, మల్లవల్లి గ్రామాల్లోని పారిశ్రామికవాడల్లో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లాకలెక్టర్ డి.కె.బాలాజీతో కలిసి బుధవారం ఉదయం మంత్రి పర్యటించారు. ఈసందర్భంగా పారిశ్రామికవాడల్లోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మల్లవల్లిలోని వి.సి. న్యూట్రిఫుడ్స్, మోహన్ స్పిన్‌టెక్స్ పరిశ్రమలను సందర్శించారు. పరిశ్రమల్లోని వివిధ విభాగాలను పరిశీలించి ఇక్కడ తయారు అవుతున్న ఉత్పత్తుల వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం మోహన్ స్పిన్‌టెక్స్‌లో పారిశ్రామికివేత్తలు, ఏపిఐఐసి అధికారులతో సమావేశం అయ్యారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇక్కడ భూముల రేట్లు గణనీయంగా పెంచటంతో పరిశ్రమల ఏర్పాటు కాలేదన్నారు. ప్రస్తుతం ఇక్కడ భుముల ధరలు తగ్గించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈరెండు పారిశ్రామికవాడల్లోనూ విద్యుత్ సరఫరాలో అవాంతరాలు వస్తున్నాయని, అవాంతరాలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని అదేశించారు. ఇక్కడ నీటి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంతర్గత రహదారులు అబివృద్ధి చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యర్లగడ్డ వెంకట్రావ్ సహకారంతో భూసేకరణ సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వెచ్చ వంశీకృష్ణ, అతని సోదరుడు చైతన్యలు విదేశాల్లో ఉద్యోగాలు వదలివేసి ఇక్కడ చాక్‌లెట్ పరిశ్రమ ఏర్పాటు చేసి వెయ్యిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించటం అభినందనీయమన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించటానికి పారిశ్రమలు పెద్దఎత్తున ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు ఒక బ్రాండ్ అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ తాము కూడా కష్టపడి పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో బాగస్వాములు అవుతామన్నారు. విద్యావంతుడైన యర్లగడ్డ వెంకట్రావ్‌ను ఎమ్మెల్యేగా ఎన్నుకోవటం నియోజక వర్గ ప్రజలకు మేలు కలుగు తుందన్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలోని మల్లవల్లి పారిశ్రామికవాడ రాష్ట్రంలోనే అతిపెద్దపారిశ్రామిక వాడగా తీర్చిదిద్దుతామన్నారు.

# రాష్ట్రంలో మూడు నెలల వ్యవధిలో 1.28లక్షల పేదల గృహాల నిర్మాణం పూర్తి: మంత్రి కొలుసు పార్థసారధి



**విజయవాడ,జూలై3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు నెలల వ్యవధిలో 1,28లక్షల పేదల గృహాలను నిర్మాణం పూర్తి చేస్తామని ఏపీ గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి కొలుసు పార్ధసారధి స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి ఏపీలోని అన్ని ప్రభుత్వ శాఖలు 100 రోజుల కార్యచరణతో పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యచరణలో భాగంగా తమ శాఖల పరిధిలో రూ.2,520 కోట్లుతో ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న 8.02 లక్షల గృహాలను వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా నిర్మాణ దశలో ఉన్న 6.08లక్షల గృహాల స్టేజ్ కన్వర్షన్ చేయాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు., గృహ నిర్మాణాలు జరిగే లేఅవుట్ల అభివృద్ధికి సంబంధించి విశాఖపట్టణం, విజయవాడ, నెల్లూరు, రాయలసీమల్లోని థర్మల్ స్టేషన్ల నుండి వచ్చే ఫ్లైయాష్ వినియోగించేందుకు చర్యలు తీసుకో నున్నట్లు మంత్రి పార్ధసారధి తెలిపారు. అంతకు ముందు ఆయన తన చాంబర్‌లో గృహనిర్మాణ శాఖపై సమీక్షను నిర్వహించిన మంత్రి 2015లో ప్రారంభమైన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(అర్బన్) గృహ నిర్మాణాల ప్రగతిని, రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాల వంద రోజుల ప్రణాళికఉంటుంది.

4-7P□g7exHMNWJQE.qxd:4-7P□g7exHMNWJQE.qxd 01/01/01 7:19 AM Page 1



# ఎసిబి వలలో గోపాల్‌పేట తహసిల్దార్ శ్రీనివాసులు


పట్టుబడ్డ తహసిల్దార్ శ్రీనివాసులు

**వనపర్తి ప్రతినిధి జులై 3 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలం జింకల బీడు తాండాకు చెందిన మూడవ పాండు అనే వ్యక్తి దగ్గర బుధవారం సాయంత్రం రూ. 8వేలు లంచం తీసుకుంటూ తహసిల్దార్ ఎస్.శ్రీనివాసులు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మూడవ పాండు తన భార్య పేరున ఉన్న వ్యవసాయ పొలాన్ని నాలా కన్వర్షన్ కోసం దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ 8వేల రూపాయలను ఇవ్వాలని డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో తహసిల్దార్‌కు బాధితుడు లంచం ఇస్తుండగా ముందస్తు పథకం ప్రకారం వలపన్ని అధికారులు తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని అరెస్టు చేశారు.

# వైకుంఠపాళి ఆటలో పెద్దపాము కెసిఆర్

## ఎక్స్‌వేదికగా కాంగ్రెస్ సెటైర్లు

**హైదరాబాద్, జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణలో ఇందులో మాత్రమే ఉంది అందులో లేదని కాకుండా అన్నింటిలో కెసిఆర్ అవినీతి పాకిందని కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికపై నుంచి విమర్శించింది. రాష్ట్రంలో పెద్దపాము కెసిఆర్ అని ఆయనను మించిన పాము మరొకటి లేదని ట్వీట్ చేసింది. ప్రజలు పెద్దపాము కెసిఆర్ అని గుర్తించడం వల్లే ఆయన కోరలు పీకి మూలకు కూసోబెట్టిండ్రు అని ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాంటి పెద్దపాము పాములు, తేళ్ళ గురించి మాట్లాడటం విచిత్రంగా ఉందని ఎద్దేవాచేస్తూ పోస్టు ఉంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గతంలోనే చెప్పిండు పొరపాటున కాంగ్రెస్‌వస్తే రైతుబంధుకు రాం రాం..కరెంటు కాటగలుస్తదని కైలాసం వైకుంఠపాళి ఆటలో మళ్ళీ పెద్దపాము మిగినట్లైతదని మళ్ళా కథమొదటికిచ్చిందని అని కెసిఆర్ చెప్పిన మాటలకు స్పందనగా బుధవారం ఈ పోస్ట్ కాంగ్రెస్ చేసింది.


బుధవారం పోలీసు కమాండ్ కంట్రోల్ రూంలో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో భేటీ అయిన కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి. చిత్రంలో అదనపు సిపిలు విక్రం సింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) తదితరులున్నారు

# వరుస పర్వదినాలతో పలు కమిటీ సభ్యులతో కొత్వాల్ భేటీ

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త:** జంట నగరాలలో త్వరలో మొదలవున్న వరుస పండగలు, ఉత్సవాల నేపథ్యంలో కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులతో బుధవారం భేటీ అయ్యారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో జరిగిన ఈ భేటీలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మ సహా అన్ని జోన్లలో వుండే శాంతి సంఘాలు, వెల్ఫేర్ కమిటీల సభ్యులు, నాయకులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జంట నగరాలలో జరిగే అన్ని పండగలు, ఉత్సవాల్లో పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యుల పాత్ర కీలకంగా వుందని అన్నారు. అసాంఘీక శక్తుల ఆగడాలను నిరోధించడంలోనూ వీరి పాత్ర వుందని ఆయన అన్నారు. త్వరలో జంట నగరాలలో జరగనున్న బోనాల వేడుకలు ఆ తరువాత జరిగే గణేష్ ఉత్సవాల సహా ఇతర అన్ని పండగలు, వేడుకలు సాఫీగా సాగేందుకు పోలీసులు చేబట్టే ఏర్పాట్లకు పీస్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు తమ సమాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సెంట్రల్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటీ చీఫ్ ప్యాట్రన్ హఫీజ్ ముజఫర్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో శాంతిని కాపాడడం తమ అభిమతని, ఈ విషయంలో పోలీసులకు సహకరిస్తామని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కిషన్ శర్మలు మాట్లాడుతూ పోలీసులు చేబట్టే అన్ని ఏర్పాట్లకు తమ సహకారం వుంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్లు విక్రంసింగ్ మాన్ (శాంతి భద్రతలు), విశ్వప్రసాద్ (ట్రాఫిక్), సత్యనారాయణ (హెడ్ క్వార్టర్స్) సహా పలువురు డిసిపిలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


బుధవారం జరిగిన సాహితీ సప్తాహంలో ప్రసంగిస్తున్న సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

# ఇనాక్ రచనలు మానవీయ కోణంలో ఆవిష్కృతం

## సాహితీ సప్తాహంలో డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి

**హైదరాబాద్, జులై 3 ప్రభాతవార్త:** ఆచార్య కొలకలూరి ఇనాక్ రచలన్నీ మానవీయ కోణంలో ఆవిష్కృతమై ఉంటాయని ప్రముఖ కవి, సాహితీవేత్త డాక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి అన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్, ప్రఖ్యాత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన భిన్న సాహితీ ప్రక్రియల పై వారం రోజుల పాటు జరిగే 'సాహితీ సమాలోచన సప్తాహం' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి చిక్కడపల్లి త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన మూడవ రోజు ఆచార్య ఇనాక్ కవిత్వంపై డాక్టర్ ఎనుగు నర్సింహారెడ్డి ప్రసంగించారు. తెలుగు జాతికి ఒక వరం, అక్షరస్వరం ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. తెలంగాణ పోలీ సుహౌజింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ కొల్లేటి దామోదర్‌గుప్త మాట్లాడుతూ సాహిత్యంలో అన్ని ప్రక్రియలలో రచనలు చేసిన గొప్పవ్యక్తి ఆచార్య ఇనాక్ అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంధ్రాచార్యులు ఆచార్య సూర్య ధనంజయ్ మాట్లాడుతూ తెలుగు సాహితీప్రక్రియలలో సాగు చేసి అద్భుతమైన పంటను పండించిన వ్యక్తి ఆచార్య కొలకలూరి ఇనాక్ అని అన్నారు. ఆయన గొప్ప పండితుడు, కవివరేణ్యుల అని, ఆయన సాహిత్యంవిలక్షణంగా వైవిధ్యంగా ఉంటుందన్నారు. చిలుకూరు బాలాజీ దేవాలయం ప్రధాన అర్చకులు డాక్టర్ ఎం.వి.సౌందరరాజన్ మాట్లాడుతూ ఆచార్య కొలకలూరి ఇనాక్ రచించిన మునివాహనుడు నాటకం చరిత్ర సృష్టించిందన్నారు. ఈ నాటకంలో తాత్వికత, తర్కం, కళాసౌందర్యం తొణికిసలాడే ఎన్నో సంభాషణలు రాశారన్నారు. కార్యక్రమంలో తిరుమాణి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా ప్రముఖ వీణా విద్వాంసురాలు సుష్మా నిర్వహించిన వీణా కచేరి అందరిని అలరించింది.

# చిన్నారిని బలిగొన్న కలం


రియాన్షిక(ఫైల్)



**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** అప్పటి వరకు ఆడుతూ పాడుతూ చిరునవ్వులు విరజల్లిన చిన్నారి తల్లిదండ్రుల నిర్లక్ష్యం కడుపు శోకాన్ని మిగిల్చింది. చిన్నారి పాలిట కలం కత్తి అయ్యింది. కలం కారణంగా చిన్నారి మృత్యువాత పడిన సంఘటన భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీలో జరిగింది. వివరాలలోకి వెళితే పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన ఐదేళ్ల వయస్సున్న రియాన్షిక అనే చిన్నారి యూకేజీ చదువుతోంది. కాగా మంగళవారం స్వగృహంలో మంచంపై కూర్చొని రాసుకుంటుండగా ఉండగా హఠాత్తుగా కింద పడడంతో చేతిలో ఉన్న పెన్ను తలలో కుచ్చుకుంది. చిన్నారి బోరున విలపించడంతో గమనించిన తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తీసుకెళ్ళాలని సూచించారు. దీంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించడంతో ఆపరేషన్ చేసి తలకు కుచ్చుకున్న పెన్నును తొలగించి చికిత్స అందిస్తుండగా బుధవారం ఉదయం చిన్నారి రియాన్షిక మృతిచెందింది. చిన్నారి మృతితో సుభాష్‌నగర్ కాలనీలో విషాధ చాయలు అలుముకున్నాయి. కుటుంబసభ్యులు, బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. తల్లిదండ్రుల రోధనలు మిన్నంటాయి.

# 20కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యం

## 14వేల నర్సరీల్లో 22 కోట్ల మొక్కలు సిద్ధం

## ఆశా ఫౌండేషన్ సేవలు మెచ్చుకున్న మంత్రులు

## వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రులు సురేఖ, పొంగులేటి


బుధవారం గొల్లగూడెంలో మొక్కలు నాటుతున్న మంత్రులు పొంగులేట, సురేఖ

**సత్తుపల్లి, జులై 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా 20కోట్లు మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని ఇందుకు రాష్ట్రంలో 14వేల నర్సరీల్లో 22కోట్లు మొక్కలు సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర అటవీశాఖ దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి మండలంలోని అటవీశాఖ ఆధ్వర్యంలో గొల్లగూడెంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో బుధవారం అటవీ, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ, రెవిన్యూ సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రులు మొక్కలు నాటారు. ఇక్కడే అటవీశాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల అటవీ ఉత్పత్తుల స్టాల్స్‌ను, ఫోటో ప్రదర్శనను మంత్రులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం అక్కడ నుంచి రోడ్డు మార్గంగా సత్తుపల్లి జెవిఆర్ డిగ్రీ కళాశాలకు వచ్చిన మంత్రులు వివిధ రకాల అటవీ మొక్కలను ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఇద్దరు మంత్రులు మొక్కలు నాటారు. అనంతరం ఈ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వనమ హోత్సవంపై మంత్రులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అటవీదేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలి, సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కలు పెంచాలని ఆమె అన్నారు. ప్రతి జిల్లాకు ఈ మొక్కలు పెంచే లక్ష్యం పెట్టడమే కాకుండా ప్రతిశాఖకు మొక్క లునాటే లక్ష్యం నిర్ణయించడం జరిగిందని మంత్రి సురేఖ అన్నారు. ఈ నియోజకవర్గంలో ఆశా ఫౌం డేషన్, స్వచ్ఛందసేవా సంస్థ ప్రజలకు సేవలం దిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్ దంపతులను మంత్రి కొండా సురేఖ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజి ప్రిన్సి పల్ కార్యదర్శి అహ్మద్ నజీన్, రాష్ట్ర విద్యా మౌలిక సంస్థల చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్, కొత్తగూడెం సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణ అధికారి డి.బీమా నాయక్ ప్రసంగించిన వారిలోఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ సిద్దార్థ విక్రమ్‌సింగ్, ఎఫ్ డివో మంజుల, అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, ఇంచార్జి స్థానిక సంస్థల అదన పుకలెక్టర్ సన్యాసయ్య, జెడ్పి సిఈవో వినోద్, జిల్లా పం చాయితి అధికారి హరికిషన్, బెటాలియన్ కమాండెంట్ వెంకటరాములు, కల్లూరు ఆర్డీవో ఎల్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్‌పర్సన్ సృజనారాణి, ప్రకృతికవి జయరాజ్, కల్లూరి ఏసిపి రఘు, సిఐ, అధికారులు పాల్గొన్నారు.

# పిసిసి అధ్యక్షుడిగా బిసిలకు అవకాశం కల్పించండి

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు జాజుల శ్రీనివాస్‌గౌడ్ లేఖ

**హైదరాబాద్,జులై 3,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 60శాతం జనాభా కలిగిన బిసిలకు కాంగ్రెస్ పార్టీలో మొదటినుంచి తీరని అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్‌పార్టీలో ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని కానీ కాంగ్రెస్ బడుగు బలహీనవర్గాల పార్టీగా గుర్తింపు పొందాలంటే బిసి సామాజిక వరానికి పిసిసి పదవి ఇవ్వాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కోరారు. ఈమేరకు బుధవారం పలుఅంశాలతో కూడిన లేఖను ఖర్గే కార్యాలయానికి పంపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో ఓసి సామాజిక వర్గానికి చెందిన వారు ముఖ్యమంత్రిగా ఉంటే బిసిసామాజిక వర్గానికి సంబంధించిన వారికి పిసిసి అధ్యక్షులుగా అవకాశం కల్పి స్తుండటం ఆనవాయితీగా వస్తుందన్నారు. కావున ఈసారి సిఎంగా రేవంత్‌రెడ్డి ఉన్నందును బిసి వర్గానికి పిసిసి పదవి ఇవ్వాలన్నారు. కావున పార్టీ అధ్యక్షుడిగా రాష్ట్ర పై దృష్టిసారించి బిసిలకు తగిన రాజకీయ అవకాశాలు దక్కే విధంగా చర్యలు తీసుకోవాలని జాజుల పేర్కొన్నారు.

# గంజాయి, ఎల్‌ఎస్‌డి అమ్ముతున్న ముగ్గురి అరెస్టు

## కొత్త తరహాలో నేరగాళ్ల ఆటకట్టించిన టి.నాబ్, ఉత్తర మండల పోలీసులు


కాలేజి విద్యార్థులకు గంజాయి, ఎల్‌ఎస్‌డి అమ్ముతున్న నేరగాళ్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్. చిత్రంలో టి.నాబ్ ఎస్‌పి సాయి చైతన్య తదితరులున్నారు

**హైదరాబాద్, (అడ్డగుట్ట) జులై 3, ప్రభాతవార్త:** కాలేజి విద్యార్థులతో పాటు వ్యాపారులకు గంజాయి, ఎల్‌ఎస్‌డి వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలను అలవాటు చేస్తూ వారిని డ్రగ్స్‌కు బానిసలుగా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లను తెలంగాణ యాంటి నార్కోటిక్ బ్యూరో (టినాబ్)తో పాటు ఉత్తర మండల పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను ఉత్తర మండల డిసిపి రష్మీ పెరుమాళ్ బుధవారం మీడియాకు వెల్లడించారు. డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పట్టేందుకు పోలీసులు కొత్త ఎత్తులు వేయసాగారు. ఇప్పటి వరకు డ్ర గ్స్ అమ్మేవారి గురించి సమాచారం సేకరించి వారిని అరెస్టు చేస్తుండగా తాజాగా డ్రగ్స్‌కు బానిసలుగా మారిన విద్యార్థుల సమాచారం సేకరించి, వారిద్వారా నేరగాళ్ల భరతం పట్టసాగారు. కొన్నిరోజుల క్రితం మాదాపూర్‌లో ఈ తరహాలో కొందరు స్మగ్లర్లు దొరికిపోగా తాజాగా ఉత్తర మండల పరిధిలోని కార్ఖానా పోలీసు స్టేషన్‌లో ము గ్గురు స్మగ్లర్లతో పాటు ఎనిమిది మంది గంజాయి వ్యసనపరులు పట్టుబడ్డారు. వాస్తవానికి గంజాయికి బానిసలుగా కొందరు విద్యార్థులు, నిరుద్యోగులు, చిరు వ్యాపారులు మారినట్లు టి.నాబ్ పోలీసులకు సమాచారం అందింది. దీనిపై పక్కా సమాచారం సేకరించిన ఆ విభాగం అధికారులు అనుమానంపై కొందరిని అదుపులోకి తీ సుకుని వారికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఎనిమిది మంది డ్రగ్స్‌కు బానిసలుగా మారినట్లు తేలింది. వ్యసనపరులుగా మారిన వారిలో బోయిన్‌పల్లికి చెందిన ని రుద్యోగి భరణీ కుమార్ (26), పద్మారావునగర్‌కు చెందిన వ్యాపారి రోషన్ సింగ్ (28), బంజారాహిల్స్‌కు చెందిన విద్యార్థి అర్జున్ చౌదరి (19), జూబ్లీహిల్స్‌కు చెందిన వ్యాపారి నిఖిల్ రెడ్డి (29), ఇదే ప్రాంత వ్యాపారి నివాసి సూర్యతేజ (29), రాయదుర్గం నివాసి సాయి చరణ్ రెడ్డి (29), మలక్‌పేట్‌కు చెందిన వ్యాపారి సాయి పృ థ్వీనాథ్ రెడ్డి (26) వున్నారు. వీరికి పరీక్షలు నిర్వహించగా మాదకద్రవ్యాలకు బానిసలుగా మారినట్లు తేలి ంది. వీరిని విచారించగా లంగర్‌హౌజ్‌కు చెందిన మహమ్మద్ అక్రం, కార్ఖానకు చెందిన ప్రణయ్, వెస్ట్ మారెడ్‌పల్లికి చెందిన రోహన్ విలిమమ్స్‌లు తమకు మాదకద్రవ్యాలు అమ్మినట్లు వారిద్వారానే తాము వ్యసనపరులుగా మారా మని చెప్పారు. గంజాయిలో కొత్త రకం ఓసియన్ గ్రౌన్ పేరిట గల సరుకును ఈ ముగ్గురు ఒక గ్రాము నాలుగు వేల రూపాయలకు, ఎల్‌ఎస్‌డి బ్లాట్ మూడు వేల రూ పాయలకు అమ్మేవారని వారు చెప్పారు. దీంతో టి.నాబ్ పోలీసులు, కార్ఖాన పోలీసుల సహకారంతో మహమ్మద్ అక్రం, ప్రణయ్, రోహన్ విలిమమ్స్‌లను బుధవారం అరెస్టు చేసి విచారించగా తమ నేరాన్ని అంగీకరించారు. వీరి వద్ద కొంతమేర గంజాయి పట్టుబడినా వీరు చాలా మంది విద్యార్థులతో పాటు ఇతరులను డ్రగ్స్‌కు బాని సలుగా మార్చినట్లు తేలింది. ఇందులో షాద్‌నగర్‌కు చెందిన సింబోయిసిస్ విద్యా సంస్థలో ఉన్నతవిద్యను అభ్యసిస్తున్న 20 మంది విద్యార్థులు కూడా వున్నట్లు తేలిం ది. వీరిని పిలిపించి పరీక్షలు చేశాక, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చి ఆనక నిబంధనల ప్రకారం డి అడిక్షన్ కేంద్రానికి తరలించనున్నారు. కాగా బుధవారంపట్టుబడ్డ ఎనిమిది మందిని కూడా ఈ కేంద్రానికి తరలించనున్నారు. కాగా మాదకద్రవ్యాలపై సమాచారం వుంటే పోలీసులకు తెలపాలని డిసిపి రష్మీ పెరుమాళ్ కోరారు. ఈ సమావేశంలో టి.నాబ్ ఎస్‌పి సాయి చైతన్య పాల్గొన్నారు.

# రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కో ద్వారానే నిర్మించండి

## ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు పవర్ ఎంప్లాయిస్ జెఏసి వినతి


భట్టికి వినతిపత్రం ఇస్తున్న రత్నాకర్‌రావు, బిసిరెడ్డి, సదానందం తదితరులు

**హైదరాబాద్,జూలై 3,ప్రభాతవార్త:** రామగుండం విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని జెన్కోచేతనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కోరింది. ఈమేరకు బుధవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలతో కూడిన వినతిపత్రం అందజేసింది. ఈసందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల టిజిజెన్‌కోకి చెందిన రామగుండం థర్మల్ పవర్ స్టేషన్‌ను మూసేసి సుమారుగా 580 ఎకరాల స్థలాన్ని సింగరేణికి అప్పగించి సింగరేణిచేత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని నిర్మించాలని ఆలోచిస్తున్నారని దీంతో విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారన్నారు. కావున ప్రభుత్వం చేపట్టే నూతన ప్రాజెక్టలన్నింటిని వందశాతం ప్రభుత్వ రంగ సంస్థ అయినటువంటి జెన్‌కో ద్వారానే నిర్మించాలన్నారు. అలాగే విద్యుత్ ఉద్యోగుల పెన్షన్ ట్రస్ట్‌కు సంబంధించి జెన్కోకు ఏపీ నుంచి 2478కోట్లు, ఏపీ ట్రాన్స్‌కో నెంచి తెలంగాణ ట్రాన్స్‌కోకు 914కోట్లు మొత్తం ఏపీ విద్యుత్ సంస్థలనుంచి తెలంగాణ విద్యుత్ సంస్థలకు 3342 కోట్లు రావాల్సి ఉందన్నారు. కావున ఈమొత్తాన్ని 6న జరగబోయే ముఖ్యమంత్రుల సమావేశంలో చర్చిచే తెలంగాణ విద్యుత్ సంస్థలకు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ రత్నాకర్‌రావు, కోకన్వీనర్ బిసిరెడ్డి, వైస్ చైర్మన్ అనిల్‌కుమార్, సదానందం, నారాయణరెడ్డి, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడీని అరికట్టండి

## డీఎంఈ కార్యాలయం ముందు ఏఐటీయూసీ ధర్నా

**హైదరాబాద్, జులై3, ప్రభాతవార్త:** ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావాల్సిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం కోఠిలోని వైద్య విద్య సంచాలకుల కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. జీవో నం. 60ని టెండర్ షెడ్యూల్‌లో పెట్టి దానిని అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను అమలు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ కాంట్రాక్టర్ల కింద దాదాపు 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారనీ, 2022లో టెండర్ పిలిచిన సందర్భంగా వారికి జీవో నం.60 ప్రకారం జీతాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

అయితే, ఆ జీవో ప్రకారం కార్మికులకు రూ.13,600 జీతం చెల్లిం చాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ఏ ఆసుపత్రిలో కూడా జీవో నం. 60 ప్రకారం జీతాలు చెల్లిస్తున్నట్లు పొందుపరచి దానిని అమలు చేయకుండా రూ. 12 వేలు జీతం చెల్లించే విధంగా వేరొక సర్క్యులర్ తీసుకొచ్చి అది కూడా అమలు చేయడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు, నాలుగు జాతీయ సెలవులు, 16 ఆర్జిత సెలవులు కలిపి మొత్తం 23 సెలవులు ఇవ్వాల్సి ఉండగా, వాటిని సైతం ఇవ్వకుండా అన్యాయంగా వ్యవ హరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే, కార్మికులకు రూ.3200 పీఎఫ్ జమ చేయాల్సి ఉండగా, కేవలం రూ.1500 మాత్రమే జమ చేస్తున్నారనీ, కార్మికులతో నిత్యం అనేక పనులు చేయించుకుంటున్న అధికారులు వారికి రావాల్సిన జీతం ఇప్పించడంలో పట్టించుకోవడం లేదంటూ డీఎంఈ, టీవీవీపీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

# చిన్నారి ప్రాణాలు బలిగొన్న బైక్ సరదా



**అడ్డగూడూరు,జులై3, ప్రభాతవార్త:** ఇంట్లో మారం చేస్తున్న కుమార్తెను సరదాగా బైక్ పైన తండ్రి బయటికి తీసుకెళ్లగా ఆ సరదా కాస్త చిన్నారి ప్రాణాలను బలిగొన్న సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే చిర్రగూడూరు గ్రామానికి చెందిన మొల్కపురి శివ ఉమారాణి దంపతులు అల్లారుముద్దుగా పెంచుతున్న తన కూతురు ఈశితను ఆమె తండ్రి బైక్ పైన్ సరదాకు అనంతారం గ్రామ బ్రిడ్జ్ పైకి తీసుకెళ్లాడు. అదే సమయంలో శివకు ఫోన్ రావడంతో శివ బైక్‌ను బ్రిడ్జిపైన పక్కకు ఆపి బైక్ పైనే కూర్చొని ఫోన్ మాట్లాడుతుండగా బైకుపై కూర్చున్న చిన్నారి బైక్ ఆటోమేటిక్ స్టార్ట్ బటన్ నొక్కింది. దీంతో ఒక్కసారిగా బైక్‌తో సహా తండ్రి శివ చిన్నారి ఈశిత బ్రిడ్జి కింద పడిపోయారు. దీంతో చిన్నారి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే సూర్యాపేటకు తరలించగా మార్గమధ్యంలో మృతి చెందిందని తండ్రికి స్వల్ప గాయాలైనట్లు స్థానికులు తెలిపారు.

# త్వరలో ప్రభుత్వానికి రవాణా శాఖ అధికారుల నివేదిక

## ఆదాయ మార్గాల అన్వేషణపై పలు రాష్ట్రాల్లో పర్యటన

**హైదరాబాద్, జులై 3, ప్రభాతవార్త :** తెలంగాణ రవాణా శాఖకు అధిక ఆదాయం వచ్చేలా చేపట్టాల్సిన చర్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాలు రవాణా శాఖలో అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేసేందుకు రాష్ట్రానికి చెందిన అధికారుల బృందం పలు రాష్ట్రాలలో పర్యటించింది. ముందుగా కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, మహారాష్ట్రలో బృందాలు పర్యటించింది. రెండు రోజుల క్రితం తమిళనాడులో రంగారెడ్డి జిల్లా డిప్యూటి ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అధికారుల బృందం బయల్దేరి వెళ్లింది. ఈ బృందంలో ఉప్పల్ ఆర్టీవో వాణి, కామారెడ్డి ఎంవీఐ జింగి శ్రీనివాస్ ఉన్నారు. తమిళనాడు రాష్ట్రంలో అమలవుతున్న విధానాలను రెండు రోజుల పాటు ఈ బృందం అధ్యయనం చేసింది. ఇందులో భాగంగా ఆ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ షణ్ముగ సుందరంతో భేటీ అయ్యారు. గత మూడేళ్ల నుంచి రెవెన్యూ, మెయింటెనెన్స్ ఆఫ్ సెల్ఫ్ లైఫ్ ఆఫ్ రికార్డ్ తదితర అంశాలపై తమిళనాడులో అమలవుతున్న తీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నట్లు డీటీసీ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే, మంగళవారం ఆ రాష్ట్రంలో ఆర్టీవో కార్యాలయాల నిర్వహణ, పనితీరును పరిశీలించింది. కాగా, తెలంగాణ అధికారుల బృందం అధ్యయనానికి వీలుగా తమిళనాడు జేటీసీ సురేశ్, ఆర్టీవో సంపత్ కుమార్, ఎంవీఐ కార్తీక్‌లను ఆ రాష్ట్ర రవాణా శాఖ నియమించింది. కాగా, అధ్యయనం చేసిన అంశాలను త్వరలోనే కమిషనర్‌కు నివేదిక రూపంలో సమర్పిస్తామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు.

# పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జులై3:** తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ సెక్రటరీగా లోకేష్‌కుమార్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అప్పగించారు. అక్కడున్న సందీప్‌కుమార్ సుల్తానియా బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా, ప్రస్తుతం ఆయన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయంలో అడిషనల్ సీఈవోగా లోకేష్‌కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. ఈమేరకు బుధవారంనాడు సిఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# సిరీస్ టు ఛాంపియన్స్

## 6న జింబాబ్వేతో ఫస్ట్ మ్యాచ్

## ఫిబ్రవరిలో పాకిస్థాన్‌తో చివరి మ్యాచ్

### బిజీ బిజీగా టీమిండియా షెడ్యూల్




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9 ముగిసిన తదుపరి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జడేజా టీ 20 లాంటి అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లకు గుడ్ బై చెప్పారు. అంతేకాకుండా ఇప్పటి వరకూ టీమిండియా కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రావిడ్ పదవీ కాలం కూడా ముగిసింది. టీమిండియాకు కొత్త కోచ్ రావడంతో పాటు, టీమిండియాలో యంగ్ ప్లేయర్లు తమ సత్తా నిరూపించుకునే అవకాశాలు కలుగుతున్నాయి. ఇదే సమయంలో టీ 20 ప్రపంచ కప్ టోర్నీ ముగిసిన తరువాత కొత్త కోచ్ నేతృత్వంలో టీమిండియా వరుస షెడ్యూల్స్‌తో బిజీ బిజీ కానుంది. జింబాబ్వేతో సిరీస్ మొదలుకుని పాకిస్థాన్‌తో ఛాంపియన్ ట్రోఫీ వరకూ టీమిండియా తన ప్రయాణాన్ని కొనసాగించనుంది. ఈ నెల 6వ తేదీ నుండి జింబాబ్వేతో భారత్ టీ 20 సిరీస్‌లు ఆడనుంది. దీనికి సంబంధించి ఇప్పటికే టీమిండియా జింబాబ్వే టూర్‌కు వెళ్లింది. టీ 20, 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జింబాబ్వే జట్టుతో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలో యంగ్ ప్లేయర్లతో కూడిన టీమిండియా తలపడనుంది. తదుపరి జూలై 27వ తేదీ నుండి శ్రీలంక పర్యటనకు భారత్ టీమ్ వెళ్ల నుండి. అక్కడ టీమిండియా టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఈ సిరీస్‌లో టీ 20లో ఆడపోయినప్పటికీ వన్డేల్లో మాత్రం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇక సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్లాదేశ్ భారత్ పర్యటనకు రానుంది. దీంతో స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్ట్ మ్యాచ్‌లు, మూడు టీ 20ల సిరీస్‌లను టీమిండియా ఆడనుంది. ఈ టెస్ట్ సిరీస్ 2023-2025 ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో కౌంట్ అవుతుంది. దీంతో ఈ సిరీస్ బంగ్లాదేశ్, భారత్‌కు కీలకం కానుంది. అలాగే అక్టోబరు, నవంబరులో మూడు టెస్టు మ్యాచ్‌ల కోసం న్యూజిలాండ్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ప్రంచ టెస్ట్ ఛాంఫియన్‌షిప్ ఫైనల్‌కు అర్హత సాధించడానికి న్యూజిలాండ్, టీమిండియాలకు ఈ రిసీస్ ప్రాధాన్యత సంతరించుకుంది. నంబరులో భారత్, దక్షిణాఫ్రికా మధ్య నాలుగు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ జరగనున్నాయి. టీ 20 ప్రపంచ కప్-2024 తర్వాత మళ్లీ ఈ రెండు జట్లూ తొలిసారిగా తలపడనున్నాయి. ఇందుకోసం భారత్ దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్ల నుంది. నంబరు నుండి జనవరి 2025 వరకూ ఐదు టెస్టుల సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియా వెళ్లనుంది. అక్కడ ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం భారత్ ఆడనుంది. జనవరి, ఫిబ్రరిలో ఇంగ్లండ్‌తో భారత్ తపడనుంది. దీని నిమిత్తం ఇంగ్లండ్ జట్టు భారత్ పర్యటనకు రానుంది. ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టీ 20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఇక 2024-25లో చివరి మ్యాచ్ కీలకం కానుండి. మార్చి నెలలో పాకిస్థాన్‌తో భారత్ హై వోల్టేజ్‌తో ఢీ కొట్టనుంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో భారత్ పర్యటించనుంది. అయితే భద్రతా కారణాల దృష్ట్యా టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లేందుకు భారత్ ప్రభుత్వం అనుమతి ఇస్తుందా లేదా అనేది ఇంకా తెలలేదు.




## ఒలింపిక్స్‌కు భారత్ స్టార్ అథ్లెట్స్ జ్యోతి, అన్ను

**ఢిల్లీ:** ఇండియా స్టార్ స్ప్రింటర్, ఆంధ్రప్రదేశ్ అమ్మాయి యెర్రాజీ జ్యోతి పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించింది. జ్యోతితో పాటు, ఆసియా గేమ్స్ గోల్డ్ మెడలిస్ట్ అన్ను రాణి సహా ఎనిమిది మంది ఇండియా ట్రక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్లు వరల్డ్ ర్యాంకింగ్స్ ద్వారా పారిస్ బెర్తు దక్కించుకున్నారు. పారిస్ ఒలింపిక్స్‌లో అథ్లెటిక్స్ ఈవెంట్ల క్వాలిఫికేషణ్ విండో జూన్ 30వ తేదీతో ముగిసింది. అయితే ఈ మెగా గేమ్స్‌లో పోటీపడే అథ్లెట్ల జాబితాను వరల్డ్ అథ్లెటిక్స్ అధికారికంగా ఇప్పుడు నిర్ధారించింది. అథ్లెట్లు ఆయా ఈవెంట్లలో అర్హత ప్రమాణాలను అందుకోవడం లేదంటే క్వాలిఫికేషన్ విండో ముగిసిన తర్వాత రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌తో తమ దేశం తరుపున పారిస్ కోటాలను సాధించవచ్చు. ఈ నేపథ్యంలో మహిళల 100 మీటర్ల హార్డిల్స్‌లో కటాఫ్ ర్యాంక్ 40 కాగా, జ్యోతి 34వ స్థానంలో నిలిచి పారిస్‌కు ఎంపికైంది. ఇక జావెలిన్ త్రోయర్ అన్ను రాణి, రోడ్ టు ప్యారిస్ ర్యాంకింగ్స్‌లో టాప్ 32, అథ్లెట్లలో 21వ స్థానంలో నిలిచి కోటా దక్కించుకుంది. కాగా మెన్స్ షాట్‌పుట్‌లో రెండు సార్లు ఆసియా ఛాంపియన్ అయిన తేజిందర్ పాల్ సింగ్ తూర్ 23వ ర్యాంక్‌తోను, మహిళల షాట్‌పుట్‌లో అభా ఖతువా 23వ ర్యాంక్‌తో, మహిళల 5,000 మీటర్ల ఈ వెంట్‌లో పారుల్ చౌదరి 34వ ర్యాంక్‌తోను, మెన్స్ ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబేకర్ 21వ ర్యాంక్, ప్రవీణ్ చిత్రవేల్ 23వ ర్యాంక్, మెన్స్ హైజంప్‌లో సర్వేష్ కుషారే 23వ ర్యాంక్‌తో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. అయితే మెన్స్ లాంగ్ జంప్ నేషనల్ రికార్డు హోల్డర్ జెస్విన్ ఆల్డ్రిన్ 33వ ర్యాంక్‌తో కటాఫ్ మార్కు 32తో కొద్దిలో కోల్పోయాడు. కాగా అర్హత ప్రమాణాలు అందుకోవడంలో ద్వారా ఇండియా నుండి ఇప్పటికే 14 మంది అథ్లెట్లు ఒలింపిక్స్‌కు ఎంపియ్యారు.

## యూరో కప్ క్వార్టర్ ఫైనల్‌కు తుర్కియే

### ఉత్కంఠ పోరులో ఓడిన ఆస్ట్రియా



**ఢిల్లీ:** యూరో కప్-2024 క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లన్నీ ఖరారయ్యాయి. స్పెయిన్, జర్మనీ, పోర్చుగల్, ఫ్రాన్స్, ఇంగ్లండ్, స్విట్జర్‌లాండ్, నెదర్లాండ్స్, తుర్కియే జట్లు ఫైనల్-8కి అర్హత సాధించాయి. జర్మనీలోని రెడ్ బుల్ అరెనా ఫుట్‌బాల్ స్టేడియంలో బుధవారం జరిగిన చివరి రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్‌లో ఆస్ట్రియాపై తుర్కియే 2-1 గోల్స్ తేడాతో గెలిచింది. తుర్కియే తరపున మెరి దిమిరల్ రెండు గోల్స్ చేయగా, ఆస్ట్రియా తరపున మైఖేల్ గ్రెగోరిచ్ గోల్ చేశాడు. చివరి నిముషంలో తుర్కియే గోల్ కీపర్ మెర్ట్ గునాక్ అద్భుతమైన స్టాప్‌తో మ్యాచ్ డ్రా కాకుండా చేశాడు. మరోవైపు మరో రౌండ్ ఆఫ్ 16 ప్రీ కార్వర్టర్ ఫైనల్స్ మ్యాచ్‌లో రొమేనియాపై నెదర్లాండ్స్ 3-0 గోల్స్ తేడాతో గెలుపొంది, క్వార్టర్ ఫైల్స్‌కు అర్హత సాధించింది. కాగ్వా క్వార్టర్ ఫైనల్స్ షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 5వ తేదీన స్పెయిన్-జర్మనీ మధ్య, 6వ తేదీన పోరుచగల్-ఫ్రాన్స్, ఇంగ్లండ్-స్విట్జర్లాండ్ జట్ల మధ్య, 7వ తేదీన నెదర్లాండ్స్-తుర్కియే మధ్య మ్యాచ్ జరుగునుంది.



## 27 నుండి డ్యూరాండ్ కప్ టోర్నీ

**ఢిల్లీ:** ఆసియాలోనే అత్యంత పురాతనమైన ఫుట్ బాల్ టోర్నీగా గుర్తింపు పొందిన డ్యూరాండ్ కప్ ఈ నెల 27వ తేదీ నుండి ప్రారంభం కానుంది. ఈ సారి ఈ మెగా టోర్నీకి కోల్‌కతా, అస్సాంలోని కోక్రఝర్‌తో పాటు, కొత్తగా జంషెడ్‌పూర్, షిల్లాంగ్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తున్నాయి. 133వ ఎడిషన్‌గా జరుగుతున్న ఈ ప్రతిష్టాత్మక టోర్నీ అగస్టు 31వ తేదీ వరకూ నిర్వహించనున్నారు. ఈ మెగా టోర్నీలో 24 జట్లు పాల్గొననున్నాయి. ఈ మొత్తం జట్లు ఆరు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. ఈ టోర్నీలో ఇండియన్ సూపర్ లీగ్, ఐ లీగ్ జట్లతో పాటు, పలు అంతర్జాతీయ జట్లూ పోటీ పడనున్నాయి. ఈ టోర్నీ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగనుంది.

## ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా హార్ధిక్

### టి 20 వరల్డ్ కప్ ర్యాంకింగ్స్ ప్రకటించిన ఐసిసి




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రపంచ నెంబర్ వన్ ఆల్ రౌండర్‌గా టీమిండియా వైస్ కెప్టెన్ హార్ధిక్ పాండ్య నిలిచాడు. శ్రీలంకకు చెందిన వనిందు హసరంగను అధిగమించి నెంబర్ వన్ స్థానానికి చేరాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 ర్యాంకింగ్స్‌ను బుధవారం విడుదల చేసింది. ఇందులో ప్రపంచ నెంబర్‌గా హార్ధిక్‌ను ప్రకటించింది. ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లో టాప్-10లో హసరంగ, మార్కస్ స్టోయినస్, సికిందర్ రజా, షకీబ్ అల్ హసన్, మహ్మద్ నబీ, దీపేంద్ర సింగ్, లియామ్ లివింగ్‌స్టోన్, ఐడెన్ మార్‌క్రమ్, మోయిన్ అలీ ఉన్నారు. ఇక టీ 20 బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అదిల్ రషీద్ మొదటి స్థానంలో ఉన్నాడు. అన్రిచ్ నోర్ట్‌జె రెండో స్థానానికి చేరుకున్నాడు. ఏడు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. ఇక ప్రపంచ కప్‌లో 15 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్న టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా 12 స్థానాలు మెరుగుపరుచుకుని 12వ స్థానానికి చేరాడు. టాప్-10 బౌలర్లలో అక్షరపటేల్, కుల్దీప్ యాదవ్ చోటు సంపాదిరు. టీ 20 ప్రపంచ కప్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన అర్షదీప్ సింగ్ 13వ స్థానానికి చేరాడు. శ్రీలంక బౌలర్ హసరంగ రెండో స్థానంలో ఉండగా, ఆఫ్గన్ ఆల్ రౌండర్ రషీద్ ఖాన్ మూడో స్థానంలో ఉన్నాడు. కాగా టీ 20 వరల్డ్ కప్‌లో అద్భుతమైన ఆటతీరును కనపరిచిన పాండ్య రెండు స్థానాలు మెరుగుపరుచుకుని 222 పాయింట్లతో హసరంగతో సమానంగా నిలిచాడు. వరల్డ్ కప్‌లో బ్యాటింగ్‌లోను, బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శన చేశాడు. లోయర్ ఆర్డర్‌లో బ్యాట్‌తో ఆకట్టు కోగా, అదే సమయంలో జట్టుకు అవసరమైన సమయంలో బంతితోనూ మ్యాజిక్ చేశాడు. 150 కంటే ఎక్కువ స్ట్రయిక్ రేట్‌తో 144 పరుగులు చేయడంతో పాటు 11 వికెట్లు తీశాడు. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా బ్యాటర్లుక్లాసెన్, డేవిడ్ మిల్లర్‌తో పాటు, రబాడా వికెట్లు తీసి మ్యాచ్‌ను ఐసీసీ టీ 20 వరల్డ్ కప్ టైటిల్‌ను నెగ్గేందుకు సహకారం అందించాడు.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు




**ముంబై, జులై 3:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి సరికొత్త రికార్డులను తిరగరాశాయి. సెన్సెక్స్ తొలి సారి 80 వేల మార్కును అందుకుంది. ఇంట్రాడేలో 80,074 పాయింట్ల వద్ద జీవన కాల గరిష్టాలకు చేరింది. తర్వాత కాస్త క్షీణించి 80వేల మార్కు దిగువన ముగిసింది. నిఫ్టీ కూడా 24,307 పాయింట్ల వద్ద సరికొత్త గరిష్టాలను నమోదు చేసింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, కోటాక్ బ్యాంకు షేర్లలో కొనుగోళ్ల మద్దతు సూచీలకు ప్రధానంగా కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం ఆరంభంలోనే 80,013.77 పాయింట్ల ఎగువన ట్రేడింగ్‌ను ప్రారంభించింది. ఇటీవలే 75వేల మార్కును అందుకున్న సెన్సెక్స్ కేవలం 57 రోజుల్లోనే 80వేల మార్కును చేరుకోవడం విశేషం. చివరికి సెన్సెక్స్ 545.35 పాయింట్ల లాభంతో 79,986.80 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 162.65 పాయింట్లు పెరిగి 24,286.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52 రూపాయలుగా ఉంది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫైనాన్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్ వంటి షేర్లు ముఖ్యంగా లాభపడ్డాయి. టిసిఎస్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ ధర 86.30 డాలర్లు, ఔన్సు బంగారం 2356 డాలర్ల వద్ద ట్రేడయింది.

## పెరిగిన టెల్కో టారిఫ్‌ల ధరలు ఇవే..




**ముంబై, జులై 3:** ప్రముఖ టెలికం కంపెనీలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా తమ మొబైల్ టారిఫ్ ధరలను పెంచాయి. జియో, ఎయిర్‌టెల్ కొత్త ధరలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. వొడాఫోన్ ఐడియా కొత్త ప్లాన్లు నేటి నుంచి అమల్లోకి వస్తాయి. పెరిగిన ఛార్జీలతో 28 రోజులకు జియోలో కనీస రీఛార్జి మొత్తం రూ.189కి చేరగా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలో రూ.199కి పెరిగింది. 56 రోజుల ప్లాన్ విషయంలో మూడు టెలికం కంపెనీల ధరలు ఇంచుమించు ఒకేలా ఉన్నాయి. ఎక్కువ మంది వినియోగించే 84 రోజుల ప్లాన్ ధర జియోలో రూ.666 నుంచి రూ.799కి పెరగ్గా, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, ప్రీపెయిడ్ ప్లాన్ ధరలు రూ.719 నుంచి ఏకంగా రూ.859కి పెరిగాయి. డేటా ప్లాన్, పోస్ట్ పెయిడ్ ధరలూ భారీగానే పెరిగాయి. దీనికి తోడు ఇన్నాళ్లు కనీస రీఛార్జి ప్యాకేజీలపై 5జి డేటాను ఉచితంగా, అపరిమితంగా ఇస్తూ వచ్చిన జియో, ఎయిర్‌టెల్ సంస్థలు ప్లాన్ల సవరణ సందర్భంగా కొత్త నిబంధనను తీసుకొచ్చాయి. ఎవరైతే 2జిబి కంటే ఎక్కువ రీఛార్జి చేస్తారో వారికే అపరిమిత 5జి డేటాను అందిస్తామని ప్రకటించాయి. దీంతో 5జి ఫోన్ నుంచి అపరిమిత డేటా అందించాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి ఉంటుంది. అంటే జియో యూజర్లు 84 రోజులకు రూ.859తోనూ, ఎయిర్‌టెల్‌యూజర్లు 979 రీఛార్జి చేయాల్సి ఉంటుంది.

## హెక్సావేర్‌లో 8వేల ఉద్యోగాలు!



**ముంబై, జులై 3:** ప్రముఖ ఐటి సంస్థ హెక్సావేర్ టెక్నాలజీస్ 2024లో సుమారు 6వేల నుంచి 8వేల మందికి ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభా వంతులను ఆకర్షించేందుకు కంపెనీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తుందని సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్ బాలసుబ్రమణియన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కంపెనీ వర్క్‌ఫోర్స్‌ను విస్తరించాలని భావిస్తున్నాం. ప్రతిభావంతులైన వ్యక్తులను ఆకర్షించడానికి కంపెనీ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తుంది. ఇండియా, యుఎస్, కెనడా, మెక్సికో, యూకేతో సహా వివిధ దేశాలలో 2024లో 6వేల నుంచి 8వేల మంది ఉద్యోగులను నియమిస్తాం. భారత్‌లో హైదరాబాద్, నోయిడా, కోయంబత్తూరు, డెహ్రాడూన్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని కంపెనీ కార్యాలయాల్లో ఉద్యోగులను నియమించాలని నిర్ణయించాం. టెక్ లీడ్స్, ఆటోమేషన్ టెస్టింగ్ స్పెషలిస్ట్‌లు, ఎఐఎం ఆర్కిటెక్ట్‌లు, బిగ్ డేటా లీడ్స్, వర్క్ డే ఫైనాన్షియల్ కన్సల్టెంట్‌లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది' అన్నారు. అంతర్జాతీయంగా ప్రముఖ ఐటి సంస్థలు కాస్ట్‌కటింగ్ పేరిట ఉద్యోగులను తొలగిస్తున్న నేపథ్యంలో కొన్ని కంపెనీలు మాత్రం కొత్త వారికి అవకాశం కల్పిస్తుండడం మంచి పరిణామమని ఐటి నిపుణులు చెబుతున్నారు.

## ఎంక్యూర్ ఫార్మా, బన్సల్ వైర్ ఐపిఒలు షురూ


**న్యూఢిల్లీ, జులై 3:** ఎంక్యూర్ ఫార్మా ఐపిఒ బుధవారం ప్రారంభమైంది. జులై 5 వరకు షేర్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. ధరల శ్రేణిని రూ.960 -1008గా కంపెనీ నిర్ణయించింది. గరిష్ట ధర వద్ద రూ.1,952 కోట్లు సమీకరించనుంది. కొత్తగా రూ.860 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.1,152 కోట్లు విలువ చేసే షేర్లు అందుబాటులో ఉంచింది. ఇన్వెస్టర్లు కనీసం రూ.14,112తో 14 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా కొన్ని షేర్లను రిజర్వ్ చేశారు. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగిస్తామని ఎంక్యూర్ ఫార్మా తెలిపింది. పుణె కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ వివిధ రకాల ఔషధాల అభివృద్ధి, తయారీ, మార్కెటింగ్ వంటి కార్యకలాపాలు చేపడుతోంది. అదేవిధంగా బన్సల్ వైర్ ఐపిఒ కూడా బుధవారమే ప్రారంభమైంది. జులై 5 వకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. రూ.745 కోట్లు




సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేరు ధరల శ్రేణిని రూ.243-256గా నిర్ణయించింది. ఈ ఐపిఒ పూర్తిగా కొత్త షేర్లజారీ ద్వారానే జరుగుతోంది. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఇన్వెస్టర్లు కనీసం ఊ.14,848తో 58 షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి. ఈ ఐపిఒలో సమీకరించిన నిధులతో కంపెనీ కొత్త రకం వైర్ల తయారీలోకి ప్రవేశించే యోచనలో ఉంది. అందుకనుగుణంగా దాద్రీలోని తయారీ కేంద్రంలో మార్పులు చేయనుంది. అర్హత గల సంస్థాగత ఇన్వెస్టర్లకు 50శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 35శాతం, సంస్థాగతేతర ఇన్వెస్టర్లకు 15శాతం షేర్లను కేటాయించారు. ఈ కంపెనీ హై కార్బన్ స్టీల్ వైర్, మైల్డ్ స్టీల్ వైర్, స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ ఇలా మూడు విభాగాల్లో వైర్లను తయారు చేస్తోంది.

## అన్‌అకాడమీలో మరోసారి లేఆఫ్స్

**ముంబై, జులై 3:** సాఫ్ట్‌బ్యాంకు పెట్టుబడులున్న ఎడ్‌టెక్ సంస్థ అన్‌అకాడమీ మరోసారి ఉద్యోగులను తొలగించింది. ఈ సారి 250 మందిని కంపెనీ నుంచి తీసేసింది. వ్యాపార సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునే ప్రయత్నంతో పాటు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 2023 మార్చిలోనే అన్‌అకాడమీ తొలగింపులు చేపట్టింది. కంపెనీ ఆన్‌లైన్ వ్యాపార వృద్ధి క్షీణించిన కారణంగా మొత్తం ఉద్యోగుల్లో 10శాతం నుంచి 12 శాతం మందికి ఉద్వాసన పలికింది. ఆ తర్వాత నష్టాలను తగ్గించుకోవడంతో పాటు నిధుల్ని సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా గత రెండేళ్లలో దాదాపు 1500 -2000మంది ఉద్యోగులను తొలగించింది. స్థిరమైన వృద్ధి, వ్యాపార సామర్థ్యం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చిందని కంపెనీ ప్రతినిధి తెలిపారు. తమ కంపెనీలోని ఉద్యోగులకు ఉద్వాసన పలికిన విషయాన్ని సంస్థ ప్రతినిధి ధృవీకరించారు. లేఆఫ్‌కు గురైన వారిలో మార్కెటింగ్, సేల్స్‌తో సహా వివిధ భాగాల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఉన్నారు. తాజాగా అన్‌అకాడమీ వ్యవస్థాపకుడు, సిఇఒ గౌరవ్ ముంజాల్ స్టార్టప్ సంస్థల వైఫల్యాల గురించి ప్రస్తావించారు. ఈ విషయం తెలిపిన మరుసటి రోజే సంస్థ నుంచి లేఆఫ్ ప్రకటన రావడం విశేషం. ఇదిలా ఉండగా, 2023 మార్చి నాటికి కంపెనీ ఆదాయం 26.15శాతం వృద్ధి చెందింది. 2023 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు 41 శాతం మేర తగ్గి రూ.1,678కోట్లకు చేరుకున్నాయి.




## ఓపెన్‌ఏఐ బోర్డులో 'ఆపిల్'!

**న్యూఢిల్లీ, జులై 3:** ప్రపంచ నంబర్ వన్ కంపెనీ ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో పరిశీలన స్థానాన్ని పొందినట్లు ఒక నివేదిక వెల్లడిం చింది. ఆపిల్ తన ఉత్పత్తుఒల్ల ఓపెన్‌ఏఐ ఆధ్వర్యంలోని చాట్‌జిపిటిను వాడుతున్నట్లు ప్రకటించింది. దాంతో ఇరు కంపెనీల విధానాలను ఏకీకృతం చేయడానికి ఆపిల్ ఓపెన్‌ఏఐ బోర్డులో స్థానం పొందినట్లు కంపెనీ వర్గాలు తెలిపాయి. ఈ మేరకు యాప్‌స్టోర్‌కు సారథ్యం వహిస్తున్న ఫిల్ షిల్లర్‌ను బోర్డులో పరిశీలకుడిగా ఎంచుకున్నట్లు కూడా తెలిపింది. ఆయన గతంలో ఆపిల్ మార్కెటింగ్ వ్యవహారాలు కూడా పర్యవేక్షించేవారు. అతడు ఓపెన్‌ఏఐ బోర్డులో సభ్యుడిగా ఉన్నా ఓటింగ్‌హక్కు లు వంటి కీలక అధికారాలు మాత్రం ఉండవని ఆపిల్ స్పష్టం చేసింది. రెండు సంస్థల విధానాలను ఆపిల్‌కు అనుగుణంగా ఏకీకృతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తారని తెలిపింది. ఈ యేడాది చివరి నుంచి షిల్లర్ పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. జూన్ నెలలో నిర్వహించిన వరల్డ్‌వైడ్ డెవలపర్‌నస కాన్ఫరెన్స్ 2024లో భాగంగా ఆపిల్-ఓపెన్‌ఏఐ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటిను వినియోగిస్తున్నట్లు ప్రకటించాయి. ఈ యేడాది చివరి నాటికి ఆపిల్ ఉత్పత్తుల్లో చాట్‌జిపిటి అందుబాటులోకి వస్తుందని తెలిపాయి. ఎలాంటి లాగిన్ వివరాలు అవసరం లేకుండానే ఈ చాట్‌బాట్‌ను వినియోగించుకోవచ్చని ఆపిల్ పేర్కొంది. జనరేటివ్‌ఏఐ వినియోగానికి సంబంధించి ఆపిల్ మెటా, గూగుల్‌తోనూ చర్చలు జరుపుతోంది. ఇంకా వాటిపై స్పష్టత రావాల్సి ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14